అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటింక్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :82 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ శనివారం- 15 - నవంబర్- 2025

## బీహార్ లో రాహుల్ యాత్ర చేపట్టిన 110 నియోజకవర్గాల్లో మహా కూటమి వెనుకంజ



2లో..

- బీహార్ లో పని చేయని రాహుల్ యాత్ర
- రాహుల్ 'ఓట్ల దొంగతనం' ఆరోపణలను పట్టించుకోని ఓటర్లు
- పోటీ చేసిన 61 స్థానాల్లో కేవలం 4 చోట్ల ఆధిక్యత

## అభివృద్ధికే బిహార్ ప్రజలు పట్టం కట్టారు-జంగిల్

- జంగిల్ రాజ్‌?కు కాలం చెల్లింది
- 'అభివృద్ధి చెందిన బిహార్'ను విశ్వసించే ప్రతి బిహారీకి విజయం దక్కింది
- బిహార్ అసెంబ్లీ ఎన్నికల గెలుపుపై అమిత్ షా



ఢిల్లి : బిహార్‌లో ఎన్?డీఏ విజయం సాధించిన నేపథ్యంలో కేంద్ర హెూంమంత్రి అమిత్? షా శుక్రవారం ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి నీతీశ్? కుమార్?కు శుభాకాంక్షలు తెలిపారు. బిహారీలు వేసిన 'ప్రతి ఓటు నమ్మకానికి ప్రతీక' అని ఆయన వ్యాఖ్యానించారు. "అభివృద్ధి చెందిన బిహార్?ను విశ్వసించే ప్రతి బిహారీకి ఈ విజయం దక్కింది. ఆటవిక పాలన, బుజ్జగింపు రాజకీయాలు చేసేవారికి ఇక రాష్ట్రాన్ని దోచుకునే అవకాశం ఉండదు. ప్రజలు

## బిహార్‌లో NDA బ్లాక్‌బస్టర్ హిట్

### ఎన్డీఏ ఘన విజయానికి దోహదం చేసిన కీలక అంశాలేంటి?

ఢిల్లి : బిహార్ ఎన్నికల్లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలను మించి బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అఖండ విజయం సాధించింది. ఊహకందని రీతిలో ఈ కూటమి బ్లాక్?బస్టర్? హిట్ అందుకుంది. గెలిచిన పార్టీల నాయకులు కూడా ఈ స్థాయిలో విజయం సాధిస్తామని ఊహించనంత విజయాన్ని బిహారీలు ఎన్డీఏకు కట్టబెట్టారు. 243 స్థానాలకు గాను ఏకంగా 200 స్థానాల్లో ఆధిక్యంలో నిలిచింది. ఫలితంగా మరోసారి ఎన్డీఏ జయభేరి మోగించింది. అయితే ఎన్డీఏ ఈ స్థాయిలో విజయం సాధించడానికి అనేక కారణాలు ఉన్నాయి. 125 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా సహా, మెరుగైన సామాజిక భద్రతా పెన్షన్లు, 75 లక్షల మంది మహిళలకు 10వేల చొప్పున ఆర్థిక




సాయం వంటి పలు సంక్షేమ పథకాలను అమలు చేయడం ఎన్డీఏకు కలిసొచ్చింది. మహాగఠ్‌బంధన్ కూటమి బలహీనతలను ఎన్డీఏకు తన అనుకూలంగా మార్చుకుంది. ఈ క్రమంలోనే ఎన్డీఏ ఘన విజయానికి దోహదం చేసిన కీలక అంశాలేంటో ఇప్పుడు చూద్దాం.

#### నీతీశ్ కుమార్ సుపరిపాలన

బిహార్? ఎన్నికల్లో ఎన్డీఏ గెలుపునకు పలు అంశాలు దోహదపడ్డాయి. ప్రధానంగా బిహార్ రాజకీయాల్లో అత్యంత ప్రభావవంతమైన నాయకుల్లో ఒకరైన సీఎం నీతీశ్ కుమార్ మిగతా..2లో

## కర్మ హిట్స్ బ్యాక్"... జూబ్లీహిల్స్ ఫలితాల నేపథ్యంలో కవిత ఆసక్తికర ట్వీట్



2

- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు
- 24 వేల ఓట్లతో ఓడిపోయిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి
- ఈ తరుణంలో చర్చనీయాంశంగా మారిన కవిత ట్వీట్

## జూబ్లీహిల్స్ ఫలితంపై రేవంత్ రెడ్డి స్పందన

- ఈ గెలుపు తమ బాధ్యతను మరింతగా పెంచిందన్న రేవంత్ రెడ్డి
- కేసీఆర్ రాజకీయాల్లో క్రియాశీలకంగా లేనందువల్ల ఆయన గురించి మాట్లాడబోనన్న రేవంత్
- కేటీఆర్‌కు అహంకారం పోలేదని, హరీశ్ రావు అసహనం తగ్గించుకోవాలని సూచన



హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించిన సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మిగతా..2లో

## నాపై దుష్ప్రచారం చేసి గెలవాలనుకున్నారు: 'జూబ్లీహిల్స్' విజేత నవీన్ యాదవ్



- తనపై దుష్ప్రచారం చేశారన్న నవీన్ యాదవ్
- ప్రజలు ఓటు హక్కుతో తిప్పికొట్టారన్న నవీన్ యాదవ్
- ఎన్నికలు ముగిశాయి.. అందరం కలిసి అభివృద్ధి కోసం పని చేద్దామని పిలుపు

హైదరాబాద్: గతంలో బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి చేయలేదని, ప్రజలకు ఆ విషయం చెప్పుకోలేక తమపై దుష్ప్రచారం చేసి మిగతా..2లో

## భారత్‌తో భాగస్వామ్యం ప్రపంచానికే లాభం

- భారత్‌తో భాగస్వామ్యం ప్రపంచానికి మేలు చేస్తుందన్న పీయూష్ గోయల్
- విశాఖ సీఐఐ సదస్సులో పాల్గొన్న కేంద్ర మంత్రి, సీఎం చంద్రబాబు
- పెట్టుబడులకు భారత్ ప్రాధాన్య గమ్యస్థానంగా మారిందన్న చంద్రబాబు
- తూర్పు తీరంలో ఏపీ ఒక ముఖద్వారం లాంటిదని ముఖ్యమంత్రి వ్యాఖ్య
- తమది డబుల్ ఇంజిన్, బుల్లెట్ ట్రైన్ ప్రభుత్వమన్న మంత్రి నారా లోకేశ్
- సాంకేతికత, విశ్వాసం, సామర్థ్యంపైనే భారత్ దృష్టి సారించిందని గోయల్ వెల్లడి

బలమైన ఆర్థిక బంధాలను ఏర్పరుచుకుంటున్న తరుణంలో భారత్‌తో భాగస్వామ్యం కావడం ద్వారా ప్రపంచ దేశాలు ఎంతో ప్రయోజనం పొందుతాయని, ఇది ప్రపంచవ్యాప్తంగా ఉమ్మడి శ్రేయస్సుకు దారితీస్తుందని కేంద్ర వాణిజ్యం, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు.




2లో..

## సీమాంచల్‌లో పట్టు నిలుపుకున్న ఎంఐఎం.. 6 స్థానాల్లో ఆధిక్యం

- బీహార్ ఎన్నికల్లో సత్తా చాటుతున్న ఎంఐఎం
- సీమాంచల్ ప్రాంతంలో ఆరు స్థానాల్లో ఆధిక్యం
- 2020లో గెలిచిన నాలుగు స్థానాల్లో మళ్ళీ ముందంజ
- బీహార్‌లో ఎన్డీయే కూటమికి భారీ విజయం
- 200 మార్కును దాటిన ఎన్డీయే కూటమి
- ఘోరంగా విఫలమైన మహాఘట్‌బంధన్

బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో అధికార ఎన్డీయే కూటమి ప్రభంజనం సృష్టిస్తుండగా, అసదుద్దీన్ ఓవైసీకి చెందిన ఎంఐఎం పార్టీ తన పట్టు నిలుపుకుంది. ముఖ్యంగా ముస్లిం జనాభా అధికంగా ఉండే సీమాంచల్ ప్రాంతంలో మిగతా..2లో



## తిమ్మక్కకు డిప్యూటీ సీఎం పవన్ ఘన నివాళి



2

- ★ కర్ణాటకకు చెందిన చెట్టు తల్లి సాలుమరద తిమ్మక్క మృతి చెందారు. ఈ నేపథ్యంలో పవన్ కల్యాణ్ స్పందించారు.
- ★ సంపద కోసం వెతకలేదన్నారు. కానీ భూమి తల్లి పట్ల ఆమెకున్న ప్రేమకు ఇది నిదర్శనమని ఆయన తెలిపారు.

అమరావతి, నవంబర్ 14: కర్ణాటకకు చెందిన చెట్టు తల్లి సాలుమరద తిమ్మక్క శుక్రవారం మరణించారు. మిగతా..2లో

## తెలంగాణలో ఎముకలు కొరికే చలి..

ఇంటర్నెట్ డెస్క్: చలికి జనం వణికిపోతున్నారు. తెలంగాణలో చలి తీవ్రత తారాస్థాయికి చేరుతోంది. నిన్నటి నుంచి ఉష్ణోగ్రతలు మరింత పడిపోతున్నాయి. ఐఎండీ ప్రకారం నవంబర్ 17 వరకు చలి తీవ్రత ఎక్కువగా కొనసాగే అవకాశం ఉంది. తెలంగాణ వ్యాప్తంగా ఈ సీజన్‌లో చలి తీవ్రత ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా రాత్రి ఉష్ణోగ్రతలలో తగ్గుదల ఎక్కువగా ఉంటుందని, నవంబర్ 18 వరకూ చలిగాలులు ఎక్కువగా వీస్తాయని కూడా వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. సిర్పూర్ ప్రాంతంలో 10.2 డిగ్రీల అత్యల్ప కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. ఆదిలాబాద్ 11.1 డిగ్రీల వద్ద ఉంది. ఉష్ణోగ్రతలు సాధారణ సగటు కంటే 2 నుంచి 4 డిగ్రీలు తక్కువగా పడిపోయాయి. అటు, రాజధాని హైదరాబాద్‌లో ఉష్ణోగ్రతలు 13 డిగ్రీల నుంచి 15 డిగ్రీల మధ్య ఉంటున్నాయి. శేరిలింగంపల్లిలో అతి తక్కువగా 13.2డిగ్రీలు, సికింద్రాబాద్‌లో 14.8 డిగ్రీలు ఉన్నాయి. ఉత్తరాది నుండి కొనసాగుతున్న పొడి గాలులు, క్లియర్ స్కై, రాత్రిపూట చలి తీవ్రతకు కారణమవుతున్నాయని ఐఎండీ అధికారులు అంటున్నారు. వచ్చే నాలుగు రోజుల్లో




తెలంగాణలో కనిష్ట ఉష్ణోగ్రతలు 8%-%10 డిగ్రీలకి పడిపోవచ్చని, హైదరాబాద్‌లో నవంబర్ 14 నుంచి 18 మధ్య పశ్చిమ, ఉత్తర, దక్షిణ ప్రాంతాలలో 11 డిగ్రీల నుంచి 13 డిగ్రీల మధ్య అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతాయని చెబుతున్నారు. ప్రజలు ముందుగా పలు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు

## బీహార్ లో మళ్లీ ఎన్డీయే... ఇది 'న-ని' పనితీరుకు నిదర్శనమన్న నారా లోకేశ్

- బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం దిశగా ఎన్డీయే కూటమి
- ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపిన లోకేశ్
- ఇది 'నరేంద్ర మోదీ-నితీశ్ కుమార్' మ్యాజిక్ అంటూ ప్రశంస



2లో..

మొదటి పేజి తరువాయి

## తిమ్మక్కకు డిప్యూటీ సీఎం పవన్ ఘన నివాళి

ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. కర్ణాటకలో చిన్న గ్రామానికి చెందిన తిమ్మక్క దంపతులకు పిల్లలు లేరని చెప్పారు. ఈ నేపథ్యంలో వారు.. చెట్లు పెంచాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నారన్నారు. ఆ క్రమంలో స్వచ్ఛమైన ప్రేమ, నిరంతర శ్రమలో దాదాపు 8 వేల మొక్కలను వారు నాటారని పేర్కొన్నారు. అందులో 375 మర్రి చెట్లు సైతం ఉన్నాయని వివరించారు. ఆమె జీవితంలో అధికారం కోసం.. సంపద కోసం వెతకలేదన్నారు. కానీ భూమి తల్లి పట్ల ఆమెకున్న ప్రేమకు ఇది నిదర్శనమని ఆయన తెలిపారు. అలాంటి 114 ఏళ్ల తిమ్మక్క.. ఈ రోజు మనల్ని విడిచి పెట్టి వెళ్లిపోయారన్నారు. నిజమైన ప్రజా సేవకు ఆమె జీవితం శక్తిమంతమైన పాఠమని అభివర్ణించారు. చెట్టు తల్లిని మనం కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ ఆమె స్ఫూర్తి మాత్రం మనతోనే ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణ, మొక్కలు నాటటంతోపాటు ఈ భూమిపై మనం బాధ్యతతో మెలగడానికి మనందరికి ఆమె స్ఫూర్తిని ఇస్తుందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లో పర్యావరణాన్ని కాపాడతామని చెప్పి అడువులు నాశనం చేశారని.. తమ స్వార్థం కోసం ఆ వనరులను అక్రమంగా రవాణా చేసిన వారి సైతం మనమంతా చూశామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. సాలుమరద తిమ్మక్కకు జనసేన తరఫున ఘనంగా పవన్ కల్యాణ్ నివాళులర్పించారు. ఈ మేరకు ఎక్స్ ఖాతా వేదికగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. కర్ణాటకకు చెందిన చెట్టు తల్లి , పద్మశ్రీ పురస్కార గ్రహీత సాలుమరద తిమ్మక్క శుక్రవారం మృతి చెందారు. గత కొన్ని రోజులుగా ఆమె శ్వాస సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారు. ఆ క్రమంలో బెంగళూరులోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆమె మరణించారు. ఈ మేరకు ఆమె కుటుంబ సభ్యులు తెలిపారు. 1911, జూన్ 30న ఆమె జన్మించారు. వృక్ష సంరక్షణకు ఆమె తన జీవితాన్ని అంకితం చేశారు. ఆమె చేసిన నిస్వార్థ సేవలకుగాను భారత ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారంతో సత్కరించింది.

## బీహార్ లో మళ్లీ ఎన్డీయే... ఇది 'న-ని' పనితీరుకు నిదర్శనమన్న నారా లోకేశ్

బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయం దిశగా దూసుకుపోతుండడం పట్ల ఏపీ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌కు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ విజయంపై నారా లోకేశ్ స్పందిస్తూ, "బీహార్‌లో ఎన్డీయే కూటమి సాధించిన ఘన విజయానికి ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ జీకి అభినందనలు. ఇది 'న- ని' (నరేంద్ర మోదీ-నితీశ్ కుమార్) మ్యాజిక్ పనితీరు. ప్రధాని నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వం, నితీశ్ కుమార్ విశ్వసనీయ పాలనపై ప్రజలు ఉంచిన బలమైన నమ్మకానికి ఈ తీర్పు నిదర్శనం" అని పేర్కొన్నారు. ఈ ఘన విజయాన్ని అందుకున్నందుకు బీజేపీ, జేడీయూ, లోక్ జనశక్తి పార్టీల నాయకులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ప్రజల నమ్మకానికి, ప్రగతి పట్ల వారి ఆకాంక్షలకు ఈ తీర్పు అద్దం పడుతుందని అభిప్రాయపడ్డారు.

## జూబ్లీహిల్స్ ఫలితంపై రేవంత్ రెడ్డి స్పందన

ఆయన మాట్లాడుతూ, ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు తమ బాధ్యతను మరింతగా పెంచిందని అన్నారు. రెండేళ్లు పూర్తి చేసుకున్న తమ పాలనకు ప్రజలు ఆమోదం తెలిపారని పేర్కొన్నారు.

కేసీఆర్ క్రియాశీలకంగా లేరు

రాజకీయాల్లో కేసీఆర్ క్రియాశీలకంగా లేనందున తాను ఆయన గురించి మాట్లాడనని స్పష్టం చేశారు. ఆరోగ్యం అంతంత మాత్రంగా ఉన్న నాయకుడిని విమర్శించడం భావ్యం కాదని అన్నారు. అయితే కేటీఆర్‌కు అహంకారం పోలేదని, హరీశ్ రావు అసహనం తగ్గించుకోవాలని హితవు పలికారు. వారి తీరు మారకుంటే ప్రజలు ఎలా అంగీకరిస్తారన్న విషయం అర్థం చేసుకోవాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలపై కూడా రేవంత్ రెడ్డి స్పందించారు. మంత్రుల అభిప్రాయాలను తీసుకుని స్థానిక సంస్థల ఎన్నికలపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

## నాపై దుష్ప్రచారం చేసి గెలవాలనుకున్నారు 'జూబ్లీహిల్స్' విజేత నవీన్ యాదవ్

ఎన్నికల్లో గెలవాలని చూసిందని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ అన్నారు. ప్రజలందరూ తమ ఓటుతో బీఆర్ఎస్ పార్టీ దుష్ప్రచారాలను తిప్పికొట్టారని ఆయన అన్నారు. రిటర్నింగ్ అధికారి నుంచి ధృవీకరణ పత్రం అందుకున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. భారీ మెజార్టీతో గెలిపించినందుకు నియోజకవర్గ ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. తన విజయం కోసం కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు తనపై నమ్మకంతో ఓట్లు వేశారని ఆయన అన్నారు. ఈరోజుతో ఎన్నికలు ముగిశాయని, మనమందరం కలిసి మన ప్రాంత అభివృద్ధి కోసం పనిచేద్దామని ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు తనపై తప్పుడు ప్రచారం చేశారని ఆయన ఆరోపించారు. బెదిరిస్తే ప్రజలు ఓటు వేసే రోజులు ఎప్పుడో పోయాయని ఆయన అన్నారు. తనను నమ్మి ఓట్లు వేసిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపిన నవీన్ యాదవ్, నియోజకవర్గ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు.

## కర్మ హిట్స్ బ్యాక్"... జూబ్లీహిల్స్ ఫలితాల నేపథ్యంలో కవిత ఆసక్తికర ట్వీట్

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఒక ఆసక్తికరమైన ట్వీట్ చేశారు. "కర్మ హిట్స్ బ్యాక్" అంటూ ఆమె 'ఎక్స్' వేదికగా చేసిన ఈ ట్వీట్ ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఎవరి పేరును గానీ, ఏ పార్టీ పేరును గానీ, ఏ అంశాన్ని గానీ ప్రస్తావించకుండా ఆమె కేవలం మూడు పదాల్లో ట్వీట్ చేయడం గమనార్హం. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాలు వెలువడిన తరుణంలో ఆమె ఈ ట్వీట్ చేయడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో విజయం సాధించారు. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతా గోపీనాథ్ సుమారు 24 వేలకు పైగా ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. బీఆర్ఎస్ ఓటమి నేపథ్యంలోనే కవిత ఈ ట్వీట్ చేశారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు

## బీహార్ లో రాహుల్ యాత్ర చేపట్టిన 110 నియోజకవర్గాల్లో మహా కూటమి వెనుకంజ

ఢిల్లీ : బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి, ప్రత్యేకించి ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి భారీ షాక్ ఇచ్చాయి. బీజేపీ ఓట్లను దొంగిలిస్తోందంటూ రాహుల్ చేపట్టిన 'ఓటర్ అధికార్ యాత్ర' పూర్తిగా విఫలమైంది. పోటీ చేసిన 61 స్థానాల్లో కాంగ్రెస్ కేవలం 4 స్థానాల్లో మాత్రమే ఆధిక్యంలో నిలిచింది. ఈ ఏడాది ఆగస్టులో రాహుల్ గాంధీ 'ఓటర్ అధికార్ యాత్ర' ప్రారంభించారు. సుమారు 1,300 కిలోమీటర్ల మేర 25 జిల్లాల్లోని 110 నియోజకవర్గాల గుండా ఈ యాత్ర సాగింది. అయితే, యాత్ర సాగిన ఒక్క నియోజకవర్గంలో కూడా కాంగ్రెస్‌కు అనుకూల పవనాలు వీయకపోవడం గమనార్హం. గతంలో రాహుల్ చేపట్టిన 'భారత్ జోడో' యాత్ర 2023 తెలంగాణ, 2024 లోక్‌సభ ఎన్నికల్లో పార్టీకి మేలు చేశాయని భావించినప్పటికీ, బీహార్‌లో ఆ మ్యాజిక్ పనిచేయలేదు. మరోవైపు, ఎన్డీయే కూటమి ఈ ఎన్నికల్లో విజయదుందుభి మోగించింది. బీజేపీ 91, జేడీయూ 80 స్థానాల్లో ఆధిక్యంలో ఉన్నాయి. కూటమిలోని ఇతర పార్టీలైన చిరాగ్ పాశ్వాన్ ఎల్జేపీ (22), జితన్ రామ్ మాంఝీ హ్యామ్ (5), ఉపేంద్ర కుష్వాహ ఆర్ఎల్ఎం (3) కూడా అద్భుత ఫలితాలను రాబడుతున్నాయి. ఎన్నికల జాబితా సవరణల పేరుతో బీజేపీ ఓట్లను తొలగిస్తోందన్న రాహుల్ ఆరోపణలను బీహార్ ఓటర్లు విశ్వసించలేదని ఈ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి. దీనికి తోడు, మహాఘట్‌బంధన్‌లో ఐక్యత లేకపోవడం, తేజస్వి యాదవ్‌ను సీఎం అభ్యర్థిగా ప్రకటించడంలో కాంగ్రెస్ సంశయించడం, ఉమ్మడి ప్రచార వ్యూహం కొరవడటం వంటి అంశాలు కూడా ఓటమికి ప్రధాన కారణాలుగా విశ్లేషకులు భావిస్తున్నారు. యాత్రతో కార్యకర్తల్లో వచ్చిన ఉత్సాహం ప్రచారం ముగిసేనాటికి నీరుగారిపోయింది.

## సీమాంచల్‌లో పట్టు నిలుపుకున్న ఎంఐఎం.. 6 స్థానాల్లో ఆధిక్యం

ఆ పార్టీ సత్తా చాటుతోంది. మధ్యాహ్నం 3 గంటల సమయానికి వెలువడిన ఫలితాల సరళి ప్రకారం, ఎంఐఎం 6 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. ఎన్నికల సంఘం వెల్లడించిన వివరాల ప్రకారం.. జోకిహత్ (అరారియా), కోచాధామన్ (కిషన్‌గంజ్), అమౌర్ (పూర్ణియా), బైసి (పూర్ణియా), ఠాకూర్‌గంజ్ (కిషన్‌గంజ్), బహదూర్ గంజ్ స్థానాల్లో ఎంఐఎం అభ్యర్థులు ముందంజలో ఉన్నారు. వీటిలో నాలుగు స్థానాలను 2020 ఎన్నికల్లో కూడా ఆ పార్టీ గెలుచుకోవడం గమనార్హం. గత ఎన్నికల్లో ఐదుగురు ఎమ్మెల్యేలు గెలవగా, వారిలో నలుగురు ఆర్జేడీలో చేరిపోయారు. పార్టీతో మిగిలిన ఏకైక ఎమ్మెల్యే, అమౌర్ అభ్యర్థి అక్తరుల్ ఇమాన్ ఈసారి కూడా తన స్థానంలో ఆధిక్యంలో కొనసాగుతున్నారు. ఇండియా కూటమిలో చోటు దక్కకపోవడంతో, రాష్ట్రంలో తమ ఉనికిని చాటుకోవాలని ఎంఐఎం గట్టిగా ప్రయత్నించింది. తొలుత 100 స్థానాల్లో పోటీ చేస్తామని ప్రకటించినా, చివరకు ఇద్దరు ముస్లిమేతరులతో సహా 25 మంది అభ్యర్థులను బరిలోకి దింపింది. మరోవైపు, బీహార్‌లో ఎన్డీయే కూటమి భారీ విజయం దిశగా దూసుకెళుతోంది. తాజా సమాచారం ప్రకారం, ఈ కూటమి 200కు పైగా స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. బీజేపీ 95, జేడీయూ 82 స్థానాల్లో ముందంజలో ఉండగా, ఎల్జేపీ(ఆర్‌వీ) 19, రాష్ట్రీయ లోక్ మోర్చా 4, హమ్ పార్టీ 5 స్థానాల్లో ఆధిక్యంలో ఉన్నాయి. ఇక మహాఘట్‌బంధన్ కూటమి కేవలం 31 స్థానాలకే పరిమితమై, అత్యంత పేలవమైన ప్రదర్శన కనబరుస్తోంది.

# త్వరలో డ్రోన్ టాక్సీలు - కేంద్రం సాయం అందించాలి

మొదటి పేజి తరువాయి

ఇప్పుడు డ్రోన్లు, స్పేస్, ఏఐ, క్వాంటం విషయంలోనూ చంద్రబాబు ముందంజలో ఉన్నారని తెలిపారు.

త్వరలో డ్రోన్ టాక్సీలు - కేంద్రం సాయం అందించాలి: సీఎం చంద్రబాబు

దేశంలోనే తొలిసారి డ్రోన్ సిటీ, స్పేస్ సిటీలను నెలకొల్పిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. అంతర్జాతీయ స్థాయిలో డ్రోన్ డిజైన్, తయారీ, సేవలు, ఆర్ అండ్ డీ రంగాల్లో అభివృద్ధి చెందేలా డ్రోన్ సిటీ నిర్మాణం జరగనుంది. డ్రోన్ సిటీలో అధునాతన తయారీ పార్కులు, టెస్టింగ్ - సర్టిఫికేషన్ సెంటర్లు, 25 వేల మంది రిమోట్ పైలట్‌లకు శిక్షణ ఇవ్వనున్నారు. డ్రోన్ సిటీ ఏర్పాటుతో ప్రత్యక్షంగా, పరోక్షంగా 40 వేలకు పైగా ఉద్యోగావకాశాలు, రాష్ట్రవ్యాప్తంగా 50 సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్‌ల ఏర్పాటు జరగనుంది. డ్రోన్ సిటీలో 20 శాతం క్యాపిటల్ సబ్సిడీ, 100 శాతం ఎస్జీఎస్టీ రాయితీ వంటి ప్రోత్సాహకాలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంది. ట్విన్ స్పేస్ సిటీస్‌తో భారత అంతరిక్ష రంగంలో ప్రైవేట్ పరిశ్రమల భాగస్వామ్యాన్నిపెంచడమే లక్ష్యగా ప్రభుత్వం పని చేస్తుంది. ఉపగ్రహ ప్రోటోటైప్ తయారీ, స్పేస్ టెక్




స్టార్టప్ ఇంక్యుబేషన్, ఉపగ్రహ విభాగాల తయారీ, లాంచ్ లాజిస్టిక్స్ సపోర్ట్‌కు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. స్పేస్ సిటీలో 10 ఏళ్లలో 25 వేల కోట్ల పెట్టుబడులు, 35 వేలకు పైగా ఉద్యోగాలు వస్తాయని అంచనా వేస్తున్నారు. గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా ఏపీని తీర్చిదిద్దుతున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. డ్రోన్ సిటీ, స్పేస్ సిటీలకు కేంద్రం సాయం అందించాలని కోరారు. త్వరలో రాష్ట్రంలో డ్రోన్ టాక్సీలు అభివృద్ధి చేస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. ఏపీ స్పేస్ పాలసీ 4.0లో భాగంగా స్పేస్ టెక్ ఫండ్ కింద 100 కోట్ల కేటాయించారు. డ్రోన్ సిటీ, స్పేస్ సిటీల నిర్మాణంతో భారత వైమానిక%-%అంతరిక్ష రంగాల్లో కొత్త శకం ఆరంభం కానుంది. స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాల సాధనకు డ్రోన్ సిటీ, స్పేస్ సిటీ ప్రాజెక్టులు కీలకం కానుంది. స్పేస్ సిటీకి సంబంధించి బ్లూ స్పేస్, ఎథర్నల్ ఎక్స్‌ప్లోరేషన్ గిల్డ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలతో ప్రభుత్వం ఎంవోయూ కుదుర్చుకుంది. డ్రోన్ సిటీలో పెట్టుబడులకు అల్గోబోటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, అకిన్ అనలిటిక్స్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్, సెన్సెల్మేజ్, ఏర్వేస్ ఇండస్ట్రీస్ సంస్థలు అవగాహనా ఒప్పందం చేసుకున్నాయి. డ్రోన్ సిటీ, స్పేస్ సిటీల నిర్మాణంతో టెక్నాలజీ, నైపుణ్యాలు, పరిశ్రమలు విస్తరణకు అవకాశం ఉండి. కార్యక్రమంలో కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, శ్రీనివాస వర్మ, సీఎస్ కె. విజయానంద్, మంత్రులు టీజీ భారత్, బీసీ జనార్ధన్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు డాక్టర్ సతీష్ రెడ్డి, ఎస్ సోమనాథ్ పాల్గొన్నారు.

# బిహార్‌లో NDA బ్లాక్‌బస్టర్ హిట్

మొదటి పేజి తరువాయి




కూటమికి బలంగా మారారు. దాదాపు 20 ఏళ్లకు పైగా అధికారంలో ఉన్న నీతీశ్ కుమార్ అనుభవం కూటమికి కలిసొచ్చింది. సుపరిపాలన నినాదంతో నీతీశ్ ప్రసిద్ధిచెందారు. తన అనుభవంతో ఎన్డీఏను గెలుపు తీరాలకు చేర్చారు.

### పథకాల అమలు

నీతీశ్ సర్కార్ తీసుకువచ్చిన అనేక పథకాలు ఎన్డీఏ గెలుపులో కీలక పాత్ర పోషించాయి. ముఖ్యంగా మహిళలకు ఆర్థిక సాయం అందించేందుకు నీతీశ్ సర్కార్ తీసుకొచ్చిన ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన పథకం విజయానికి దోహదపడింది. ఈ పథకం ద్వారా నీతీశ్ సర్కార్ ఒక్కొక్కరికీ 10వేలు రూపాయల చొప్పున 75లక్షల మంది మహిళల ఖాతాల్లో డబ్బు జమ చేసింది. 125 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ కల్పించడం ప్రయోజనం కలిగించింది. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా సహా మెరుగైన సామాజిక భద్రతా పెన్షన్లు పలు సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల మెప్పుపొందారు. ప్రధాని నరేంద్ర మోదీ ఎన్నికల వేళ బిహార్‌లో పలు అభివృద్ధి, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ప్రారంభించడం ఎన్డీఏకు ఎన్నికల్లో బలంగా మారింది.

### డబుల్ ఇంజిన్ సర్కార్?ను ఆదరించిన బిహార్?

బిహార్?లో ఎన్డీఏ ఘన విజయం సాధించడంలో మరో కీలకమైన అంశం డబుల్ ఇంజిన్ సర్కార్?. దేశంలో, రాష్ట్రంలో ఒకే పార్టీ అధికారంలో ఉంటే అభివృద్ధి సాధ్యమవుతుందని కూటమి బలంగా ప్రజల్లోకి తీసుకువెళ్లింది. దీంతో పాటు కేంద్ర ప్రభుత్వంలో జేడీయూ చాలా కీలకంగా ఉండడం ఇక్కడ కలిసొచ్చే అంశం. ఇప్పటికే కేంద్రం నుంచి అనేక నిధులు తెచ్చామని, డబుల్ ఇంజిన్ సర్కార్? వస్తే మరిన్ని తెస్తామని ప్రజలకు వివరించింది. కేంద్రం నుంచి అధిక నిధులు తీసుకువచ్చి బిహార్? అభివృద్ధి చేస్తామన్న ఎన్డీఏ కూటమి డబుల్ ఇంజిన్ సర్కారు నినాదాన్ని ప్రజలు ఆదరించారు. ఈ క్రమంలోనే ఎన్డీఏను గెలిపిస్తే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని ప్రజలు భావించి ఉంటారు.

### మహాగఠ్‌బంధన్ లోపాలు ఎన్డీఏకు లాభం

మహాగఠ్‌బంధన్ కూటమి బలహీనతలు ఎన్డీఏకూటమికి కలిసొచ్చాయి. ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ కుటుంబ సభ్యులపై ఉన్న అవినీతి కేసులు కారణంగా ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను ఎన్డీఏ కూటమి తమకు అనుకూలంగా మార్చుకుంది. తేజస్వి యాదవ్‌కు పార్టీ కేడర్‌లో మంచి ఆదరణ ఉన్నప్పటికీ ఆయన సోదరుడు తేజ్ ప్రతాప్ యాదవ్‌తో వివాదాలు ఎన్డీఏకు కలిసొచ్చాయి. మరోవైపు నిరుద్యోగ అంశంపై ఉన్న ప్రభుత్వ వ్యతిరేకతను ప్రశాంత్ కిశోర్ నేతృత్వంలోని జనసురాజ్ పార్టీ ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజాదరణ పెంచుకుంది. అది ఆర్జేడీ, జనసురాజ్ పార్టీ మధ్య ఓట్ల చీలికకు కారణమైనట్లు తెలుస్తోంది.

### చిరాగ్ చేరికతో కూటమికి బలం

2020 ఎన్నికల్లో నీతీశ్?ను వ్యతిరేకించి ఎన్డీఏ నుంచి బయటకు వెళ్లిన కేంద్రమంత్రి చిరాగ్ పాసవాన్ నేతృత్వంలోని లోక్‌జనశక్తి పార్టీ తిరిగి ఎన్డీఏ గూటికి చేరడం కలిసొచ్చింది. దీంతో ఎస్సీల్లోని పాసవాన్‌లు ఎన్డీఏ కూటమివైపు మొగ్గు చూపారు. బీజేపీకి ఉన్న సంస్థాగత బలం వీటికి తోడై కూటమికి ఘన విజయాన్ని కట్టబెట్టాయి.

### మేనిఫెస్టో మైలేజ్

ఎన్డీఏ ఎన్నికల మేనిఫెస్టోను సంకల్ప్ పత్రను బిహార్ ప్రజలు విశ్వసించినట్లు కనిపిస్తోంది. అందుకే ఇంటికో ఉద్యోగమని మహాగఠ్?బంధన్? వరాల జల్లు కురిపించినా ఎన్డీఏకే పట్టం కట్టారు ప్రజలు. అనేక హామీలతో సంకల్ప పత్రను ప్రకటించినా ముఖ్యంగా కొన్ని కీలక పాత్ర పోషించాయి. ముఖ్యంగా ఈబీసీల్లోని వివిధ వృత్తుల నిపుణులకు రూ.10 లక్షలు చొప్పున ఆర్థిక సహాయం, 1 కోటి మహిళలను 'లక్పతీ దీదీ'లుగా మారుస్తామని హామీ, ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన ద్వారా రూ.2 లక్షలు చొప్పున ఆర్థిక సాయం ప్రజలను ఆకర్షించాయి.

### మోదీ- అమిత్ షా ప్రచారం

ఎన్డీఏ గెలుపులో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా కీలక పాత్ర పోషించారు. ఇద్దరు ముందుండి ప్రచారాన్ని హోరెత్తించారు. వరుస సభలతో మహాగఠ్?బంధన్? కూటమిపై విరుచుకుపడ్డారు. మోదీ కరిష్మా, అమిత్ షా వ్యూహాలతో జనాలను తమ వైపునకు తిప్పుకున్నారు.

ఆర్జేడీ జంగిల్ రాజ్ పాలనపై విస్తృత ప్రచారం

బిహార్? ఎన్నికల ప్రచారంలో ఎన్డీఏకూటమి ఎక్కువగా ప్రస్తావించిన పదం జంగిల్? రాజ్?. ఆర్జేడీ పాలించిన కాలాన్ని జంగిల్? రాజ్?గా అభివర్ణిస్తూ ప్రధాని మోదీ, అమిత్ షా విస్తృత ప్రచారం నిర్వహించారు. మహాగఠ్?బంధన్?కు ఓటు వేస్తే జంగిల్ రాజ్? మళ్లీ వస్తుందని ప్రజల్లో చైతన్యం కల్పించారు.

### ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలిక

ఏ ఎన్నికల్లోనైనా సాధారణంగానే అధికార పార్టీకి ప్రభుత్వ వ్యతిరేకత ఏర్పడి ఓట్లు చీలుతాయి. అయితే, ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలకుండా ఉంటే ప్రతిపక్షాలు గెలిచే అవకాశం ఉంటుంది. కానీ బిహార్?లో ప్రతిపక్షాలు మహాగఠ్?బంధన్? కూటమిగా ఏర్పడినా ఫలితం లేకుండా పోయింది. జన్?సూరజ్? పార్టీ అధ్యక్షుడు ప్రశాంత్ కిషోర్, జనశక్తి జనతా దళ్? పేరిట ఆర్జేడీ బహిష్కృత నేత తేజ్ ప్రతాప్ యాదవ్, ఎంఐఎం పార్టీల పోటీతో భారీ దెబ్బ తగిలింది. ప్రభుత్వ ఓట్లు చీలడం కూడా అధికార ఎన్డీఏకు కలిసివచ్చింది.

# అభివృద్ధికే బిహార్ ప్రజలు పట్టం కట్టారు-జంగిల్

మొదటి పేజి తరువాయి

మాత్రమే తీర్పు ఇస్తున్నారు. ప్రధాని మోదీ, బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్?, ఎన్?డీఏ నేతలు, కార్యకర్తలు అందరికీ నా అభినందనలు. బూత్? స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అవిశ్రాంతంగా పనిచేసిన బిహార్ కార్యకర్తలు అందరికీ నా వందనాలు."

**- అమిత్? షా, కేంద్ర హోంమంత్రి**

'బిహార్? తీర్పు మా ప్రభుత్వంపై ఓటర్లకు ఉన్న నమ్మకాన్ని, ముఖ్యంగా మహిళల విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుంది. మోదీ నాయకత్వంలో ఎన్?డీఏ చూపించిన ఆశావాదం, నమ్మకంలో నేను బిహార్ ప్రజలకు ముఖ్యంగా మహిళలకు హామీ ఇస్తున్నాను. ఎన్?డీఏ సర్కార్ ఇకపై బిహార్ అభివృద్ధికి మరింత అంకిత భావంతో పనిచేస్తుంది.' అని అమిత్? షా పేర్కొన్నారు.

### కాంగ్రెస్?పై విమర్శల వర్షం

అమిత్? షా ఈ సందర్భంగా కాంగ్రెస్? అగ్రనేత రాహుల్ గాంధీ లక్ష్యంగా విమర్శలు గుప్పించారు. "మోదీ ప్రభుత్వ విధానాలపై బిహార్ ప్రజలకు ఉన్న విశ్వాసానికి ఇది సంకేతం. అంతేకాదు భారతదేశ



భద్రత, వనరులతో ఆడుకున్న చొరబాటుదారులకు, వారి సానుభూతిపరులకు, ఓటు బ్యాంకు రాజకీయాల కోసం చొరబాటుదారులను రక్షిస్తున్న వారికి (రాహుల్ గాంధీ) ప్రజలు తగిన సమాధానం ఇచ్చారు" అని అమిత్? షా పేర్కొన్నారు. "బిహార్?లో ఎన్?డీఏకు పట్టం కట్టడం ద్వారా, ఓటర్ జాబితాను ప్రక్షాళన చేయాలని బిహార్ ప్రజలు దేశానికి తెలియజేశారు. ఎస్?ఐఆర్?కు వ్యతిరేకంగా చేసిన రాజకీయాలకు చోటు లేదని ఈ విధంగా స్పష్టం చేశారు. అందుకే రాహుల్ గాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్? ఈ రోజు బిహార్?లో తుది దశకు చేరుకుంది" అని అమిత్ షా ఎద్దేవా చేశారు.


### 'డబుల్ ఇంజిన్?' ప్రభుత్వానికి విశ్వాస ముద్ర

బిహార్?లో ఎన్?డీఏ కూటమి చారిత్రాత్మక విజయం సాధించిన నేపథ్యంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ, నీతీశ్ కుమార్? నేతృత్వంలోని డబుల్ ఇంజిన్ సర్కార్? అభివృద్ధి, సంక్షేమ విధానాలకు ఇది ఆమోద ముద్ర అని పేర్కొన్నారు. "బిహార్ ప్రజలు ఎన్?డీఏకు అద్భుతమైన మెజారిటీతో విజయాన్ని అందించారు. మహాగఠ్?బంధన్ జంగిల్? రాజ్?ను, అవినీతిని పూర్తిగా తిరస్కరించారు. సుపరిపాలన, స్థిరత్వం, అభివృద్ధికే ప్రజలు మొగ్గుచూపారనడానికి ఇది రుజువు. బిహార్?ను అభివృద్ధి చెందిన రాష్ట్రంగా, భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేసంగా మార్చాలనే సంకల్పాన్ని నెరవేర్చేందుకు ఈ అపూర్వమైన తీర్పు ఒక దృఢమైన రూపాన్ని ఇస్తుంది" అని ఎక్స్? వేదికగా జేపీ నడ్డా అన్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్?డీఏ మొత్తం 243 సీట్లలో దాదాపు 200 సీట్లు గెలుచుకుంది. దాదాపు 95 శాతం స్ట్రైక్ రేటుతో బీజేపీ ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించింది. మరోవైపు ఆర్?జేడీ, కాంగ్రెస్, మూడు వామపక్షపార్టీలతో కూడిన మహాగఠ్?బంధన్? 35 సీట్ల మార్కు దాటడానికి చాలా ఇబ్బంది పడుతోంది.

# భారత్‌తో భాగస్వామ్యం ప్రపంచానికే లాభం

మొదటి పేజి తరువాయి

శుక్రవారం విశాఖపట్నంలో జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి సీ.పీ. రాధాకృష్ణన్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా పీయూష్ గోయల్ మాట్లాడుతూ, నూతన భౌగోళిక-ఆర్థిక క్రమంలో భారత్ తనదైన శైలిలో ముందుకు సాగుతోందని తెలిపారు. సాంకేతికత ద్వారా శ్రేయస్సు, నైతికత ద్వారా విశ్వాసం, సామర్థ్యం ద్వారా వాణిజ్యం అనే మూడు సూత్రాలతో ప్రగతి పథంలో పయనిస్తోందని వివరించారు. అంతర్జాతీయ సహకారాన్ని విస్తృతం చేసేందుకు ఆయన మూడు కీలక సిఫార్సులను ప్రతిపాదించారు. ద్వైపాక్షిక పెట్టుబడులను సులభతరం చేయడం, సాంకేతిక సహకారాన్ని బలోపేతం చేయడం, పరస్పర విశ్వాసాన్ని నిర్మించి, నిలబెట్టుకోవడం అత్యంత ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశ ప్రగతి గాథ విశ్వాసం, పారదర్శకత, ఆవిష్కరణలు, సమ్మిళిత వృద్ధి అనే స్తంభాలపై నిర్మితమైందని గోయల్ కొనియాడారు. ప్రతి రాష్ట్రం అభివృద్ధి చెందుతూ, ప్రతి పౌరుడు ఉన్నత జీవన ప్రమాణాలను పొందేలా, భారత్‌ను ఒక అభివృద్ధి చెందిన, సంపన్న దేశంగా చూడాలన్నదే తమ ఆకాంక్ష అని స్పష్టం చేశారు. దార్శనిక నాయకత్వం కింద విశాఖపట్నం గొప్ప వారసత్వం, ఆధునిక ఆవిష్కరణలతో కూడిన ప్రపంచ వాణిజ్య కేంద్రంగా అవతరించిందని, ఇది భారతదేశ వృద్ధి కథను ప్రపంచంతో అనుసంధానిస్తోందని ప్రశంసించారు. పారదర్శక పాలన, దీర్ఘకాలిక భాగస్వామ్యాలను ప్రోత్సహించే విధానాల ద్వారా విశ్వాసాన్ని పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, దార్శనిక నాయకత్వం, ప్రజాస్వామ్య బలం కారణంగా భారతదేశం ప్రపంచంలోనే అత్యంత ప్రాధాన్యత కలిగిన పెట్టుబడుల గమ్యస్థానంగా ఎదుగుతోందని




అన్నారు. వ్యూహాత్మక తీరప్రాంతం, సులభతర వాణిజ్యంలో నిరూపితమైన ట్రాక్ రికార్డుతో ఆంధ్రప్రదేశ్, భారతదేశ తూర్పు తీరంలో ఒక ముఖద్వారంగా (గేట్‌వే) నిలుస్తోందని అభివర్ణించారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో 11వ స్థానం నుంచి 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదుగుతున్న ఈ ప్రయాణంలో, దేశ అప్రతిహత వృద్ధిని, శ్రేయస్సు వాగ్దానాన్ని ఏ శక్తీ అడ్డుకోలేదని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ల శాఖ మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ, పెట్టుబడిదారులు ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకోవడానికి బలమైన కారణం ఉందని అన్నారు. "మేము డబుల్ ఇంజిన్, బుల్లెట్ ట్రైన్ ప్రభుత్వాన్ని అందిస్తున్నాం" అని ఆయన వ్యాఖ్యానించారు. తాము ఒక ప్రాజెక్టుకు కట్టుబడితే, అది తమ ఉమ్మడి లక్ష్యంగా మారుతుందని, దానిని సంకల్పంతో ముందుకు తీసుకెళతామని ఆయన హామీ ఇచ్చారు. వ్యాపారాలు కేవలం విజయవంతం కావడమే కాకుండా, వృద్ధి చెందేలా చూసేందుకు అవసరమైన సంస్కరణలను అమలు చేయడానికి కేంద్రంతో కలిసి పనిచేయడానికి తాము పూర్తి సిద్ధంగా ఉన్నామని పెట్టుబడిదారులకు ఆయన భరోసా ఇచ్చారు.

# ఎంజీఎం హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ హరీష్ చంద్ర రెడ్డిని కలిసిన దళిత రత్న కేదసిమోహన్ మాదిగ



**అక్షర విజేత వరంగల్ ప్రతినిధి :** శుక్రవారం రోజు వరంగల్ మహాత్మా గాంధీ మెమోరియల్ ఆస్పిటల్ సూపరిండెంట్‌లి డాక్టర్ హరీష్ చంద్రరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మార్పీఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ దళిత రత్న కేదాసి మోహన్ మాదిగ మాట్లాడుతూ తెలంగాణలోనే అతి పెద్దదైన ఎంజీఎం హాస్పిటల్లో రోగులకు సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందించాలని హాస్పిటల్ లో అత్యాధునిక పరికరాలను సమకూర్చి పేద రోగులకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని సూపరిండెంట్ కోరినారు వారి వెంటా నారాయణ శంకర్ లు ఉన్నారు

# ఘనంగా చిల్డ్రన్స్ డే వేడుకలు పిల్లలతో కేక్ కట్ చేసిన బండి రమేష్



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** మూసాపేట్, బాలాజీ నగర్ డివిజన్లలో శుక్రవారం చిల్డ్రన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ స్టేట్ జవహర్ బాల్ బాలాంచ్ కోఆర్డినేటర్ మరియు యూత్ కాంగ్రెస్ స్టేట్ సెక్రటరీ జిట్టా రమ్యకృష్ణ సునీల్ యాదవ్ ఆధ్వర్యంలో బచ్పన్ స్కూల్, ప్రగతి నగర్ కమిటీ హాల్‌లలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకలకు కూకట్పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై, పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి చిల్డ్రన్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. చిన్నారులతో కలసి సంబరాల్లో పాల్గొని వారిని ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి మాజీ వైస్ చైర్మన్ లక్ష్మణ్, బి-బ్లాక్ అధ్యక్షులు తుమ్ వేణు, మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పా రెడ్డి, వైస్ చైర్మన్ ప్రకాష్, చిన్ను పాషా, శేఖర్ గౌడ్, తూము సంతోష్, సచిన్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# శివారు వెంకటాపూర్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు



**అక్షర విజేత గజ్వేల్ :** భారతదేశ మొదటి ప్రధాని నెహ్రూ జన్మదిన పురస్కరించుకొని ఎంపీయూపీఎస్ శివారు వెంకటాపూర్ పాఠశాలలో జన్మదిన వేడుకలతో పాటు బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు కొత్త నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండే మంచి క్రమశిక్షణ అలవర్చుకొని జీవితంలో విజయం సాధించాలని సూచించనైనది ఈ సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి సాంస్కృతిక కార్యక్రమంలో పిల్లలు ఆటపాటలతో చాలా ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల.ఉపాధ్యాయులు తుమ్మ కుమార్, ముత్తయ్య, మధు,పద్మజ మహేశ్వరి, శిరీష,విద్యార్థిని విద్యార్థులుతదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** భారత మాజీ ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకుని ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలకు విద్యార్థుల తల్లిదండ్రులు హాజరైనారు. ఈ ఏడాది పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమాలను ప్రధానోపాధ్యాయులు యం.వెంకట్ రెడ్డి తల్లిదండ్రులకు వివరించారు. ఈ సందర్భంగా వివిధ అంశాలలో నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులతో పాటు సర్టిఫికెట్స్ అందజేశారు. పాఠశాలలో నిర్వహిస్తున్న సైన్సు ల్యాబ్ కార్యక్రమాలు, ఎకో క్లబ్ కార్యక్రమాలను పేరెంట్స్ ముందు ప్రదర్శించారు. విద్యార్థులచే చక్కటి సాంస్కృతిక కార్యక్రమాలను, ఆత్మరక్షణ కొరకై బాలికలు నేర్చుకున్న కరాటే లో మెళుకువలను ప్రదర్శించారు. అనంతరం పర్యావరణం పై అవగాహన కల్పించుటకు బిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి విద్యార్థికి ఒక జ్యూట్ బ్యాగ్, ఒక స్టీల్ వాటర్ బాటిల్ ను అందజేశారు. ఈ కార్యక్రమానికి 300 లకు పైగా తల్లిదండ్రులు హాజరై పాఠశాలలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను ప్రత్యక్షంగా వీక్షించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు పొగాకు సురేష్, చంద్రశేఖర్, శైలజ ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వాణీనికేతన్ హైస్కూల్లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



**అక్షర విజేత ఇల్లంతకుంట :** మండల కేంద్రంలోని వాణీనికేతన్ హైస్కూల్లో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. భారతదేశ తొలి ప్రధానమంత్రి స్వర్గీయ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా శుక్రవారం పాఠశాల ఆవరణలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠ్యాంశాలను బోధించారు. నేటి బాలలే భావి భారత పౌరులను ఉపాధ్యాయుల పేర్కొన్నారు. దేశ భవిష్యత్ తరగతి గదులలోనే రూపొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనిధి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రమేష్, సంతోష్, రాజు, తిరుపతి, రాజు, సుమంగళి, శోభ, రేఖ, లావణ్య, సునంద, మౌనిక, కళ్యాణి, రేణుక, షమీమా, జలజ, శాంత, పద్మ, రేణుక, సునీత, స్వాతి, మహాలక్ష్మితోపాటు, తాత్కాలిక ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవం



**అక్షర విజేత ఇల్లంతకుంట :** మండలంలోని పెద్ద లింగాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్లో బాలల దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది,ఇందులో భాగంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించడం జరిగింది, పండిట్ జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా, ప్రధాన ఉపాధ్యాయులుగా, పిఈటిగా,అటెండర్లుగా వ్యవహరిస్తూ అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు,ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోయిని తిరుపతి విద్యార్థులందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఒకరోజు ఉపాధ్యాయులుగా పాల్గొన్న విద్యార్థులందరికీ ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొమ్ము రమేష్ , రొండ్ల జగన్ మోహనరెడ్డి, కొండ రమేష్, సురంపల్లి శ్రీనివాస్, అలుగొండ ఉమారాణి, జోగుల పూర్ణిమ, సంద్రకారి రాజు, కుర్ర అంజలి, కూన చొక్కయ్య,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘం వారోత్సవాల సందర్భంగా జెండా ఆవిష్కరణ

**అక్షర విజేత గరిడేపల్లి :** గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామ సహకార సంఘం కార్యాలయంలో 72వ సహకార సంఘం వారోత్సవాల సందర్భంగా బుధవారం జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్టర్ జే. కమల సహకార సంఘం జెండాను ఆవిష్కరించారు. సంఘ కార్యదర్శి అందే ఉపేందర్, సంఘ సిబ్బంది, రైతులు కమల వందన స్వీకరణ నిర్వహించారు. అనంతరం మాట్లాడిన కమల మాట్లాడుతూ%-% సహకార సంఘాలు రైతుల అభివృద్ధికి వేదికలని, సంస్థల ద్వారా రుణ సౌకర్యాలు, ఎరువులు, విత్తనాలు గ్రామం దశలిలోనే అందుబాటులో ఉండటం రైతులకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. రైతుల అవసరాలకు అనుగుణంగా సేవలు అందిస్తూ సహకార సంఘాలు మరింత బలోపేతం కావాలని అన్నారు. కార్యక్రమంలో సంఘ సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.



సాగర్ ఎడమ కాలువ నీరు వాగుల పాలు రైతులు ఆందోళన

# ఎస్కేప్‌ల ద్వారా విచక్షణ రహితంగా విడుదలవుతున్న సాగర్ నీళ్లు

## అధికారులు అవగాహన లోపమా? చేతివాటమా?

## ధాన్యం ఎలా తరలించాలి అని అయోమయంలో రైతులు



**అక్షర విజేత గరిడేపల్లి :** సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పొనుగోడు వద్ద ఉన్న రిజర్వాయర్ నుంచి ఇరిగేషన్ అధికారులు ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా దిగువకు భారీగా నీటిని విడుదల చేయడంతో తాళ్లవాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. ఒకవైపు గ్రామం, మరోవైపు పంటపొలాలు ఉండటం వల్ల రైతులు తమ పొలాలకు వెళ్లడం, తిరిగి గ్రామానికి చేరడం తీవ్ర సమస్యగా మారింది. ప్రస్తుతం వరి కోత పనులు కొనసాగుతున్న తరుణంలో ఇలాంటి నీటి విడుదల వల్ల కాళీ ట్రాక్టర్లు కూడా వాగులో దిగబడిపోతున్నాయి. ఈ పరిస్థితుల్లో ధాన్యంతో వచ్చే వాహనాలు ఎలా దాటాలి? ఎలా మార్కెట్ వరకు తీసుకెళ్లాలి? అనే ప్రశ్నలకు సమాధానం కనబడక రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇది అధికారుల అవగాహన లోపమా? లేక యాతవాకిళ్ల రిజర్వాయర్‌కు అనుసంధానమైన పవర్ ప్లాంట్ నిర్వాహకులతో ఉన్న ఏదైనా అంతర్గత ఒప్పందాల ఫలితమా? అనే అనుమానాలు రైతుల్లో వ్యక్తమవుతున్నాయి. డిసెంబర్ వరకు అయినా నీటిని తగ్గించే చర్యలు తీసుకోకపోతే రైతుల ధాన్యం బయటకు రావడం అసాధ్యమని రైతుల వాపో. ముఖ్యంగా అబ్బిరెడ్డి గూడెం, లక్ష్మీపురం, గానుబండ, పరెడ్డిగూడెం గ్రామాల రైతులు వాగు దాటాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతుల జీవనోపాధి దృష్ట్యా వెంటనే నీటి విడుదలను తగ్గిస్తూ ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాట్లు చేయాలని రైతులు ఇరిగేషన్ అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

# బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో గడిపిన సూర్యాపేట ఎస్పీ నరసింహ ఐపీఎస్

## తల్లిదండ్రులు, గురువులు దైవంతో సమానం

## నేటి బాలలే రేపటి పౌరులు

## ఎస్పీ సందేశం





**అక్షర విజేత గరిడేపల్లి :** సూర్యాపేట జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్ గురువారం బాలల దినోత్సవం పురస్కరించుకుని గరిడేపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా భారత దేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేశారు. విద్యార్థులతో కలిసి నెహ్రూను స్మరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ%-% సమాజ నిర్మాణానికి అందించిన సేవలతో మహానుభావులు భారత అభివృద్ధికి బాటలు వేసినట్లు పేర్కొన్నారు. బాలల విద్యాభివృద్ధి, హక్కుల పరిరక్షణ కోసం నెహ్రూ చేసిన కృషి అపారమని, అందుకే ఆయన ‘చాచా నెహ్రూ’గా పిల్లల్లో ఆదరణ పొందారని గుర్తుచేశారు. విద్యార్థులు సన్మార్గం, క్రమశిక్షణ, నిరంతర సాధనతో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. “తల్లిదండ్రులు, గురువులు దైవంతో సమానం. పెద్దలను గౌరవించి, చదువులో రాణించి, సమాజానికి ఉపయోగపడే పౌరులుగా తీర్చిదిద్దుకోవాలి” అని పిలుపునిచ్చారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండి దేశ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. పండ్లు, మిఠాయిలను పంపిణీ చేస్తూ విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చలమంద రాజు స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు గరిడేపల్లి ఎస్ఐ చలి కంటి నరేష్ ఎంఈఓ శత్రు నాయక్ పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు విద్యార్థులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సిఎస్ఆర్ నిధులతో వంటగది భోజనశాల ప్రారంభం

## మండల విద్యాధికారి వెంకట రాములు





**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం కరకపట్ల ప్రాథమికోన్నత పాఠశాల లో ఇండియన్ ఇమ్యూనోలాజికల్ లిమిటెడ్ ఐ ఐ ఎల్ కంపెనీ, కమ్యూనిటీ సామాజిక బాధ్యత సి ఎస్ ఆర్ నిధుల సౌజన్యంతో 120 మంది విద్యార్థులు ఒకేసారి కూర్చొని భోజనం చేసే విధంగా భోజనశాల వంటగది నిర్మించారు.జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా శుక్రవారం రోజు పిల్లల తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు సమావేశంఏర్పాటు చేశారు. సమావేశ పి టీ ఎం కు హాజరైన మర్కూక్ మండల విద్యాశాఖ అధికారి ఆకుల వెంకట రాములు కర్కపట్ల గ్రామ మాజీ సర్పంచులు సి.హెచ్ సుగుణాకర్ రెడ్డి గాజ నర్సింలు కలిసి వంటగది భోజనశాలను ప్రారంభించడం జరిగింది. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. మల్లేశం అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి వెంకట రాములు మాట్లాడుతూ పాఠశాలలో అద్భుతమైన మౌలిక వసతులు ఉన్నాయని ప్రభుత్వ ఉపాధ్యాయులు విద్యా వాలంటీర్లతో కలిపి తరగతికి ఒక ఉపాధ్యాయులు ఉన్నారని గ్రామస్తులంతా తమ పిల్లలను ఈ ప్రభుత్వ పాఠశాలలోనే చదివించి ఉపాధ్యాయుల సేవలను ఉపయోగించుకోవాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో కొడారి దీప ఏఏపిసి చైర్ పర్సన్, యం.డి అన్వర్,ఆర్ బాలకృష్ణ, నారాయణరెడ్డి,నరసింహులు గౌడ్,పాల మహేందర్,బింగి శ్రీశైలం సార గణేష్,ఉపాధ్యాయులు రవీందర్ నాయక్,రాజు,నవనీత నాగశ్రీ,భార్గవి విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబలకు అండగా డొనేషన్ నేషనల్ సేవా సంస్థ

## తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు సహాయం చేసిన బండి అనురాధ





**అక్షర విజేత గజ్వేల్ :** డొనేషన్ నేషనల్ సేవా సంస్థ చేస్తున్న నిస్వార్థ సేవా కార్యక్రమాలను తెలుసుకొని హైదరాబాద్ వాస్తవ్యులు బండి అనురాధ కుమార్తె సంజన రెడ్డి కుమారుడు ఆరుష్ ల పుట్టినరోజు సందర్భంగా సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం,ఇటిక్యాల గ్రామానికి చెందిన చిన్నారులు ఓం సాయి శ్రేయాన్స్ తల్లిదండ్రులని కోల్పోయి తన నాయనమ్మ దగ్గర ఉంటున్నారు.అదే గ్రామానికి చెందిన ఎర్రోళ్ల సుమలత కుటుంబ భారాన్ని మోస్తూ అనారోగ్యంతో ఉన్న భర్త,అత్తను పిల్లలను పోషించుకోవడానికి చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.పూటగడవడమే కష్టంగా మారిన ఈ రెండు కుటుంబాలకు డొనేషన్ నేషనల్ సంస్థ ద్వారా,అనురాధ పెద్దమనసుతో ముందుకొచ్చి,కుటుంబాలకు నిత్యావసర సరుకులు బ్లాంకెట్లు అందించారు.ఇటిక్యాల గ్రామస్తులు అనురాధ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఇలాంటి మానవతా కార్యక్రమాలు అవసరమైన వారికి వెలుగుగా మారాలని వారు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో డొనేషన్ సంస్థ సభ్యులు నరేష్ రెడ్డి,చెనరాజ్ పండరి,అజిత్ పాషా,గ్రామస్తులు బింగి భాస్కర్,మెట్టు మహేష్, భక్కోళ్ల మల్లేష్,పిట్ట లక్ష్మణ్, చేవెళ్ల భాస్కర్,నాగారం రమణ,తాడూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఏ కార్తీక మాసం చివరి రోజు ప్రత్యేకం






































## స్వయంబు లింగమయ్యా కు పోటేత్తుతున్న మహిళా మణులు

**అక్షరవిజేత,ఆర్మూర్/నిజామాబాద్ :** నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండల కేంద్రంలోని స్వయంభు లింగమయ్య క్షేత్రం భక్తులకు కొంగు బంగారంగా ఉంది. "అల్లకొండ పూరి రమ్య నాగై: నవభి రవృత తత్రైష తు మహా యోధ: అల్లైయ్య, కొండైయ్య శిలా రూపహ: ప్రతిష్ఠిత IIIఱ 1059 ఏర్పడ్డ నాటి అల్లకొండ నేటి బాల్కొండ అనేక పవిత్ర దేవాలయాలకు ప్రసిద్ధి చెందింది, ఈ ప్రాంతం గోదావరి నదికి దగ్గరగా ఉంది.బాల్కొండ లో ఐదు ఆలయాలకు ప్రసిద్ధి శ్రీ నిమిషంభ దేవి ఆలయం,విసాలు ఇచ్చే వీరాంజనేయ స్వామి ఆలయం, శ్రీ పడాల లక్ష్మి నర్సింహా స్వామి ఆలయం, శ్రీ సీతారాముడు మరియు లక్ష్మణుడు అడవిలో నివసించి ఈ ప్రాంతంలోని కుస్తాపురం చేరుకుని ఇసుక లింగాన్ని ప్రతిష్టించిన పవిత్ర భూమి.

**వృక్ష శివమయం వాతి వాయుమేవ నిరంతరం !**
**యత ఉత్వాస నిశ్వాసౌ భజత : శివమేవ మే !!**

ఇక పోతే 60 సంవత్సరాల క్రితం (23-01 -1965) న పూర్వ అల్లకొండ ఏ బాల్కొండకు 2 కిలోమీటర్ దూరంలో ఉన్న వ్యవసాయ క్షేత్రంలో రామేయ్య అనే రైతు నాగలి పట్టి భూమిలో పోలం దున్నే సమయంలో కాడి ఎద్దులు ఆకస్మాతుగా ఆగి పోవడంతో రామేయ్య కాడే ఎద్దుల్ని ముందుకు పోవాలని ముళ్ళ కర్రతో దండిస్తూ ఉండగా " అంభా " అంటూ రెండు ఎద్దులు కూర్చుండిపోయాయట దీంతో రామేయ్య రైతు అరక దిగి నాగలిని పరిశీలించగా " లింగాకారంలో " ఉన్న లింగాన్ని నాగలి పట్టుకొని ఉందని గ్రహించి దాని తొలగించాలని విశ్వ ప్రయత్నం చేయగా ఆ రోజు మిట్ట మధ్యాహ్నం కావడంతో రామేయ్య అలసిపోయి పక్కనే ఉన్న రావి, మర్రి, చేప చెట్టు కింద రామేయ్య సేద తీర్చుకొని నిద్రలోకి పోయాడట ఆ సమయంలో శివుడు రామేయ్య స్వప్నంలో వచ్చి నేను ఈ క్షేత్రంలో వెలుస్తూ ఉన్నానని నా లింగాన్ని గణేష్,రెండు సర్పలు ఉన్న విగ్రహం తో పాటు ఆంజనేయ విగ్రహాలను రాబోయే ఉగాది రోజు వేదమంత్రాలు మధ్య పున: ప్రతిష్టించాలని రామేయకు శివుడు ఆదేశించడంతో ఇదే విషయాన్ని రామేయ్య గ్రామం లోని పెద్దలకు, మరియు వేద పండితులకు వివరించగా 1965 ఉగాది రోజున భక్తజన సభ్యులతో కలిసి ఉగాది పర్వదినాన " శావ "తో ఊరేగింపుగా తీసుకువచ్చి స్వయంబు లింగాన్ని, గణేష్, నాగసర్ప, ఆంజనీయ విగ్రహ ప్రతి స్థాపన చేసున్నట్లు పూర్వ పెద్దల ద్వారా తెలిసిందని ప్రస్తుత ఆలయ పూజారి శ్రీ శ్రీ శ్రీ గణేష్ జోషి తేలి యజేశారు. ఇదే ఆనవాయితి ని శ్రీశ్రీశ్రీ కీర్తిశేషులు శ్రీశ్రీశ్రీ మారుతి జ్యోతి ఆదేశాలతో ప్రతి సంవత్సర%శీ% ఉగాది రోజున పూర్వ బాల్కొండ అశేషా భక్తుల భజనలతో "శావ "ను ఊరేగింపు గా లింగమయ్య ఆలయానికి తీసుకువచ్చి ఇక్కడే ఐదు రోజుల పాటు ఉత్సవాలు నిర్వహిస్తు న్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు గుట్టపక్క గంగకిషన్ తెలియ జేశారు. ఈ ఆలయము లో స్వయంభు లింగమయ్య గా వెలిసిన లింగమయ్య భక్తులకు కొంగు బంగారం గా ఉందని, ఇక్కడికి వచ్చే భక్తులు నమ్ముతా రని,ప్రతి ఏడాది ఉగాది మరియు మహాశివరాత్రి లో ఐదు రోజుల పాటు ఉత్సవాలు జరుగుతా యని ఈ ఉత్సవాలలో ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ ఇతర రాష్ట్రాల నుండి భక్తులు వస్తుంటారని ఆయన తెలియజేశారు.ఇదిలా ఉండగా ఈ ఆకలయాన్ని 2023 లో పుణ:ప్రతిష్ట కార్యక్రమాన్ని విదేశాల్లో ఉద్యోగాలు చేసు కుంటున్న బాల్కొండ కు చెందిన భక్తులు ఆర్థిక సహాయంతో ఆలయాన్ని పునర్ పున నిర్మాణం చేశారని అధ్యక్షులు గుట్టపక్క గంగకిషన్ తెలియజేసారు.అలాగే ఆలయ అభివృద్ధికి లింగమయ్యా ఆలయ పాలక మండలి సభ్యు లైన తోట నాగన్న,అచ్చరం గంగారం, అద్వల జిలేందర్,కాల గంగా కిషన్,ఎల్లాయి రాజేశ్వర్, పేంటు చిన్న నరసయ్య, అంబటి నాగన్న,పాడ్డే అరవింద్.సహాయ సహకారాలతో ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు అధ్యక్షులు గుట్టపక్క గంగకిషన్ తెలియ జేశారు.స్వయంబు లింగామయ్య ఆలయ చరిత్రను బాల్కొండకు చెందిన శ్రీ సోమ క్షత్రియ "నఖాష్" కులానికి చెందిన బ్రహ్మ రౌతు నర్సింగ్ రావు 2024 లో రచించిన " అల్లకొండ ఊరు ఉద్భవం - ఐదు ఆలయాలకు ప్రసిద్ధి " పుస్తకంలో పేజీ నేం 224, 225 పేజీలో స్వయంబు లింగ మయ్య ఆలయ చరిత్ర గురించి వివరించడ%శీ% విశేషమని ఆయన వివరించారు.

**అన్నదానాలు**

స్వయంభూ శ్రీ లింగమయ్య ఆలయంలో 2015 నుండి 2025 వరకు ప్రతి సంవత్సరం మహా శివరాత్రి రోజుల్లో ఐదు రోజుల పాటు ఆలయానికి వచ్చే భక్తులకు మా నాన్నగారు కీ, శే,బుసం రాములు ఆదేశంతో ప్రతి సంవత్సరం శివరాత్రి పర్వదినాల్లో దాదాపు 3000 మందికి అన్నదానం చేస్తున్నట్లు భూసం సత్యనారాయణ తెలియజేశారు.

**కార్తీకమాసం లో విశేష పూజలు**

కార్తీకమాసం అంటేనే మహిళలకు చాలా ప్రియమైనది. ప్రతి ఉదయం సూర్యోదయానికి ముందు మరియు సాయంత్రం సూర్యాస్తమయం తర్వాత, వివిధ ప్రాంతాల నుండి మహిళలు తమ ఇళ్ల నుండి మంగళ ఆరతును మోసుకుని ఆలయానికి వస్తారని స్వయంభు లింగమయ పూజారి శ్రీ శ్రీ శ్రీ గణేష్ మహారాజ్ అన్నారు. స్టోరీ మంచిగా డిజైన్ చేసుకోండి ??????

## చేవెళ్ళ రోడ్డు ప్రమాదంలో తల్లి తండ్రిని కోల్పోయిన చిన్నారుల కన్నీళ్లను తుడిచిన కార్తీక్ రెడ్డి

చిన్నారుల కన్నీళ్లను తుడిచిన కార్తీక్ రెడ్డి

అనాథలైన చిన్నారులకు పెద్దసాయం



**అక్షర విజేత,చేవెళ్ళ :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల బస్సు ప్రమాదంలో తల్లిదండ్రులను కోల్పోయి ఒంటరిగా మిగిలిన ఇద్దరు చిన్నారుల కోసం బిఆర్ఎస్ పార్టీరాష్ట్ర నాయకుడు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ముందుకు వచ్చి ఉదారత చూపారు. వికారాబాద్ జిల్లా యాలాల్ మండలం హాజీపూర్ గ్రామానికి చెందిన బందప్ప, లక్ష్మీ దంపతులు అమానుషంగా ప్రమాదంలో మృతిచెందడంతో వారి కుమార్తెలైన భవానీ, శివలీల అనాథలయ్యారు. ఈ ఘటన వివరాలు చేవెళ్ల న్యూస్ వాట్సాప్ గ్రూపులో చర్చకు రావడంతో చిన్నారుల పరిస్థితి అందరినీ కలిచివేసింది. పరిస్థితిని తెలుసుకున్న కార్తీక్ రెడ్డి పిల్లల భవిష్యత్తు, చదువు, సంరక్షణ కోసం రూ. 2లక్షల ఆర్థిక సహాయం అందించారు. ఆయన చేసిన ఈ సేవా కార్యక్రమం గ్రూప్ సభ్యులతో పాటు స్థానిక ప్రజల ప్రశంసలను పొందుతోంది. ఇలాంటి మానవీయ స్పందన సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని సభ్యులు అభిప్రాయపడ్డారు. చిన్నారుల భవిష్యత్తుకై మరింత మంది ముందుకు రావాలని చేవెళ్ల న్యూస్ గ్రూప్ తరపున పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పిలుపునిచ్చారు. అదే సమయంలో వారి తరపున కార్తీక్ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## దట్టమైన మొక్కల్లో చేవెళ్ల స్టేడియం

చేవెళ్ల స్టేడియం నిర్లక్ష్యానికి గురి.





**అక్షర విజేత,చేవెళ్ళ :** చేవెళ్ల స్టేడియం పూర్తిగా నిర్లక్ష్యానికి గురై అవ్యవస్థకరంగా మారింది. మైదానం అంతా అడవి మొక్కలు, పిచ్చి చెట్లు విస్తరించి పెరగడంతో స్టేడియం దుర్దశాకరంగా కనిపిస్తోంది. ఈ దట్టమైన మొక్కల్లో ఇప్పుడు పాములు సంచరిస్తుండటంతో ఉదయం,సాయంత్రం వ్యాయామం చేసే ప్రజలు, క్రీడాభ్యాసానికి వచ్చే యువత భయంతో ఇబ్బందులు పడుతున్నారు. లక్షల రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేసిన ఈ క్రీడా వేదిక నిర్వహణ పూర్తిగా లాక్కుపోయిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాకింగ్ ట్రాక్, గ్రౌండ్ ప్రాంతాలు, మైదానం చుట్టుపక్కల భాగాలన్నీ అడవి మొక్కలతో నిండిపోవడంతో వాడుకోలేని పరిస్థితి నెలకొంది. స్టేడియం పునరుద్ధరణ కోసం సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకొని శుభ్రపరిచే పనులు, నిర్వహణ కార్యక్రమాలు చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఎస్సీ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు కాంతి కిరణ్ ను కలిసిన బీజేపీ నాయకులు



**అక్షర విజేత షాద్నగర్ :** సాధారణంగా వారిని సన్మానించిన బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎంకనోళ్ల వెంకటేష్. బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు గా నియమితులైన తర్వాత మొదటి సారిగా వారు మహబూబ్ నగర్ లో ప్రెస్ మీట్ నిర్వహించి తిరిగి హైదరాబాద్ వెళ్తున్న సమయంలో కాంతి కిరణ్ ను షాద్ నగర్ లో వారిని సాదరంగా సన్మానించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎంకనోళ్ల వెంకటేష్ మరియు ఎస్సీ మోర్చ షాద్ నగర్ అసెంబ్లీ కన్వీనర్ అంతిగారి నరేష్ ఈ సందర్భంగా కాంతి కిరణ్ మాట్లాడుతూ ఎస్సీ మోర్చ ను బలోపేతం చేయాలని బీజేపీ పార్టీలో ఎస్సీ మోర్చ కు తనదంటూ శైలి ఉందని,పార్టీలో ఎస్సీ లు ఎక్కువ శాతం వున్నారని వారి సంక్షేమం కోసం కేంద్రం లో నరేంద్ర మోడీ ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, బీజేపీ పార్టీలో ఎస్సీలకు ఉన్న ప్రాముఖ్యత ఏ పార్టీలో లేదని తెలిపారు. అలాగే ఈ నెల 26 న రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పెద్ద ఎత్తున పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు కొండ్రు పురుషోత్తం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు...

## జిల్లాస్థాయిలో ప్రతిభ చాటిన సిపిఎస్ ఊట్కూర్ పాఠశాల విద్యార్థులు



**అక్షర విజేత నారాయణపేట జిల్లా/ఊట్కూర్ :** ఊట్కూరు మండల కేంద్రంలోని సిపిఎస్ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో క్విజ్ కాంపిటీషన్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచి తృతీయ స్థానంలో నిలవడం జరిగింది. సిపిఎస్ విద్యార్థులు పాఠశాల స్థాయి కాంప్లెక్స్ స్థాయి మండల స్థాయిలలో ప్రథమ స్థానం సాధించి జిల్లా క్విజ్ కాంపిటీషన్కు ఎంపిక కావడం జరిగింది. జిల్లాస్థాయిలో 13 మండలాలకు చెందినటువంటి విద్యార్థులు పోటీ పడగా అందులో తృతీయ స్థానం సాధించడం జరిగింది. జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు చేతుల మీదుగా విద్యార్థులు బహుమతులను మరియు నగదు పురస్కారాన్ని అందుకోవడం జరిగింది. తృతీయ బహుమతి సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురునాథ్ ఉపాధ్యాయులు భాస్కర్, గోపాల్, శిరీష ,అనిల్ తదితరులు అభినందించడం జరిగింది...

## చార్లెట్ చారిటబుల్ ఫౌండేషన్ డైరెక్టర్ జాటోత్ డేవిడ్ రాజు

బాలల దినోత్సవం సందర్బంగా ట్రినీటి ఇంగ్లీష్ మీడియాం స్కూల్ మనగాలలో విద్యార్థి,

విద్యార్థులకు ఆక్సుర్డ్ డిక్షణరీలు,బహుమతులు ప్రదానం

ఫౌడేషన్ వ్యవస్థాపకులు దుర్గం ప్రభాకర్

కరస్పాండెన్ ప్రిన్సిపాల్ ముల్లంగి జాకబ్ రాజు



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** మునగాల మండల కేంద్రం నందు స్థానిక ట్రినిటీ పాఠశాల (ఇంగ్లీష్ మీడియం) నందు స్కూల్ కరస్పాండెన్ ప్రిన్సిపాల్ ముల్లంగి జాకబ్ రాజు నెహ్రూ జయంతి,బాలల దినోత్సవం సందర్భంగా "మోడల్ పేట్రియాటిక్ కమ్యూనిటీ ప్రోగ్రామ్" ఏర్పాటు చేయడం జరిగింది.ఇఃదులో సంభందిత పాఠశాల విద్యార్థులు వివిధ దేశ నాయకుల వేషదారణతో అలరించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చార్లేట్ చారిటబుల్ ఫౌండర్ ప్రెసిడెంట్ జాటోత్ డేవిడ్ రాజు పాల్గొని చిన్నారుల వేషధారణలకు ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతులు మరియు అక్సుర్డ్ ఇంగ్లీష్ డిక్షనరి బుక్స్ ప్రదానం చేస్తూ పిల్లలు బాగా చదువుకోవాలనీ, తల్లి దండ్రులకు, స్కూల్ కు మంచి పేరు తీసుకొని రావాలని ముక్యంగా ఇంగ్లీష్ లో బాగా రానించాలని అన్నారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులు గా బేతెస్థ ఫౌడేషన్ వ్యవస్థాపకులు దుర్గం ప్రభాకర్ - కరుణశ్రీ లు పాల్గొని అమూల్యమైన సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమం లో కె.వీరాస్వామి, వెంకట్,మహమ్మద్,కె.వి.ఆర్,సావిత్రి, పాఠశాల డైరెక్టర్ శ్రీమతి వనజా టీచర్ పాల్గొన్నారు.

## చేవెళ్ళ రోడ్డు ప్రమాదంలో తల్లి తండ్రిని కోల్పోయిన చిన్నారుల కన్నీళ్లను తుడిచిన కార్తీక్ రెడ్డి

చిన్నారుల కన్నీళ్లను తుడిచిన కార్తీక్ రెడ్డి

అనాథలైన చిన్నారులకు పెద్దసాయం







**అక్షర విజేత,చేవెళ్ళ :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల బస్సు ప్రమాదంలో తల్లిదండ్రులను కోల్పోయి ఒంటరిగా మిగిలిన ఇద్దరు చిన్నారుల కోసం బిఆర్ఎస్ పార్టీరాష్ట్ర నాయకుడు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ముందుకు వచ్చి ఉదారత చూపారు. వికారాబాద్ జిల్లా యాలాల్ మండలం హాజీపూర్ గ్రామానికి చెందిన బందప్ప, లక్ష్మీ దంపతులు అమానుషంగా ప్రమాదంలో మృతిచెందడంతో వారి కుమార్తెలైన భవానీ, శివలీల అనాథలయ్యారు. ఈ ఘటన వివరాలు చేవెళ్ల న్యూస్ వాట్సాప్ గ్రూపులో చర్చకు రావడంతో చిన్నారుల పరిస్థితి అందరినీ కలిచివేసింది. పరిస్థితిని తెలుసుకున్న కార్తీక్ రెడ్డి పిల్లల భవిష్యత్తు, చదువు, సంరక్షణ కోసం రూ. 2లక్షల ఆర్థిక సహాయం అందించారు. ఆయన చేసిన ఈ సేవా కార్యక్రమం గ్రూప్ సభ్యులతో పాటు స్థానిక ప్రజల ప్రశంసలను పొందుతోంది. ఇలాంటి మానవీయ స్పందన సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని సభ్యులు అభిప్రాయపడ్డారు. చిన్నారుల భవిష్యత్తుకై మరింత మంది ముందుకు రావాలని చేవెళ్ల న్యూస్ గ్రూప్ తరపున పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పిలుపునిచ్చారు. అదే సమయంలో వారి తరపున కార్తీక్ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజాస్వామ్యం ముసుగులో కల్వకుంట్ల కుటుంబం "పచ్చి రౌడీలు"





**అక్షర విజేత షాద్నగర్ :** షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్". ఇది బిఆర్ఎస్ అహంకారానికి చెంప దెబ్బ జూబ్లీహిల్స్ ప్రజల చక్కని తీర్పు బిఆర్ఎస్ కు కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ రెండు చెంప దెబ్బలు గట్టిగా తగిలాయ్ గ్రామాల్లో ప్రజలు ఇచ్చే తీర్పుకు మూడో చెంప దెబ్బ తప్పదు షాద్ నగర్ లో జూబ్లీహిల్స్ కాంగ్రెస్ గెలుపు సంబరాల ముందు ప్రజాక్షేత్రంలో.. ఆ తర్వాత జైలుకు ఖాయం. మీడియాకు స్వీట్లు తినిపించిన ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలు చాలా చక్కని తీర్పు ఇచ్చారని ఈ గెలుపు బిఆర్ఎస్ పార్టీకి కల్వకుంట్ల కుటుంబ నాయకుల అహంకారానికి చెంపపెట్టు లాంటిదని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ సంచలన గెలుపును పురస్కరించుకొని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే శంకర్ మాట్లాడారు. ఫామ్ హౌస్ కు పరిమితమైన కేసీఆర్ ను నమ్ముకుంటే ఏం జరుగుతుందో జూబ్లీహిల్స్ ప్రజలు నిరూపించారని ఇది కల్వకుంట్ల కుటుంబానికి చెంపపెట్టు అని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నామన్న సోయి లేకుండా బాధ్యతగా మాట్లాడకుండా నవీన్ యాదవ్ ఆయన కుటుంబాన్ని రౌడీలు గుండాలు అంటూ విమర్శించారని కానీ ప్రజలు ఎవరు రౌడీలో ఎవరు గుండాలో తేల్చేసారని ఈ గెలుపు దీనికి నిదర్శనం అని అన్నారు. తెలంగాణలో పచ్చి రౌడీలు గుండాలు కల్వకుంట్ల ఫ్యామిలీ అని అన్నారు. వాళ్ల దారుణాలు దౌర్జన్యాలు తెలంగాణ ప్రజలకు తెలియనిది కాదని అన్నారు. ప్రజలు ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని చక్కని తీర్పు ఇచ్చారని అన్నారు. కల్వకుంట్ల కుటుంబమే ఆలీబాబా 40 దొంగలు అని అన్నారు.

**రాజకీయ విలువలు దిగజార్చారు..**

జూబ్లీహిల్స్ ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు రాజకీయ విలువలు దిగజార్చారని ఎమ్మెల్యే శంకర్ మండిపడ్డారు. ప్రతిపక్షంలో ఉన్నామన్న సంగతి మరిచి నోటికి హద్దు పద్దు లేకుండా విమర్శలు గుప్పించారని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి హయాంలో ప్రజా ప్రభుత్వం ఎన్నో ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతుంటే వాటిని జీర్ణించుకోలేక ఎన్నికల్లో జూబ్లీహిల్స్ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నించారని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ప్రజలు ఎంతో విజ్ఞులని ఏ సమయంలో ఎలా స్పందించాలో వారికి తెలుసని అందుకే ఎవరికి ఎక్కడ కరువు కాల్చి వాత పెట్టాలో అక్కడ పెట్టారని అన్నారు. కెసిఆర్ ను తెలంగాణ ప్రజలు ఫామ్ హౌస్ కు పరిమితం చేశారని ఇక ఇది కంటిన్యూ అవుతుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అయ్యాక బిఆర్ఎస్ పార్టీకి మొదటి చెంపదెబ్బ కంటోన్మెంట్ ద్వారా తగిలిందని రెండవ చెంప దెబ్బ జూబ్లీహిల్స్ కొట్టిందని ఇక మూడో చెంప దెబ్బ గ్రామాల్లో ప్రజలు స్థానిక రూపంలో కుట్టబోతున్నారని ఎమ్మెల్యే శంకర్ జోస్యం చెప్పారు. జూబ్లీహిల్స్ గెలుపు చారిత్రాత్మకమని పేరుకే సంపన్నులు ఉంటారని చెబుతారని కానీ ఇక్కడ మొత్తం పేద ప్రజలే ఎక్కువ శాతం ఉన్నారని అన్నారు. నవీన్ యాదవ్ ను గెలిపించిన ప్రజలకు కోటి దండాలు పాదాభివందనాలు అంటూ శంకర్ తెలిపారు.

**ముందు ప్రజాక్షేత్రంలో.. ఆ తర్వాత జైలుకు ఖాయం..**

తెలంగాణలో కల్వకుంట్ల కుటుంబం చేసిన ఆర్థిక దోపిడీ దౌర్జన్యాలు అక్రమాలపై జైలు శిక్ష తప్పదని ముందుగా ప్రజాక్షేత్రంలో తగిన బుద్ధి చెప్పి ఆ తర్వాత చివర కొరకు జైలు చిప్పకూడు తప్పదని ఎమ్మెల్యే శంకర్ హెచ్చరించారు. కల్వకుంట్ల కుటుంబానికి జైలు ఊచలు లెక్కపెట్టే రోజులు దగ్గర పడ్డాయని అంతకంటే ముందు ప్రజాక్షేత్రంలో శిక్షించి ఆ తర్వాత చట్టం తన పని తాను చేసుకోబోతుందని శంకర్ సూచనప్రాయంగా తెలిపారు. అహంకారంతో విర్రవీగుతూ గత పదేళ్లలో ఎన్నో కుంభకోణాలు చేశారని ఆరోపించారు. చేసిన పాపానికి శిక్ష అనుభవించక తప్పదని అన్ని దశలవారీగా జరుగుతాయని శంకర్ అన్నారు.

**మీడియాకు స్వీట్లు తినిపించిన ఎమ్మెల్యే.**

షాద్ నగర్ మీడియా సమావేశం సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మీడియా ప్రతినిధులకు సంతోషంతో స్వీట్లు తినిపించారు. జూబ్లీహిల్స్ గెలుపు సందర్భంగా ప్రజాస్వామ్యంలో మీడియా పాత్ర కూడా ఎంతో గొప్పదని వారు అనేక విషయాలు జూబ్లీహిల్స్ ఎన్నికల ద్వారా ప్రజలకు వివరించారని అందుకే మీడియా కూడా ఈ సంతోషంలో భాగస్వాములే అంటూ ఎమ్మెల్యే శంకర్ మీడియా ప్రతినిధులకు స్వీట్లు తినిపించారు.

**ఎమ్మెల్యే క్యాపు కార్యాలయంలో సంబరాలు**

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున జూబ్లీహిల్స్ సంబరాలు జరిపారు. బ్యాండ్ బాజాలతో స్వీట్ల పంపిణీ తో కార్యాలయాన్ని హోరెత్తించారు. ఎమ్మెల్యే శంకర్ ను కాసేపు పైకి ఎత్తుకొని కార్యకర్తలు నృత్యాలు చేశారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కాంగ్రెస్ జెండాను రెపరెపలాడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ రఘునాయక్ చెన్నయ్య విశ్వం బాలరాజ్ గౌడ్ అగ్గనూర్ బస్వం శ్రీకాంత్ రెడ్డి ఇబ్రహీం శ్రీను నాయక్ పురుషోత్తం రెడ్డి, హరినాథ్ రెడ్డి, జగదీశ్వరప్ప, చిలకమర్రి రవీందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసిలు కృష్ణ, కావలి శ్రీశైలం, జంగారి రవి, మహమ్మద్ ఇబ్రహీం, బాబా, వీర్లపల్లి అన్వర్, జంగా నరసింహా యాదవ్, సుదర్శన్ గౌడ్, జివిఎస్ శీను నాయక్, గంగమోని సత్తయ్య తదితరులు పాల్గొన్నారు..

# వాలీబాల్ క్రీడాపోటీలను ప్రారంభించిన న్యాయవాది పంద్రం శంకర్





**అక్షర విజేత అదిలాబాద్ జిల్లా బ్యూరో :** ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలము లోని పట్నాపూర్ గ్రామంలో భగవన్ బిర్సా ముండా 150 వ జయంతిని పురస్కరించుకొని, వానవాసి కల్యాణ పరిషద్ ఆధ్వర్యంలో తాలూకా స్థాయి వాలీబాల్ క్రీడా పోటీలను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా న్యాయవాది పంద్రం శంకర్ మాట్లాడుతూ, బిర్సాముండా సందేశాన్ని వారు చూపించిన పోరాట పటిమను భవిష్యత్తు తరాలకు అందించాలని, 150 వ జయంతి వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందనీ, క్రీడాకారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శేఖర్, పంచాయతీ సెక్రటరీ మితున్, మాజీ సర్పంచ్ పంద్రం సుగుణ, మండల ప్రముఖ్ కనక అమృత్ పటేల్, తోడషం నిలకాంత్ రావ్, తోడషం గోపాల్, వినోద్, సాయిదీపక్, జంగ్రాజ్, దశరథ్ , క్రీడాకారులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవం

## పిల్లలపై తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం




**అక్షర విజేత మాసాయిపేట :** మెదక్ జిల్లా మాసాయి పేట మండల కేంద్రంలో బాలల దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రాంగణంలో పిల్లలపై తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ప్రతిరోజు పిల్లలు పాఠశాలకు వచ్చిన తర్వాత పాఠ్యాంశాలను నేర్పించడంలో ఉపాధ్యాయులు పిల్లలకు అన్ని విధాలలో బోధించడం జరుగుతుంది. తదనంతరం పిల్లలు పాఠశాలను వదిలి ఇంటికి వెళ్లాగానే తమ తల్లిదండ్రులు పిల్లలను గమనించవలసిన అవసరం తల్లిదండ్రులకు బాధ్యత అని చెప్పడం జరిగింది. తల్లిదండ్రుల అవగాహన సదస్సులో సుమారుగా 70 మంది తల్లిదండ్రులు పాల్గొన్నారు. అదేవిధంగా చెట్ల తిమ్మాయిపల్లి లోని ఎం యు పి ఎస్ పాఠశాల యందు బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమంలో అలరించాయి, విద్యార్థుల ఆటలు , డ్రాయింగ్, స్పీచెస్, పాటలు, స్కిట్లు, అందరినీ ఆకట్టుకున్నాయి. గైడ్ టీచరుగా డాక్టర్ పాతూరి స్వప్నశ్రీ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు , మరియు మెదక్ జిల్లా టీఎస్జేఏ జనరల్ సెక్రెటరీ బొగ్గుల శివశంకర్, తల్లిదండ్రులు గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు

# భేటీ బచావో. భేటీ పాడావో

## ఐ. సి. డి.ఎస్ షాద్ నగర్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో.



**అక్షర విజేత షాద్నగర్ :** ఫరూక్ నగర్ లోని గర్ల్స్ హై స్కూల్ లో భేటీ బచావో. భేటీపాడవో అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది ఏ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా.ఫరూక్ నగర్ ఎం. ఈ. ఓ. టీ. మనోహర్. సి.డి పి ఓ ఉదయ స్కూల్ హెడ్ మాస్టర్ పద్మ నాలిని రాజశేఖర్ రెడ్డి ఐ. సి.డి.ఎస్. సూపర్ వైజర్. ఎం. వెంకటమ్మ.ఏస్. గీత స్కూల్ టీచర్స్ అంగన్వాడీ టీచర్స్. వసంత. కవిత. భారతమ్మ. పుష్పలత. నుశ్రత్ బేగం రేణుక దేవి మరియు స్కూల్ విదర్థులు పాల్గొన్నారు..

# జర్నలిస్టు కుటుంబానికి టి డబ్ల్యూ జె ఎఫ్ ఆర్థిక చేయుత



**అక్షర విజేత/పరకాల ప్రతినిధి :** పరకాల పట్టణానికి చెందిన జర్నలిస్టు సూదమల శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా టి డబ్ల్యూ జె ఎఫ్ పరకాల నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో, జర్నలిస్టు మిత్రులు ఆర్థిక సహకారం అందించి ఆదుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టి యు డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ మాట్లాడుతూ జర్నలిజాన్ని వృత్తిగా చేసుకొన్న జర్నలిస్టులకు వృత్తిపరంగా గాని, ప్రభుత్వ పరంగా గాని ఎలాంటి ఆర్థిక భరోసా లభించడం లేదన్నారు. జర్నలిస్టు సంక్షేమాన్ని రాష్ట్ర ప్రభుత్వం విస్మరిస్తుందన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చే జర్నలిస్టులమలు దుర్భేది జీవితాలను అనుభవిస్తున్నారని అన్నారు. శ్రీనివాస లాంటి అనేక మంది జర్నలిస్టు కుటుంబాలు వారి అనంతరం ఆర్థిక భరోసా లభించకపోవడంతో పేదరికంలో మగ్గుతున్నాయి అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి జర్నలిస్టు సంక్షేమం కోసం నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే శ్రీనివాస్ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు టివి రాజు, ప్రధాన కార్యదర్శి అంతడుపుల శ్రీనివాస్, టిడబ్ల్యూజే అనుబంధ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు గూడేలి నాగేంద్ర, డివిజన్ కార్యదర్శి కోకిల చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి కొల్లూరి ప్రేమ్ చ%శీ%ద్, ఉపాధ్యక్షులు ఏకు రవికుమార్, సహాయ కార్యదర్శి దొమ్మటి అంబేద్కర్,బొల్లెపెల్లి రాజు ,చుక్క సతీష్ ,ఐలి విజయ్,సిలివేరు రాజు,సిలువేరు మనోహర్, కోడెపాక దేవెందర్,ఓదెల శివకుమార్,జి.రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గెలిచింది అనే కంటే బి ఆర్ ఎస్ ఓడింది అని చెప్పవచ్చు ! కప్పాటి పాండురంగారెడ్డి



**అక్షర విజేతషాద్నగర్ :** ప్రభుత్వం పై ఎంతో కొంత వ్యవతిరేఖత ఉన్నది అనే ఈ పరిస్థితుల్లో బి ఆర్ ఎస్ తన సొంత స్థానాన్ని నిలబెట్టుకోలేక భారీ ఓటమిని మూటగట్టుకుంది ! తెలంగాణ జాగృతి అధ్యక్షులు కల్వకుంట్ల కవిత సస్పెన్షన్ కు బి ఆర్ ఎస్ మూల్యం చెల్లించుకున్నది ! కనుక అందులో ఉన్న నాయకులు ఒక్క సారి అలోచన చేయాలి ఇప్పటికే జాగృతి జనం బాట తో జిల్లాలను చుట్టి వస్తున్నరు ! మేధావులతో సమాలోచనలు చేస్తున్నరు ! ప్రజలతో మమేకం అవుతున్నరు ! సమస్యలను తెలుసుకుంటున్నరు ! ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్నరు ! అసలైన ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్నరు ! ప్రతిపక్షం అంటే ప్రభుత్వం పై వ్యతిరేకత పెరుగుతుంది అనుకుంటూ కూర్చోవడం కాదు ! నిరంతరం ప్రజల్లో ఉండాలి ! కేసీఆర్ ఎట్లాగూ బయటకు రాడు ! కెటిఆర్ ఎలాగూ జనం లో తిరగడు ! అయినా ఇంకా ఆ పార్టీ లో ఉండడం దేనికి ? రండి ! బయటకు రండి ! కారు లో నుండి దిగండి ! సింహం తో కలసి నడవండి ! జై తెలంగాణ !!

# ప్రజా పాలనపై ప్రజల్లో మరింత నమ్మకం పెరిగింది

## పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి



**అక్షర విజేత, చేవెళ్ల :** చేవెళ్ల పట్టణ పరిధిలో శుక్రవారం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయఢంకా మోగించడంతో చేవెళ మున్సిపల్ కేంద్రంలో సహకార సంఘం చైర్మన్లు, మున్సిపల్ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. టపకాయకులు పేల్చి అనందంతో స్వీట్లు తినిపించుకున్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో నవీన్ యాదవ్ ఘనవిజయాన్ని తన ఖాతాలో వేసుకున్నారు. 98,988 ఓట్లు ఆయన సాధించారు. 24,711 ఓట్ల మెజార్టీతో సాధించడం కాంగ్రెస్ పార్టీకి గొప్ప విజయమని వారు తెలిపారు. ప్రజా పాలనపై ప్రజల్లో మరింత నమ్మకం పెరిగిందన్నారు.

# ఖేల్ ఖతం దుకాణం బంద్!

## అభివృద్ధి, సంక్షేమాలకు ఆశీర్వచనం

## జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా నవీన్ యాదవ్ అద్భుత విజయం.

## ఫలించిన సీఎం రేవంత్ రెడ్డి వ్యూహం



**అక్షర విజేత షాద్నగర్ :** ఎమ్మెల్యే శంకరన్న, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కృషి జూబ్లీహిల్స్ గెలుపుతో భారత రాష్ట్ర సమితి ఖేల్ ఖతం దుకాణం బంద్ అని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలం మాజీ జెడ్పిటిసి కాంగ్రెస్ మహిళా నాయకురాలు తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు పట్ల ఆమె హర్షం ప్రకటించారు. నోరు పారేసుకున్న టిఆర్ఎస్ శ్రేణులు ఇప్పుడు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజలు ముందుగానే కాంగ్రెస్ పార్టీ వైపు శుభ పరిణామ సంకేతాలు పంపించారని అయినా ఇది అర్థం చేసుకోలేని ప్రతిపక్ష నాయకులు నూటికి ఎంత వస్తే అంత మాట్లాడాలని చివరికి అభివృద్ధి సంక్షేమమే గెలిచిందని రేవంత్ రెడ్డి వ్యూహం స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషి కార్యకర్త పట్టుదల కలిసి జూబ్లీహిల్స్ విజయం సాధించిందని ఇది సమిష్టి విజయం అని ఈ విజయంలో పాలుపంచుకున్న ప్రతి కార్యకర్తకు ప్రభుత్వానికి అందరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# జూబ్లీహిల్స్ గడ్డపై కదం తొక్కిన కాంగ్రెస్




**అక్షర విజేత పెబ్బేరు :** పెబ్బేరులో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్.గెలుపు సందర్భంగా బ్రహ్మాండంగా బానసంచ కాల్చి సంబరాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకలు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి కొంతం దయాకర్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు షకిల్ భారీగా కాంగ్రెస్ కార్యకర్తలు మాజీ ఎంపిటిసిలు జడ్పిటిసిలు వార్డ్ నెంబర్లు కౌన్సిలర్లు పాల్గొన్నారు

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు

## బాణాసంచ పేల్చి సంబరాలు చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు




**అక్షర విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో గెలుపొందడంతో గణపురం చౌరస్తా కూడలి వద్ద మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్ ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి, సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రేపాక రాజేందర్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక విజయం ప్రజలలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలిపించారని ఈ గెలుపు జూబ్లీహిల్స్ ప్రజలకు అంకితం చేస్తున్నామని రానున్న రోజుల్లో స్థానిక ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, జడ్పిటిసిలు ,ఎంపీటీసీలు ఎక్కువ సీట్లు గెలుపొందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ గణపురం మండల నాయకులు, మాజీ సర్పంచులు, జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొని సంబరాలు జరుపుకున్నారు.

# జిల్లా స్థాయి ఖో ఖో పోటీలకు అర్హత సాధించిన భీమవరం విద్యార్థులు




**అక్షర విజేత ఎర్రుపాలెం:** ఎర్రుపాలెం మండల పరిధిలోని భీమవరం విద్యార్థులు జిల్లా స్థాయి అండర్ 17 ఖో ఖోపోటీలకు ముగ్గురు విద్యార్థులు అర్హత సాధించారు. గత అక్టోబర్15 మరియు 16 తేదీల్లో మండల స్థాయి పోటీలలో తమ అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందున వారిని జిల్లా స్థాయికి ఎంపిక చేసినట్లు వ్యాయామ ఉపాధ్యాయులు సాంబశివరెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలోతెలిపారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు ఉపేంద్ర మాట్లాడుతూ తమ స్కూల్ విద్యార్థులైన శీలం అభిలాష రెడ్డి, అనుమోలు జస్వంత్, పమ్మి , హేమంత్ రామ్ చరణ్ నవంబర్ 15వ తేదీన ఖమ్మం జిల్లా పెనుబల్లిలో జరిగే జిల్లా స్థాయి సీనియర్ విభాగం ఖో ఖో పోటీలకు అర్హత సాధించినందుకు హర్షం వ్యక్తం చేశారు. జిల్లా స్థాయిలో కూడా మంచి పోరాట స్ఫూర్తితో నైపుణ్యాన్ని ప్రదర్శించి స్కూలుకు మండలానికి పేరు ప్రఖ్యాతులు తీసుకొస్తారని ఆశభావం వ్యక్తం చేశారు. విద్యార్థులు ఆటపాటలలో నైపుణ్యాన్ని ప్రదర్శించటం వలన పరిపూర్ణమైన ఆరోగ్యం,విజ్ఞానం సిద్ధిస్తుందన్నారు. జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల సిబ్బంది, మరియు గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందించారు

# నవీన్ యాదవ్ గణవిజయం సాధించడం పట్ల కోడూరి రమేష్ వర్షం



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థిపైన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గణవిజయం సాధించడం పట్ల ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్ వర్షం వ్యక్తం చేశారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలో కూడా కాంగ్రెస్ పార్టీ జెండా గ్రామ గ్రామాన ఎగరడం పక్క సామజిక న్యాయం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అని మరో మారు జూబ్లీహిల్స్ ఉపఎన్నికలు నిరూపించాయి. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి అన్ని వర్గాలకు న్యాయం చేసేలా ఏబిసీడి వర్గీకరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్, మంత్రి మండలి విస్తరణలో అన్ని కులాలకు ప్రాతినిధ్యం వహించేలా విప్లవత్మకమైన నిర్ణయాలు తీసుకుంటు వస్తుంది. బీసీలకు రాజకీయాలలో 42శాతం రిజర్వేషన్ కల్పించాలని నిర్ణయం చేస్తే ఈ రాష్ట్రములో ఉన్నట్టు వంటి బీసీలకు వ్యతిరేక బిఆర్ఎస్, బీజేపీ పార్టీలు కేసులు వేసి అడ్డుకునట్టు వంటి పరిస్థితి ఈ రాష్ట్రము వుంది. అందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిసి బిడ్డ ఐన నవీన్ యాదవ్ ని బరిలో దింపి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం బిసిల పక్షపాతి అని నిరూపించుకోవడం జరిగింది. అందుకే బిసి వ్యతిరేక శక్తులు బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు వ్యతిరేకంగా జూబ్లీహిల్స్ ప్రజలు ఈ ఉప ఎన్నికలో నవీన్ యాదవ్ కి పట్టం కట్టారు. ఇకనైనా కాంగ్రెస్ వ్యతిరేకులు బుద్ధి తెచ్చుకోవాలి. లేకపోతే తెలంగాణ రాష్ట్రములో బిసిలు అందరు కలిసి మీకు భవిష్యత్తు లేకుండా చేస్తారు అని హెచ్చరించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా విజయ డాంకా మొగిస్తుంది. భవిస్తూ ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో అధిక మెజారిటీతో విజయం సాధించిన నవీన్ యాదవ్ కి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఓట్లు వేసి గెలిపించిన జూబ్లీహిల్స్ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

# బేతెస్థ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం







చార్లెట్ అనాధ ఆశ్రమంలో కేక్ కటింగ్,ప్యాడ్స్, కంపాక్స్ లు పంపిణి

నేటి బాలలే రేపటి పౌరులు

చార్లెట్ చారిటబుల్ ఫౌండేషన్ నిర్వాహకులు జాటోత్ డేవిడ్ రాజు రంగమ్మ లకు ఘన సన్మానం

దుర్గం కరుణ  దుర్గం ప్రభాకర్

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** రామకోటి తండా, 4వ వార్డు సూర్యాపేట పట్టణ కేంద్రంలోని చార్లెట్ అనాధ ఆశ్రమం నందు బాలల దినోత్సవం సందర్భంగా బేతెస్థ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, పిల్లలకు స్విట్స్ పంచ్చిపెట్టి శుభాకాంక్షలు తెలియజేశారు, అనంతరం శ్రీమతి దుర్గం కరుణశ్రీ ఆశ్రమం పిల్లలకు ప్యాడ్స్, కంపాక్స్ బాక్స్ లు పంపిణి చేసి, వారు మాట్లాడుతూ భారతదేశ మొట్ట మొదటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినోత్సవం సందర్భంగా బాలల దినోత్సవం ప్రతి సంవత్సరం నవంబర్ 14 న జరుపుకుంటారనీ, పిల్లల హక్కులు, విద్య మరియు వారి సంక్షేమంపై అవగాహన పెంచడమే దీని ముఖ్య ఉద్దేశ్యం,జవహర్‌లాల్ నెహ్రూ 1889 నవంబర్ 14న జన్మించిన నెహ్రూ స్వతంత్ర భారతదేశానికి తొలి ప్రధాని అనీ, పిల్లలంటే ఆయనకు చాలా ఇష్టం అనీ, దేశ భవిష్యత్తుగా పిల్లలను భావించేవారనీ "నేటి బాలలే రేపటి పౌరులుగా"వారు అభివర్ణించేవారననీ అందువల్ల ఆయనను ముద్దుగా "చాచా నెహ్రూ" అని కూడా పిలిచేవారనీ అన్నారు. ఈ సందర్భంగా బేతెస్థ ఫౌండేషన్ వ్యవస్థాపకులు దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ పిల్లలు మీరు బాగా చదువుకొని గొప్పవారు కావాలని అన్నారు. అనంతరం ఇంత మంది పిల్లలను చేరదీసి పోషిస్తూ, ఇప్పటికే 120 మంది పిల్లలకు పైగా ఇక్కడ చదివించి, కొంతమంది నిరుపేద పిల్లలకు వివాహాలు జరిపించి, వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణి చేసి ఇంకా ఎన్నో చారిటి కార్యక్రమాలు నిస్వార్థంగా ప్రజలకు అందిస్తూ సేవా చేస్తున్నా చార్లెట్ ఆశ్రమం నిర్వాహకులు జాటోత్ డేవిడ్ రాజు - రంగమ్మ లను శాలువా, మెమంటోతో ఫౌండేషన్ తరుపున ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమం లో యడవెల్లి చిన్న వెంకటేశ్వర్లు, టాటా లైఫ్ మరియు స్టార్ హెల్త్ మ్యానేజర్ బచ్చులకూరి విక్రమ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, షబ్బీర్ అలీ







పాలిటెక్నిక్ కళాశాలలో నూతన హాస్టల్ భవనాలకు ప్రారంభోత్సవాలు

పాల్గొన్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, కలెక్టర్

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దేలా నాణ్యమైన విద్యను బోధించాలని రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ మైనారిటీ సంక్షేమ శాఖల సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ సూచించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నూతనంగా నిర్మించిన హాస్టల్ భవనాలను శుక్రవారం ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు డాక్టర్ భూపతి రెడ్డి, ధన్పాల్ సూర్యనారాయణ, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డిలతో కలిసి ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, షబ్బీర్ అలీ లాంఛనంగా ప్రారంభోత్సవాలు చేశారు. వసతి గృహ నిర్మాణాల కోసం పూర్వ విద్యార్థి ప్రతాప్ రెడ్డి రూ. 1.06 కోట్ల విరాళం అందించగా, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద భారత్ హెవీ ఎలక్ట్రికల్ లిమిటెడ్ రూ. 2.86 కోట్ల నిధులను విరాళంగా అందజేసింది. ఈ నిధుల తోడ్పాటుతో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో బాల, బాలికలు, ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల కోసం వేర్వేరుగా నిర్మించిన నూతన వసతి గృహాలను ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి సహచర ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా పి.సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో గత పదేళ్లలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన సాంకేతిక విద్యను బలోపేతం చేయాలనే కృత నిశ్చయంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విస్తృత చర్యలు చేపడుతున్నారని అన్నారు. ఆధునిక సాంకేతిక విద్యను అభివృద్ధి చేయడం ద్వారా యువతకు విరివిగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్నదే ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పాలిటెక్నిక్ కళాశాలల్లో మెరుగైన సాంకేతిక విద్యను బోధిస్తూ, విద్యార్థిని, విద్యార్థులకు ఉజ్వల భవితవ్యానికి బాటలు వేయాలని అధ్యాపకులకు సూచించారు. ఈ మేరకు అవసరమైన అన్ని మౌలిక, వసతి సదుపాయాలను కల్పించేందుకు తమవంతు కృషి చేస్తామని అన్నారు. దేశ భవిష్యత్తుకు పునాదిగా నిలువాల్సిన విద్యార్థులు సైతం క్రమశిక్షణతో మెలుగుతూ సాంకేతిక విద్యతో కూడిన అంశాలను చక్కగా ఆకళింపు చేసుకోవాలని, ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖల సలహాదారు మొహమ్మద్ షబ్బీర్ అలీ మాట్లాడుతూ నేటి సామాజిక అవసరాలకు అనుగుణంగా ఆధునిక సాంకేతిక విద్యతో కూడిన కోర్సులను విద్యార్థులకు అందుబాటులోకి తేవాలనే ఉద్దేశ్యంతో రాష్ట్రంలో నూతనంగా , అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసిందన్నారు. నిర్దేశిత కోర్సులలో శిక్షణ పూర్తి చేసుకున్న యువతకు సత్వరమే ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లభించేలా చర్యలు తీసుకుందని, టాటా కంపెనీతో ఒప్పందం సైతం కుదుర్చుకుందని తెలిపారు. ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ భారతదేశ ప్రగతికి ప్రణాళికాబద్ధంగా కృషి చేసిన దార్శనికుడు, దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి రోజున పాలిటెక్నిక్ కళాశాలలో హాస్టళ్లను ప్రారంభించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఆర్థికపరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ,రాష్ట్ర ప్రభుత్వం



విద్య,వైద్య రంగానికి ఎనలేని ప్రాధాన్యతస్తూ పెద్ద ఎత్తున నిధులను మంజూరు చేస్తోందన్నారు. ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా నిజామాబాద్ జిల్లాను ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చిదిద్దేందుకు సమిష్టిగా కృషి చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే ఇంజినీరింగ్ కాలేజీని మంజూరు చేయించామని గుర్తు చేశారు. దీంతో పాటు డిచ్పల్లి తెలంగాణ విశ్వ విద్యాలయంలో అగ్రికల్చర్ యూనివర్సిటీని కూడా నెలకొల్పేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. కాగా వసతి గృహాల నిర్మాణాల కోసం విరాళం అందించిన పూర్వ విద్యార్థి ప్రతాప్ రెడ్డిని, భారత్ హెవీ ఎలక్ట్రికల్ లిమిటెడ్ సహాయ జనరల్ మేనేజర్ సెల్వంలను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్,రాష్ట్ర సహకార సంఘాల యూనియన్ లిమిటెడ్ ఛైర్మన్ మానాల మోహన్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి,డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ భారతి తదితరులు పాల్గొన్నారు.

# 18న నాయి బ్రాహ్మణుల వనమహోత్సవం

నాయి బ్రాహ్మణ కుల బంధువులారా.. వేలాదిగా తరలిరండి

నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక ఖమ్మం నగర అధ్యక్షులు యలమందల జగదీష్ నాయి

ఆత్మీయత, అనురాగాలకు వేదికగా నాయి బ్రాహ్మణల కార్తీకమాస వనసమారాధన

ఆధ్యాత్మిక, ఆహ్లాదం, ఐక్యమత్యమే లక్ష్యంగా కుటుంబ సమేతంగా తరలిరావాలి

ఉద్యోగ సంఘ నాయకులు దేవరకొండ సైదులు.





**అక్షర విజేత ఖమ్మం:**-ఆత్మీయత, అనురాగాలకు వేదికగా ఈనెల 18న మంగళవారం ఖమ్మం నగరం గొల్లగూడెం రోడ్డులో గల చెరుకూరి వారి మామిడితోటలో నాయి బ్రాహ్మణుల కార్తీకమాస వనసమారాధన కార్యక్రమాన్ని ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయి బ్రాహ్మణులు కుటుంబ సమేతంగా తరలివచ్చి విజయవంతం చేయాలని నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక ఖమ్మం నగర అధ్యక్షులు యలమందల జగదీష్ నాయి, ఉద్యోగ సంఘ నాయకులు దేవరకొండ సైదులు నాయి, మాజి మార్కెట్ వైస్ చైర్మన్ కొలిపాక బాబురావు పిలుపునిచ్చారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... ఆధ్యాత్మికత, ఆహ్లాదం, ఐక్యమత్యమే లక్ష్యంగా నవంబర్ 18న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నాయి బ్రాహ్మణులందరూ ఒక కుటుంబంగా ఒక దగ్గరకు రావడం గొప్ప ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలి అన్నారు. ఇది భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ సంవత్సరం మొదలుకొని ప్రతి సంవత్సరం జరిగే వనమహోత్సవాలు నాయి బ్రాహ్మణుల అభివృద్ధికి వేదిక అవ్వాలని పిలుపునిచ్చారు. ఈ వనమహోత్సవంలో పిల్లలు, మహిళలు, యువత పాటలు, ఆటలు, కేరింతలతో మంగళవారం సరదాగా గడిచిపోయి వచ్చే ఐదు వేల మంది నాయి బ్రాహ్మణులకు శాశ్వతంగా గుర్తుండాలన్నారు. నాయి బ్రాహ్మణులు ప్రతి ఒక్కరూ ఇది నా కుటుంబ వనమహోత్సవం అనుకొని ప్రతి ఒక్కరిని తరలించేందుకు, మన బలం, మన ఐక్యతను చాటి చెప్పాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఉద్యోగ సంఘ నాయకులు జిడుగు వెంకటరామకృష్ణ, జిల్లా నాయకులు నంద్యాల నరసింహారావు, రావులపాటి శ్రీనివాస్, సంఘం గౌరవ సలహాదారులు సూత్రాల శ్రీనివాసరావు నాయి, దోమకొండ నాగేశ్వరరావు నాయి, వర్కింగ్ ప్రెసిడెంట్ లు తుపాకుల కృష్ణ నాయి, శ్రీరాముల సైదులు నాయి, శ్రీపతి రామనాథం నాయి, కొలిపాక రాఘవేంద్రరావు నాయి, సహాయ కార్యదర్శి సురభి సందీప్ నాయి, కోశాధికారి అద్దంకి పాపారావు నాయి, ప్రచార కార్యదర్శి చిట్యాల సైదాబాబు నాయి, స్టీరింగ్ కమిటీ సభ్యులు గరిడేపల్లి నవీన్ నాయి, సభ్యులు మాదారపు భిక్షం నాయి తదితరులు పాల్గొన్నారు.

# హలో బీసీ చలో కామారెడ్డి బీసీ ఆక్రోశ సభ కరపత్ర ఆవిష్కరణ



**అక్షర విజేత గజ్వేల్ :** 42% బీసీ రిజర్వేషన్ల సాధన సమితి బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీల ఆధ్వర్యంలో నేడు15న కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగే బీసీ ఆక్రోశ సభ కరపత్ర ఆవిష్కరణ గజ్వేల్ పట్టణ కేంద్రం లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర నాయకులు కర్రోల్ల రవిబాబు, బీసీ సంఘాల నాయకులు కానుగుల రమనకర్ శాలివాహన,కెతోజి వినోద్ చారి, పెంటకాడి సుధాకర్ రజక, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పొన్నాల కుమార్,దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కార్యదర్శి చిప్పల యాదగిరి మాల మహానాడు రాష్ట్ర యువజన కార్యదర్శి నీరుడి స్వామి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఈశ్వరయ్య మాజీ ఐఏఎస్ చిరంజీవులు కన్వీనర్ డా. విశారదన్ మహారాజ్, బీసీ ఫ్రంట్ నాయకులు బాలరాజు గౌడ్ నాయకత్వములో నడుస్తున్న బీసీ రిజర్వేషన్ల సాధన సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న పోరాటానికి అందరూ కలిసి రావాలని అని 42 శాతం బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని పార్లమెంటులో ఆమోదించి భారత రాజ్యాంగంలో తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చే ప్రక్రియలో నిజాయితీ లేకుండా తప్పుడు జీవో ల ద్వారా బీసీ ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిరసనగా బీసీ రిజర్వేషన్ల బిల్లును భారత రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో పెట్టం అని నిర్లక్ష్యంగా ప్రకటించిన కేంద్ర బిజెపి ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈ రెండు పార్టీల మాయా క్రీడలను చూస్తూ మౌనంగా ఉండి బీసీలను నిర్లక్ష్యం చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా నవంబర్ 15వ తేదీన కామారెడ్డి జిల్లా కేంద్రంలో రెండున్నర కోట్ల మంది బీసీ ప్రజల ఆక్రోష సభని నిర్వహించడం జరుగుతున్నది.అనంతరం ఈ దేశంలో అత్యధిక జనాభా కలిగిన బీసీల సమస్య ఈ దేశ ప్రధాన సమస్య అనే నిజం తెలిసి కూడా అగ్ర కుల పాలక వర్గాలు ఆ విషయాన్ని పట్టించుకోకుండా బీసీలను నిరంతరం మభ్యపెడుతూ మాయ చేస్తూ తమ ఓట్ల రాజకీయ పబ్బం గడుపుకుంటున్నాయి. ఈ ఆక్రోశ సభ కి జిల్లా వ్యాప్తంగా ఉన్న బీసీ కుల సంఘాల నాయకులు మేధావులు విద్యావంతులు అధిక సంఖ్యలో తరలి వచ్చి సభని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల ఐకాస జిల్లా అధ్యక్షుడు గద్దం వెంకటేష్, డీఎస్ యు నాయకులు కసార్ల యాదగిరి, కోట మహేందర్,బండి నరేష్, పరశు రాములు,నర్సింలు, నర్సింగరావు, కొప్పు రవి,తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మధుమేహ నిర్ధారణ శిబిరం





**అక్షర విజేత గజ్వేల్ :** ప్రపంచ మధుమేహ దినం సందర్భంగా భారతీయ వైద్య సంఘం ఐఎంఏ గజ్వేల్ శాఖ ఆధ్వర్యంలో గజ్వేల్ మండలం, దాచారం గ్రామంలో ఉచిత మధుమేహ నిర్ధారణ శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఐ.ఎమ్.ఎ.గజ్వేల్ శాఖ అధ్యక్షులు డాక్టర్.పద్మజ్యోతి మాట్లాడుతూ మధుమేహం రెండు రకాలు ఉంటాయి, పెద్దవారికి వచ్చేదాన్ని టైప్ 2 డయాబెటిస్ అని, చిన్న పిల్లల్లో వచ్చేదాన్ని జువెనైల్ లేదా టైప్ 1డయాబెటిస్ అంటారని, డయాబెటిస్ ను నియంత్రణలో ఉంచుకోవాలి లేనిచో శరీరం లో అనేక దుష్పరిణామాలు కంప్లికేషన్స్ సంభవించి ఆరోగ్యం పాడైపోతుందని తెలిపారు. ఐ.ఎమ్.ఎ. సెంట్రల్ కౌన్సిల్ సభ్యుడు డాక్టర్.నరేశ్ బాబు మాట్లాడుతూ క్రమబద్ధమైన దినచర్య ఆరోగ్య కరమైన ఆహార నియమాలు పాటించడం ద్వారా మధుమేహ వ్యాధిని నియంత్రణలో ఉంచుకోవచ్చని తెలిపారు. కోకకోల,థమ్సప్ లాంటి శీతల పానీయాలు బేకరి జంకు లాంటి ఆహార పదార్థాలు వాడకూడదని తెలిపారు. ఐ.ఎమ్.ఎ. అకాడమీ ఆఫ్ మెడికల్ స్పెషాలిటీస్ కోశాధికారి డాక్టర్. పెంటాచారి మాట్లాడుతూ నియమబద్ధంగా రోగనిర్ధారణ పరీక్షలు చేయించుకొని ఔషధాలు సక్రమంగా వాడాలని ప్రతి దినము వ్యాయామం యోగా ప్రాణాపాయం చేయడం వల్ల డయాబెటిస్ నియంత్రణలో ఉంటుందని తెలిపారు. ఈ శిబిరంలో 148 మందికి వైద్య పరీక్షలు 94 మందికి మధుమేహ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరిగింది. వారిలో 26 మందికి కొత్తగా డయాబెటిస్ కనుగొనడం జరిగింది.రోగులకు ఉచితంగా ఔషధాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐ.ఎమ్.ఎ.గజ్వేల్ శాఖ ఉపాధ్యక్షులు డాక్టర్ శైలజ, కార్యదర్శి డాక్టర్.మంజుల, కోశాధికారి డాక్టర్.స్రవంతి, డాక్టర్.లింగం,డాక్టర్.మహిపాల్.డాక్టర్ సురేశ్, డాక్టర్.సాయినాథ్ రెడ్డి, డాక్టర్ శ్రీనివాస్ డాక్టర్ అశ్విన్,డాక్టర్.ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# బొబ్బిలి ప్రవీణ్ ఔదార్యం..!

పేద విద్యార్థుల ఫీజులు చెల్లింపు.



**అక్షర విజేత షాద్నగర్ :** షాద్ నగర్ సీనియర్ జర్నలిస్టు, కోకో ప్లామ్ రిసార్ట్ అధినేత బొబ్బిలి ప్రవీణ్ కుమార్ ఎంతో ఓదార్యంతో పేద విద్యార్థులకు ప్రైవేట్ స్కూళ్ల ఫీజులు చెల్లించారు. శుక్రవారం ఫరూక్ నగర్ మండల విద్యాశాఖ అధికారి మనోహర్ చేతుల మీదుగా 74 వేల రూపాయలను బ్రిలియంట్ పాఠశాల యజమాని ప్రభాకర్ రెడ్డికి అందజేశారు. బ్రిలియంట్ పాఠశాలలు ప్రైవేట్ విద్యను అభ్యసిస్తున్న ముగ్గురు పేద విద్యార్థుల ఫీజులను బొబ్బిలి ప్రవీణ్ చెల్లించారు. పేద విద్యార్థుల అవసరాల దృష్టిలో పెట్టుకొని తన వంతు సహకారంగా ఎంతో సహృదయంతో ఫీజులు చెల్లించిన బొబ్బిలి ప్రవీణ్ ను ఎంఈఓ మనోహర్ అదే విధంగా బ్రిలియంట్ పాఠశాల యజమాని ప్రభాకర్ రెడ్డిలు అభినందించారు. మానవసేవి మాధవసేవగా భావించి బొబ్బిలి ప్రవీణ్ ఎన్నోసేవ సామాజిక కార్యక్రమాలు చేపడుతుండడం అభినందినీయమని వారు కొనియాడారు..

# అభివృద్ధి, సంక్షేమ ఫలాల ఫలితమే జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం

పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** కాంగ్రెస్ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ ఫలాల ఫలితమే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించారని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. శుక్రవారం నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గ%-%హంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ లో మూసీ సుందరీకరణ, ఐటి అభివృద్ధి, మెట్రో రైలుమార్గం పనులపై ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. జీహెచ్ ఎంసీ ఎన్నికల్లోనూ జూబ్లీహిల్స్ ఫలితాలు నాంది పలుకుతాయన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని, వచ్చే ఎన్నికల్లో వందకు పైగా సీట్లు గెలుస్తామనే ధీమాను జూబ్లీహిల్స్ ఎన్నికల ద్వారా తెలిపారన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలు ఉప ఎన్నికల గెలుపులో తీవ్రంగా కృషి చేశారన్నారు. ఈ గెలుపు కాంగ్రెస్ పార్టీకి ప్రతి కార్యకర్తదన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నామన్నారు. అందుకే బీసీ బిడ్డ నవీన్ యాదవ్ కు ప్రజలు కట్టం కట్టారన్నారు. ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధి పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని అందుకే భారీ మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించారన్నారు. రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు ఖర్గె ఆశయాలను సాధిస్తూ రాష్ట్రంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతామన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి భవిష్యత్తు లేదన్నారు. సిట్టింగ్ సీటు కోల్పోయారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినట్లు బీఆర్ఎస్ కు గతం తప్ప భవిష్యత్తు లేదన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, షబ్బీర్ ఆలీ, ఎమ్మెల్యే భూపతిరెడ్డి తదితరులున్నారు.

# కాంగ్రెస్ విజయం మండలంలో హస్తం నేతల సంబరాలు



**అక్షర విజేత గజ్వేల్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించడంతో జగదేవపూర్ మండలం కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ గెలుపు ప్రజా పాలన ప్రభుత్వంపై ప్రజలు ఉంచిన నమ్మకానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజల కోసం ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పథకాలు ఈ విజయానికి కారణమని పేర్కొన్నారు.రైతులకు అండగా ఉచిత విద్యుత్ పేదలకు సన్నబియ్యం రేషన్ కార్డులు సున్నా వడ్డీ రుణాలు ఉద్యోగాలు రుణమాఫీ రైతు భరోసా ఇలా అనేక పథకాల ద్వారా గ్రామీణ ప్రజలకు సహాయాన్ని అందిస్తున్నాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ కరుణాకర్, ఇల్లపల్లి మాజీ ఎంపిటిసి మహేందర్ రెడ్డి,నాయకులు మల్లేశం గాల్ రెడ్డి,దయాకర్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, శ్రీను, అజిస్,సుధాకర్, మునీర్,వెంకటేష్,చిరంజీవి,వెంకట్, జహంగీర్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సాధన సంస్థ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ ఉత్సవాలు



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** అంతర్జాతీయ బాలోత్సవాల సందర్భంగా సాధన సంస్థ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం నగరంలోని గ్రేసీ పాఠశాలల్లో సక్సెస్ టు జస్టిస్ ప్రాజెక్టులో భాగంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సాధన సంస్థ నగర కోఆర్డినేటర్ మధుసూదన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్యారం బోర్డ్, కబడ్డీ, చెస్, డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల కార్మికులు లేని, బాల్యవివాహాలు లేని, బాలల అక్రమ రవాణా లేని నిజామాబాద్ జిల్లాగా రాష్ట్రంగా దేశంగా రూపుదిద్దుదామన్నారు. అనంతరం పిల్లలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, సాధన సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వెంకటేష్ జన్మదిన వేడుకలు



**అక్షర విజేత గజ్వేల్ :** దళిత సంఘల ఐ.కా.స సిద్దిపేట జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకటేష్ జన్మదిన వేడుకల సందర్భంగా గజ్వేల్ అంబేద్కర్ చౌరస్తా వద్ద జరిపోతుల పర్శరాములు, డి.ఎస్.పి అడ్వొకెట్ బాబు, ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర నాయకులు పొన్నాల కుమార్, దళిత ఐ కా స రాష్ట్ర కార్యదర్శి చిప్పల యాదగిరి, బీసీ సంఘం నాయకులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి చాలువతో సన్మానించి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని జీవితంలో ఇంకా ఉన్నంత పదవులు పొందాలని మనస్ఫూర్తిగా భగవంతుని కోరుకున్నట్లు తెలిపారు.

# 17, 18 తేదీల్లో కవిత పర్యటన

జాగృతి జనంబాట పేరుతో ప్రజల వద్దకు.

తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శి నవీన్.జాగృతి జనంబాట పోస్టర్ ఆవిష్కరణ






**అక్షర విజేత ఖమ్మం :** ఈ నెల 17, 18 తేదీల్లో ఖమ్మం జిల్లాలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పర్యటన ఉంటుందని ఆ సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి పేర్కొన్నారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కవిత పర్యటన వివరాలు వెల్లడించారు. ఈ నెల 16న రాత్రికి మధిరకు కవిత చేరుకుంటారని తెలిపారు. 17న మధిరలో జనంబాట ప్రారంభమై సత్తుపల్లి, వైరాలో ముగుస్తుందన్నారు. 18న ఖమ్మం,పాలేరులోఉంటుందన్నారు. ఈ సందర్భంగా ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకుంటారన్నారు. 18న ఖమ్మంలో మేధావులతో, తెలంగాణ ఉద్యమ కారులతో కవిత సమావేశమవుతారని తెలిపారు. అనంతరం కళాకారులతోనూ మమేకమవుతారన్నారు. అదే సందర్భగా తన దృష్టికి వచ్చిన పలు సమస్యలను ప్రెస్‌కాన్ఫరెన్స్‌లో వివరిస్తారన్నారు. కవిత పర్యటనను విజయవంతం చేయాలని జిల్లాలోని తెలంగాణ విద్యావంతులు, ఉద్యమకారులు, మహిళలను కోరుతున్నామన్నారు. అనంతరం జనంబాట పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ మీడియా సమావేశంలో తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షురాలు గట్టు కరుణ, ఐటి విభాగం కార్యదర్శి శశిధర్ రాష్ట్ర కార్యదర్శి కిషన్ నాయక్, అనితా చౌదరి, మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి మాధవి తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన శెట్టి దంపతులు



**అక్షర విజేత ఖమ్మం:-** రాపర్తి నగర్ వాస్తవ్యులు ఏటుకూరి కోటేశ్వరరావు-ప్రభావతి దంపతుల కుమారుడు రాజేంద్ర ప్రసాద్- కావ్య చరతల వివాహం స్థానిక వాసిరెడ్డి కళ్యాణ మండపం నందు జరిగింది.. ఈ వివాహ కార్యక్రమానికి హాజరయ్యి నూతన దంపతులను ఆశీర్వదించిన కాంగ్రెస్ జిల్లా నాయకులు శెట్టి రంగారావు దంపతులు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక విజయోత్సవ సంబరాలు

ఘనంగా నిర్వహించిన ఏదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు.








**అక్షర విజేత ఖమ్మం :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీ తో గెలుపుని ఖమ్మం జిల్లా ఏదులాపురం కాంగ్రెస్ నాయకులు టపాసులు కాల్చి, మిఠాయిలు పంచి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు, ఏదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు మరియు అభిమానులు అధిక సంఖ్య లో పాల్గొని నవీన్ యాదవ్ కి శుభాకాంక్షలు తెలియజేసారు.

## నగరంలో బీజేపీ విజయోత్సవ సంబరాలు





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** బీహార్ రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ఘనవిజయం సాధించిన నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు దినేష్ కులచారి అధ్యక్షతన విజయోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ హాజరై కార్యకర్తలను ఉత్సాహపరిచారు. జిల్లా పార్టీ కార్యాలయం నుండి ప్రారంభమైన పాదయాత్ర ప్రధాన రహదారి మీదుగా సాగి అనంతరం నిఖిల్ సాయి చౌరస్తా వద్ద ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ ఈ సంబరం కేవలం బీహార్ రాష్ట్ర విజయానికి మాత్రమే కాదు దేశాన్ని అభివృద్ధి దిశగా తీసుకువెళ్తున్న శక్తుల విజయానికి సూచిక అని అన్నారు. బీహార్ ప్రజలు ఇచ్చిన తీర్పు చాలా స్పష్టమైన సందేశం చెబుతోందన్నారు. ఈ తీర్పు దేశ ప్రజల మనసులో ఎన్డిఏ, ప్రభుత్వంపై ఉన్న విశ్వాసానికి ప్రతిబింబం అని తెలిపారు. బీజేపీ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందన్నారు. ఈ కార్యక్రమం లో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోల్ల లక్ష్మీనారాయణ, బిజెపి నాయకులు న్యాలం రాజు, తాజా మాజీ కార్పొరేటర్ మాస్టర్ శంకర్,ఎర్రం సుధీర్, మండల అధ్యక్షులు ఆనంద్ రావు, తారక వేణు, బిజెపి నాయకులు ఇల్లందుల ప్రభాకర్, బీజేపీ జిల్లా మీడియా కన్వీనర్ పుట్ట వీరేందర్, ఇప్పకాయల కిషోర్,మఠం పవన్, భూపతి చిరంజీవి, దీపక్, నరేష్, శిలా శ్రీనివాస్, భూమేష్, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపిన 08 మందికి 71,500 రూపాయల జరిమానా




**అక్షర విజేత గజ్వేల్ :** గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్ క్యాసారం ఎక్స్ రోడ్ తూప్రాన్ రోడ్ ముట్రాజ్ పల్లి రోడ్డు సంగాపూర్ రోడ్ ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా 08 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా శుక్రవారం రోజు గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ స్వాతి గౌడ్ ముందు హాజరుపరచగా విచారణ చేసి 71,500/- రూపాయల జరిమానా విధించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మురళి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడంజరుగుతుందన్నారు.

# వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులకు టీఎన్జీవో సభ్యత్వ నమోదు





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** టీఎన్జీవో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులకు ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్, జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్ సభ్యత్వ నమోదు అందజేశారు. శుక్రవారం టీఎన్జీవో జిల్లా కార్యాలయంలో 2025-26 సంవత్సరానికి గాను వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులకు టీఎన్జీవో సభ్యత్వాన్ని అందజేశారు. అనంతరం సదరు శాఖ సమస్యలపై చర్చించిన ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, జిల్లా సంయుక్త కార్యదర్శి జాఫర్ హుస్సేన్, నిజామాబాద్ అర్బన్ యూనిట్ అధ్యక్షులు జాకీర్ హుస్సేన్, జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి, టీఎన్జీవో సలహాదారులు వనమాల సుధాకర్, తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎడ్విన్ వినయ్ రాజ్, కోశాధికారి సంతోష్ నాయక్, వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులు హాజరయ్యారు.

# డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డికి వివాహ ఆహ్వాన పత్రిక అందజేత



**అక్షర విజేత గజ్వేల్ :** ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డికి వివాహ ఆహ్వాన పత్రిక అందజేసిన అలిరాజపేట గ్రామానికి చెందిన ధ్యాప ప్రేమ్ కుమార్ ముదిరాజ్.ఈ సందర్భంగా వారు వివాహనికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అనిల్ మొగిలి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాల దినోత్సవం



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో బాలల దినోత్సవాన్ని శుక్రవారం ఎంతో ఘనంగా నిర్వహించారు ప్రతి మండలంలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు వివిధ రకాల ఆటల పోటీలు నృత్యాలు చేర్పించారు రెబ్బెన మండలంలోని ఎస్వీ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో పిల్లలు చేసిన నృత్యాలు వివిధ వేషాధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ దీకొండ సంజయ్ కుమార్ ప్రిన్సిపాల్ రవీందర్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులనీ విద్యార్థులను చిన్నపన్నుంచే తీర్చి దిద్దిన దిద్దితే వారికి మంచి భవిష్యత్తు ఉంటుందనిఅన్నారు దేశానికి ఎంతో ఉపయోగపడతారని అన్నారు. అదేవిధంగా పిల్లలు ఆటపాటలే కాకుండా విజ్ఞానాన్ని పెంపొందించుకొని తల్లిదండ్రులకు కాకుండా చదివిన పాఠశాల కు మంచి పేరు తేవాలని అన్నారు విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ముక్కునూరులో ఘనంగా బాలాల దినోత్సవం

విద్యార్థులకు స్కూలు బ్యాగులు పంపిణీ.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ముకునూరు గ్రామంలో బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులకు స్కూలు బ్యాగులు పంపిణీ చేశారు. ఎంపీడీవో వెంకటమ్మ, పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ సమస్త వారి విరాళంతో ప్రభుత్వ పాఠశాలను బలోపితం చేయడమును లక్ష్యముతో పాలన దినోత్సవం సందర్భంగా పేద విద్యార్థులు అయినటువంటి ఒకటవ తరగతి నుంచి ఏడవ తరగతి విద్యార్థులందరికీ వారి పుస్తకాల పట్టేంత వీలుగా బ్యాగ్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజా, ఉపాధ్యాయులు హరికృష్ణ, అంగన్వాడీ టీచర్లు గ్రామపంచాయతీ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# తెలంగాణ రాజ్యాధికార పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షుడిగా ప్రవీణ్ కుమార్ నియామకం

మల్లన్న ఆశీర్వాదంతో జిల్లాలో పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని సంకల్పం



**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:** తెలంగాణ రాజ్యాధికార పార్టీ మెదక్ జిల్లాకు ప్రవీణ్ కుమార్ ను జిల్లా అధ్యక్షుడిగా పార్టీ అధినేత తీన్మార్ మల్లన్న నియమించారు. పార్టీ విస్తరణ, గ్రామస్థాయి బలపరిచే కార్యక్రమాలు, కార్యకర్తల ఐక్యతను దృష్టిలో పెట్టుకుని ఈ కీలక బాధ్యతలను అప్పగించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న గారి ఆదేశాల మేరకు, మార్గదర్శకత్వంతోనే నేను జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేస్తాను. నాపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్ష పదవి బాధ్యతను అప్పగించిన మల్లన్న కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని అన్నారు. మెదక్ జిల్లా ప్రజలతో నేరుగా కలుస్తూ, వారి సమస్యలు తెలుసుకుని పార్టీ తరఫున వాటి పరిష్కారం కోసం కృషి చేస్తాను. గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు కార్యకర్తలతో సమన్వయంగా పని చేస్తూ పార్టీ సిద్ధాంతాలను ప్రతి ఇంటికి చేరుస్తాను. త్వరలోనే సభ్యత్వ విస్తరణ కార్యక్రమం, గ్రామ సమావేశాలు, బూత్ స్థాయి బలపరిచి కార్యక్రమాలను చేపడతాం అని తెలిపారు.

# ఏ ఐ టి యు సీ నాలుగవ మండల మహాసభ ను నిర్వహించడం జరిగింది




**అక్షర విజేత, ఆదిలాబాద్ జిల్లా బ్యూరో :** ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలోని ఏఐటీయూసీ,నాలుగవ మండల మాహాసభ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్ విలాస్ పాల్గొన్నారు. అదేవిధంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్, ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి గజంగుల రాజు, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షురాలు ఏ చంద్రకళ, అంగన్వాడి వెల్ఫేర్ కార్మికుల నాయకురాలు జిల్లా ప్రధాన కార్యదర్శి, ఇందులో భాగంగా, మరియు ఏఐటీయూసీ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. నూతన ఏఐటీయూసీ అధ్యక్షులుగా మేడపట్ల వెంకటేష్, అందులో భాగంగా ఏఐటియుసి ఇచ్చోడ మండల ప్రధాన కార్యదర్శి కల్లపల్లి గంగయ్య, ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశానికి కార్మికులు, కర్షకులు, అందరూ అన్ని కార్మిక సంఘాల నాయకులు, రావడం జరిగింది. జిట్టా బాగమ్మ ఉపాధ్యక్షురాలు, కొత్తూరు సంజు ఉపాధ్యక్షురాలు, మచ్చ వెంకటేష్ సలహా సభ్యులు, ఉపాధ్యక్షులు భగత్ అర్జున్, భవనా నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు బోదాసు రవి, బుజ్జి రాజ్ కుమార్ సెక్రెటరీ, ఆటో కార్మికులు, ఇమ్రాన్ ఖాన్ ఉపాధ్యక్షులు, సివిల్ సప్లై కార్మికులు మెడపట్ల రాజేందర్ కోశాధికారీ, సహాయ కార్యదర్శి దుబ్బాక లక్ష్మణ్, దుబ్బాక అశోక్, మిడిపట్ల ప్రసాద్, మల్లయ్య, గస్గంటి మహేష్, ముదుగు శివకుమార్, మచ్చ నరేష్, నెల లక్ష్మణ్ రావు ,లక్ష్మి రైతు కార్మిక సంఘ నాయకులు, వివిధ కార్మిక సంఘాల నాయకులు, పాల్గొనడం జరిగింది. ఏఐటియుసి ఇచ్చోడ మండల సమితి.

# ఘనంగా పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలు







**అక్షర విజేత ఖమ్మం:-** జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నందు భారత స్వాతంత్ర ఉద్యమ నాయకుడు భారత మొట్టమొదటి ప్రధాని పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ 136 వ జయంతి వేడుకలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది ముఖ్యఅతిథిగా గౌరవ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరై నివాళులు అర్పించి అనంతరం జవాహర్‌లాల్ నెహ్రూ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించినారు ఈ సందర్భంగా మాట్లాడుతూ... స్వతంత్ర ఉద్యమ నాయకుడు భారత మొట్టమొదటి ప్రధాని దేశ నిర్మాణంలో అలుపెరగని శ్రామికుడు సంఘసంస్కర్త బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి దేశాన్ని ప్రపంచ పటంలో అగ్రగామిగా నిలిపిన గొప్ప ముందుచూపు ఉన్న నాయకుడు జవహర్లాలని ఆయన సేవలను స్మరించుకుంటూ వారి జన్మదిన వేడుకలను నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో వీరితో పాటు శాసనసభ మాజి సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, నగర కాంగ్రెస్ కమిటి వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి, ఖమ్మం నియోజకవర్గ పి సి సి సభ్యులు, జిల్లా ఓ బి సి సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం,ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్,కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వరరావు, లకావత్ సైదులు నాయక్, కమర్తపు మురళి,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ, నగర ఓ బి సి సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్,అగ్రికల్చర్ మార్కెట్ డైరెక్టర్ బోజెడ్ల సత్యనారాయణ, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, జాకీర్ హుస్సేన్, నూకారపు వేంకటేశ్వరరావు, ఫరీద్ ఖాద్రి,ఆలే సాయికిరణ్, చల్లా ప్రతిభారెడ్డి, జహీర్, యశ్వంత్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## 72వ అఖిల భారత సహకార వారోత్సవాలు



**అక్షర విజేత ఖమ్మం :** ఉమ్మడి ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ప్రధాన కార్యాలయం నందు 72 వ అఖిల భారత సహకార వారోత్సవాలు, బ్యాంకు చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు జెండా ఆవిష్కరణ చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భం గా బ్యాంకు ఉద్యోగులు అందరూ సహకార బలోపేతం కు మరియు బ్యాంకు అభివృద్ధి కి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమం



నందు కాకతీయ సహకార శిక్షణ కేంద్రం.. వరంగల్ వైస్ ప్రిన్సిపాల్ రాజయ్య , ఖమ్మం జిల్లా కేంద్ర సహకార అధికారి గంగాధర్ ,బ్యాంకు సీఈఓ వెంకట ఆదిత్య , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహకార అధికారి శ్రీనివాసరావు మరియు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# స్నేహ సొసైటీలో ఘనంగా బాలల దినోత్సవం

## అలరించిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు






**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో (బాలల దినోత్సవ) చిల్డ్రన్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా సంక్షేమ అధికారిని రసూల్ బి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు దేశ స్వాతంత్ర్య సమరయోధుల రూపాలలో వేషధారణతో విభిన్న పలు సాంస్కృతిక ప్రదర్శనలను తిలకించి సంతోషం వ్యక్తం చేశారు. పండిత్ జవార్ లాల్ నెహ్రూ దేశ ఐక్యత, స్వాతంత్ర్యం కోసం, పిల్లలంటే ఎందుకు అంత మక్కువ అన్న విషయాలను క్లుప్తంగా విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. జైల్లో ఉన్నప్పటికీ గాను తన కూతురు మీద ఉన్న ప్రేమానురాగాలతో, చిన్నారులపై ఉన్న ప్రేమతో పక్షులు పువ్వులు గాలి బుగ్గలు, పిల్లల మీద ఉన్న అమితమైన ప్రేమను దృష్టిలో ఉంచుకొని ది వింగ్స్ ఆఫ్ ఇండియా అనే బుక్కును రచించారని తెలియజేశారు. అలాగే అన్నింటిలో కూడాను ఆడపిల్లలు ఒక ఉన్నత స్థాయిలో ప్రతి విషయంలో ముందంజలో ఉండాలని ఆకాంక్ష ఆయనలో ఉందని తెలిపారు. ప్రభుత్వం తరఫున ప్రభుత్వ శాఖలోని అన్ని విభాగాల్లో సైతం జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళల పట్ల గౌరవమివ్వడం అనే విషయాలపై ఎక్కువగా చెప్పడం జరుగుతుందన్నారు. అలాగే బేటి బచావో బేటి పడావో అనే నినాదంతో ఆడపిల్లల అభ్యున్నతి కోసం ముందుకు వెళ్లడం జరుగుతుందని వారు తెలిపారు. దివ్యాంగ విద్యార్థుల అయినప్పటికీ సకలాంగులకు దీటుగా దేశ స్వాతంత్ర్య సమరయోధుల రూపాలలో ముస్తాబై పాశ్చాత్య పోకడాలకు పోకుండా సినిమా పాటలు లేకుండా కేవలం దేశానికి సంబంధించిన, అన్నదాతలకు సంబంధించిన పాటలతో సాంస్కృతిక కార్యక్రమాలు చేయడం ఎంతో హర్షించదగ్గ విషయమని వారు పేర్కొన్నారు. పిల్లలు దైవంతో సమానమని వారు సంతోషంగా బాల్యాన్ని ఆస్వాదించాలని వారికి ప్రతి ఒక్కరు అండగా ఉండాలని సూచించారు. దివ్యాంగ విద్యార్థులైనప్పటికీ దేశ స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో అందంగా ముస్తాబై బాలల దినోత్సవం రోజు దేశం మీద ప్రేమ దేశ ఐక్యతను మరింత పెంపొందించే విధంగా సాంస్కృతిక ప్రదర్శన ద్వారా చెప్పడం ఎంతో సంతోషంగా ఉందని జిల్లా సంక్షేమాధికారిని రసూల్ బి అభినందించారు. ది వింగ్స్ ఆఫ్ ఇండియా అనే బుక్ ద్వారా జవహర్ లాల్ కి పిల్లల మీద ఉన్న అమితమైన ప్రేమ ఆప్యాయతను తెలియజేశారని వారు పేర్కొన్నారు. దివ్యాంగుల విద్యార్థుల ఉన్నతి కోసం ఇన్ని సంవత్సరాలుగా కృషి చేస్తున్న స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్. సిద్దయ్య, అందుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి, మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, స్నేహ సొసైటీ సిబ్బందిని వారు అభినందించారు. అనంతరం పలు సాంస్కృతిక ప్రదర్శనలు విద్యార్థులు ప్రదర్శించారు. అనంతరం ముఖ్య అతిథులుగా హాజరైన డాక్టర్ మనోజ్ సాయి, గైనకాలజీ వైద్యులు డాక్టర్ ఇందు, దయానంద్, రమణారెడ్డి, జీవన్ రావు, సుధాకర్, ఆయా రంగాల్లో తమ ప్రతిభను కనబరుస్తూ పదిమంది పిల్లలకు ఆదర్శంగా నిలుస్తున్న విద్యార్థిని, విద్యార్థులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. సాంస్కృత ప్రదర్శనలు ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత..





జిల్లా ఎస్పీ నరసింహా ఐపీఎస్

సూర్యాపేట డివిజన్ డిఎస్పి ప్రసన్నకుమార్

పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య




**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** డివిజన్ స్థాయి గ్రామీణ రోడ్డు సేఫ్టీ కమిటీలతో సమావేశం నిర్వహించడం జరిగినది. జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా గుర్తించబడిన 43 రోడ్డు బ్లాగ్ స్పాట్స్ సంబంధించి 43 గ్రామీణ రోడ్డు భద్రత కమిటీలను ఏర్పాటు చేయడం జరిగినది. ఇందులో భాగంగా సూర్యాపేట సబ్ డివిజన్ పరిధిలో గుర్తించిన 18 బ్లాక్ స్పాట్స్ నందు ఒక్కొక్క బ్లాక్ స్పాట్ కు ఒక్కో కమిటీ చొప్పున 18 గ్రామీణ రోడ్డు భద్రత కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని సూర్యాపేట సబ్ డివిజన్ డిఎస్పి ప్రసన్నకుమార్ తెలిపారు. డీఎస్పీ ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో సూర్యాపేట పట్టణంలో తిరుమల గ్రాండ్ రెస్టారెంట్ నందు బాంకెట్ హాల్ నందు రోడ్డు భద్రతా కమిటీలతో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్ ఆదేశాల మేరకు డివిజన్ పరిధిలో 18 రోడ్డు ప్రమాద బ్లాక్ స్పాట్స్ ను గుర్తించి నివారణ చర్యలు చేపట్టడం జరిగినది. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు భద్రత కమిటీలు కృషి చేయాలని అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రణాళిక మేరకు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ రోడ్డు సేఫ్టీ కమిటీల నందు పోలీసు, రిటైర్డ్ టీచర్స్, గ్రామస్థాయి పెద్దలు, వ్యాపార ప్రతినిధులు, మహిళా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, యువజన సంఘాల ప్రతినిధులు ఉంటారని తెలిపారు. ఇదే కార్యక్రమం నందు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సూర్యాపేట డాక్టర్స్ పాల్గొని ప్రమాదం జరిగిన సమయంలో ప్రాణాలు కాపాడడానికి సి.పి.ఆర్ చాలా విలువైనదని, సిపిఆర్ పద్ధతిపై అందరికీ అవగాహన కలిగి ఉండాలని సిపిఆర్ చేసే విధానాన్ని రోడ్డు భద్రతా కమిటీలకు వివరించారు. ఈ కార్యక్రమం నందు సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, సూర్యాపేట రూరల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం, రూరల్ ఎస్ఐ బాలు నాయక్, మద్దిరాల ఎస్ఐ వీరన్న, అర్వపల్లి ఎస్ఐ సైదులు, ఐఎంఏ సూర్యాపేట సూర్యాపేట డాక్టర్లు, రోడ్డు భద్రత కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నవీన్ యాదవ్ గెలుపు కొరకు కృషి చేసిన ప్రతిఒక్కరికి ధన్యవాదములు

## మల్లిబాబు యాదవ్, సింహాద్రి యాదవ్





**అక్షర విజేత ఖమ్మం :** నవీన్ యాదవ్ గెలుపు కోసం ప్రచారం చేసిన వారికి, ఓట్లు వేసి గెలిపించిన ఓటర్లకు అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ ధన్యవాదములు తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉపఎన్నిక లో భారీ మెజారిటీ తో నవీన్ యాదవ్ గెలవడం పట్ల జిల్లా యాదవులు హర్షం ప్రకటించి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ యాదవులకు శాసనసభలో ప్రాతినిధ్యం లేకపోవడం వలన ఇప్పటివరకు యాదవుల సమస్యలు చట్ట సభలో ప్రస్తావనకు రాలేదని, ఇప్పుడు నవీన్ యాదవ్ గెలవడం వలన సమస్యలను పరిష్కరించే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. గత రెండు సంవత్సరాల లో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి, నవీన్ యాదవ్ నవ యువ ఫౌండేషన్ ద్వారా చేసిన సామాజిక సేవా కార్యక్రమాలు, వారి తండ్రిగారైన చిన్న శ్రీశైలం యాదవ్ కు చిరకాలంగా ఉన్న సత్సంబంధాలు నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించడం జరిగిందని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యాదవులు నవీన్ యాదవ్ గెలుపును ఆకాంక్షించారని, అదేవిధంగా ఖమ్మం జిల్లా నుండి అనేకమంది యాదవ సోదరులు హైదరాబాదు వెళ్లి ప్రచారంలో పాల్గొనడం జరిగిందని, వారందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నట్లు తెలిపారు. నవీన్ యాదవ్ గెలుపుతో కాంగ్రెస్ పార్టీపై ఇంకా నమ్మకం ఎక్కువైందని, కొంతమంది కావాలని ప్రభుత్వ వ్యతిరేకత వచ్చిందని దుష్ప్రచారం చేయడం జరిగిందని, ఈ ఓటర్ల తీర్పుతో ఆ నెగిటివ్ వాదనను తోసిపుచ్చినట్లు అయిందని, ఇదే ఉత్సాహంతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో యాదవులు రాజకీయాలు వర్గాలకతీతంగా యాదవులు పోటీ చేసిన చోట గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేతుల నాగేశ్వరరావు బమ్మిడి శ్రీనివాస్, కనక బండి విజయలక్ష్మి సత్తి వెంకన్న, పొదిలి భూపతి, రేఖ మురళి మెరిగల తిరుపతిరావు,జోనేబోయిన పాపయ్య, చంద్రకాని లింగయ్య, తుప్పాతి రవి, తెల్లబోయిన వెంకటేశం, తొ డే టి లింగరాజు, తెల్లబోయిన తిరుపతిరావు మరియు తదితరులు పాల్గొన్నారు.

# పీర్లపల్లి తీగుల్ గ్రామాల్లో దొంగతనం చేసిన వ్యక్తికి ఆరు నెలలు కఠిన కారాగార శిక్ష



**అక్షర విజేత గజ్వేల్ :** ఈ సంవత్సరం మే నెలలో,ఆగస్టు నెలలో జగదేవపూర్ మండలంలోని తీగుల్, పీర్లపల్లి గ్రామాల్లో జరిగిన నాలుగు దొంగతనాల కేసులో జగదేవపూర్ పోలీసులు ఛత్తీస్గఢ్ రాష్ట్రానికి చెందిన రాహుల్ సౌన్వాని అనే వ్యక్తిని అరెస్టు చేసి సొత్తు రికవరీ చేసి మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా అతనికి జ్యుడీషియల్ రిమాండ్ విధించడం జరిగింది. జగదేవపూర్ ఎస్సై కృష్ణారెడ్డి పూర్తి సాక్షదారాలు సేకరించి కోర్టులో సమర్పించి ఛార్జ్ షీట్ దాఖలు చేయగా పూర్తి విచారణ అనంతరం మెజిస్ట్రేట్ స్వాతి నిందితునికి ఆరునెల కఠిన కారాగార శిక్ష విధించడం జరిగింది. ఇట్టి కేసులలో శిక్ష పడే విధంగా కృషిచేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ శంకర్,గజ్వేల్ రూరల్ సీఐ మహేందర్ రెడ్డి, జగదేవపూర్ ఎస్ఐ కృష్ణారెడ్డి కోర్టు డ్యూటీ ఆఫీస్ నరేష్ లను సిపి అభినందించారు.

# శ్రీ కృష్ణ ఆలయంలో వైభవంగా సత్యన్నారాయణ వ్రతాలు

## కార్తీక విశేష పూజలు





**అక్షరవిజేత,పాపన్నపేట :** పాపన్నపేట మండల పరిధిలోని నాగసానిపల్లి శ్రీ కృష్ణ ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా శుక్రవారం సత్యనారాయణ స్వామి వ్రతాలు రంగంపేట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతీ స్వామివారి ఆధ్వర్యంలో వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామి వారు మాట్లాడుతూ పవిత్ర కార్తీక మాసంలో సత్యనారాయణస్వామి వ్రతాలు భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తే అన్ని శుభాలే జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పెమ్మరాజు శ్యామసుందర్ శర్మ, ప్రవీణ్ శర్మ, శ్రీనివాస్ శర్మ, రామ్ శర్మ, సాయిబాబా, ఎర్రం రవీందర్ గుప్తా, ఇంద్రసేనారెడ్డి, యాబన్న, రాజు, మోహన్ రెడ్డి తదితర భక్తులు పాల్గొన్నారు.

# తెలంగాణలో యుక్త వయస్సు లో పెరుగుతున్న ప్యాంక్రియాటిక్ క్యాన్సర్

## మెడికవర్ హాస్పిటల్స్ లో ప్రత్యేక ప్యాంక్రియాటిక్ క్లినిక్స్ ప్రారంభం




**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణలో ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ కేసులు ఆందోళనకరంగా పెరుగుతున్నాయని వైద్యులు తెలిపారు. 35%-%50 సంవత్సరాల మధ్య వయస్సు గల వారిలో కేసుల సంఖ్య గణనీయంగా పెరిగినట్లు మెడికవర్ హాస్పిటల్స్ వైద్యులు తెలిపారు. సైలెంట్ కిల్లర్ గా పిలువబడే ఈ వ్యాధి ప్రారంభ దశల్లో స్పష్టమైన లక్షణాలు కనబడకపోవడంతో తీవ్రతరం అవుతుందన్నారు. మెడికవర్ లో ప్యాంక్రియాటిక్ క్యాన్సర్‌తో హాస్పిటల్‌కు వస్తున్నట్లు వైద్యులు గుర్తించారు. సాధారణంగా కడుపునొప్పి, బరువు తగ్గడం, జాండీస్, జీర్ణ సమస్యలు వంటి లక్షణాలు కనిపించే సమయానికి వ్యాధి ఇప్పటికే తీవ్రస్థాయికి చేరిపోయి ఉంటుందన్నారు.. ప్రతి సంవత్సరం భారత్‌లో సుమారు 15,000 ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ కేసులు నమోదు అవుతున్నాయి. తెలంగాణలో ఈ సంఖ్య పెరగడానికి ఆధునిక జీవనశైలి, ఎక్కువసేపు కూర్చునే పని, అనారోగ్యకర ఆహారం, ఊబకాయం, డయాబెటిస్, ధూమపానం, మద్యపానం ప్రధాన కారకాలని నిపుణులు తెలిపారు. మెడికవర్ హాస్పిటల్స్ ప్రత్యేక ప్యాంక్రియాటిక్ క్లినిక్స్‌ను ప్రారంభించినట్లు వివరించారు. ఈ క్లినిక్స్‌లో గ్యాస్ట్రోఎంటరాలజీ, ఆంకాలజీ, హెపటో-ప్యాంక్రియో-బిలియరీ శస్త్రచికిత్స నిపుణులు సంయుక్తంగా కలిసి పనిచేస్తున్నారని వెల్లడించారు. ఈ బృందంలో డా. కృష్ణగోపాల్ భండారి, డా. సంతోష్ ఎం. నారాయణ్‌కర్, డా. అజయ్ శేషరావు షిండే వంటి మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ నిపుణులు కీలక పాత్ర పోషిస్తున్నారు. ఆరంభ దశలో గుర్తింపు, నిర్ధారణ చేసి అధునాతన చికిత్స అందించడం ప్రత్యేకత అన్నారు.

# ఏకేఆర్‌లో టీజీ టెట్ పై ఉచిత అవగాహన సదస్సు

## ఏ కే ఆర్ స్టడీ సర్కిల్ డైరెక్టర్ బి వి రమణ



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన టెట్ నోటిఫికేషన్ నేపథ్యంలో, ఏకేఆర్ స్టడీ సర్కిల్ ఉచిత అవగాహన సదస్సులను నిర్వహిస్తోందనీ,ఈ సదస్సులు ఈ నెల 18, 19, 20 తేదీలలో ఉదయం 9:00 గంటల నుండి సాయంత్రం 6:00 గంటల వరకు జరగనున్నాయనీ ఏ కే ఆర్ స్టడీ సర్కిల్ డైరెక్టర్ బి వి రమణ తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగు రాష్ట్రాలలో ప్రసిద్ధి పొందిన లెజెండరీ ఫ్యాకల్టీలు పాల్గొని, విద్యార్థులకు పూర్తి మార్గదర్శకత అందిస్తారు. ముఖ్యంగా హైదరాబాద్ కు చెందిన ఇంగ్లీష్ నిపుణులు రాజేంద్ర చారి,శ్రీకాకుళం కు చెందిన మెతడాలజీ ఫ్యాకల్టీ రవి,వైజాగ్ కు చెందిన సైకాలజీ నిపుణులు శివ పల్లి ఈ మూడు రోజుల సదస్సుకు హాజరవుతున్నారనీ అన్నారు. మరిన్ని వివరాలకు 94410 22571 నంబర్ ను సంప్రదించాలని అన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గెలుపు సంబరాలు టపాసులు కాల్చి మిఠాయిలు పంచిన శ్రేణులు

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించంతో టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్న రెబ్బెన మండల కాంగ్రెస్ శ్రేణులు





**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమరం భీం రెబ్బెన మండల కేంద్రములో బస్ స్టాప్ వద్ద జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ విజయం సాధించటంతో కాంగ్రెస్ శ్రేణులు టపాసులు కాల్చి మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకొన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చూసి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ ను అధిక మెజార్టీతో ప్రజల గెలిపించారని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తెలిపారు రెబ్బెన ఆసిఫాబాద్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు లావుడ్య రమేష్ మాసాడి చరణ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గం దేవాజీ మాజీ జడ్పీటీసీ పల్లె ప్రకాష్ రావు, కాంగ్రెస్ సీనియర్ నేత గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు మోడెం సుదర్శన్ గౌడ్ మాజీ సర్పంచ్లు చెన్న సోమశేఖర్ మానెం కార్తిక్ ప్రేమ్దాస్ మోడెం చిరంజీవి గౌడ్ గుంపుల విమలేష్ దుర్గం రవీందర్,మైనార్టీ మండల అధ్యక్షుడు ఇమ్రోజ్ గోగార్ల రాజేష్ రత్నం ఆనంద్ అన్నపూర్ణ మురళీ గౌడ్ యూత్ అధ్యక్షులు సాయి దుర్గం రాజేష్,పుదారీ హరీష్ మైనార్టీ నేత జహీర్ బాబా యూత్ ఉప అధ్యక్షులు సాయి మాజీ ఎంపీటీసీ రాఘుపతి లెండుగురే దత్తు దుర్గం మహేష్ పార్వతి సాయి మోడెం తిరుపతి గౌడ్ ఉమేష్ గౌడ్ విజయఅన్నపూర్ణ అరుణ జూపక అనిల్ మహేందర్ నానాజీ పటేల్ పర్శ గౌడ్ గుండా మహేష్ గౌడ్ ఉప్పులేటి మల్లేష్ సంఘం శంకర్ పాల్గొన్నారు

# శ్రీవిద్య పాఠశాలలో వైభవంగా బాలల దినోత్సవం

## వివిధ ప్రదర్శనలతో ఆకట్టుకున్న విద్యార్థులు







**అక్షరవిజేత,పాపన్నపేట :** భారత ప్రధాని స్వర్గీయ చాచా నెహ్రూ కు రోజాలు గులాబీలు అంటే ఎంతో ఇష్టం అని పిల్లలందరికీ చాచా ఇష్టమని అందుకే నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా చిల్డ్రన్స్ డే బాలల దినోత్సవం జరుపుకుంటున్నామని పాపన్నపేట శ్రీవిద్య పాఠశాల ప్రిన్సిపల్ రవీందర్ గుప్తా అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన పాపన్నపేట లోని శ్రీవిద్య పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం జరుపుకున్నారు.పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వేదిక పైన చిన్నారులు డాన్సులు చేస్తూ అందరినీఅబ్బురపరిచారు. వివిధ పాటల పైన చేసిన నృత్యాలు తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి. చిన్నారులు చేసిన డ్యాన్సులను తిలకించి వారిని అభినందించారు.ప్రీ ప్రైమరీ దశలోనే అద్భుతమైన కార్యక్రమం నిర్వహించడం హర్షదగ్గ విషయమని తల్లిదండ్రులు అన్నారు. అబాకస్ ట్రైనర్ లక్ష్మీ నరసింహ మాట్లాడుతూ అబాకస్ ప్రారంభించిన మొదటి సంవత్సరంలోని జాతీయస్థాయిలో ర్యాంకు సాధించి పాపన్నపేట మండలానికి పేరు తీసుకువచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ నిట్టూరి నిటలాక్షప్ప,సుమన్, ఉపాధ్యాయులు జ్యోతి రాజ్, విలాస్,షీలా,అపూర్వ, పల్లవి, అనురాధ,అశ్విని,దుర్గ, విజయ, ప్రియాంక, గౌతమి,నిర్మల, సునీత, స్రవంతి,కృష్ణవేణి, రేణుక, సుజాత, వనజ,వసుంధర, ఇందిరా,కృష్ణ,పి ఈ టి ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మతో నిండిన బైబిల్ సందేశం

## అనారోగ్య వ్యక్తుల కోసం ప్రత్యేక స్వస్థత ప్రార్థన

## ధారూరు మెథడిస్ట్ 103వ జాతర ఉత్సవం

## ధారూరు మెథడిస్ట్ జాతర అధ్యక్షుడు బిషప్ ఎ.సిమోన్

## జాతర కమిటీ సభ్యులు రెవరెండ్ కే మార్క్





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** ధారూరు మెథడిస్ట్ 103వ జాతర ఉత్సవాలను చూడటానికి దేశ విదేశాల నుండి ప్రజలు తండోపతండాలుగా తరలి వస్తారని ధారూరు మెథడిస్ట్ జాతర అధ్యక్షుడు బిషప్ ఎ.సిమోన్, జాతర కమిటీ సభ్యులు రెవరెండ్ కే మార్క్ సంయుక్తంగా తెలిపారు. ప్రతిదినం పాటలు సందేశాల ద్వారా ఏసుప్రభువును ఆరాధిస్తారని వారు స్పష్టం చేశారు. శుక్రవారం ధారూర్ మండల కేంద్రానికి సమీపములో గల స్టేషన్ దారూర్, దోర్నాల గ్రామాల మధ్య ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కోటపల్లి రాజు, జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ జెడ్పిటిసి కోటపల్లి సంతోష రాజు ఆధ్వర్యంలో ధారూర్ మెథడిస్ట్ జాతర ఉత్సవాన్ని పురస్కరించుకొని వారు మీడియాతో మాట్లాడారు. 1921లో గుల్బర్గా నుండి రెవరెండ్ సీమోన్ అతని మిత్రుడు జేటి సీమండ్ తో కలిసి హైదరాబాద్ కు బయలుదేరారని అన్నారు. ధారూరు స్టేషన్లో రైలు సాంకేతిక లోపంతో మూడు గంటల పాటు ఆగిపోయిందని తెలిపారు. వారిద్దరూ రైల్ల నుంచి దిగి కాగ్నా నది పక్కన ఉన్న ఇప్ప చెట్టు కింద కూర్చొని యేసుక్రీస్తును ప్రార్థించారని వారు గుర్తు చేశారు. వారి మనసు ఎంతో ప్రశాంతంగా మారిందని చెప్పారు. హైదరాబాదులో తమ పనికి ఎలాంటి ఆటంకాలు లేకుండా ముగిస్తే ఈ స్థలంలో ఏటా జాతర నిర్వహిస్తామని వారి మనసులో ధ్యానించుకున్నారని వెల్లడించారు. వారి కోరిక నెరవేరిందని దీంతో వారు 1922లో ఇప్పచెట్టు కింద ఏసుక్రీస్తు సిలువను స్థాపించి జాతర నిర్వహించారని వివరించారు. నాటి నుంచి నేటి వరకు జాతర ఉత్సవాలను ఆనవాయితీ ప్రకారం కొనసాగుతుందని వారు సంతోషం వ్యక్తం చేశారు.

# శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో బాలల దినోత్సవం





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ నగరంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ గూపనపల్లి బ్రాంచ్ లో శుక్రవారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ కో ఆడినేటర్ మహిపాల్ రెడ్డి పిల్లలకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రధానోపాధ్యాయురాలు స్వప్న మాట్లాడుతూ చాచానెహ్రు అని పిల్లలు ప్రేమ గా పిలుచుకునే భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ పుట్టిన రోజు సందర్భంగా బాలల దినోత్సవం జరుపుకుంటామని, నేటి బాలలే-రేపటి పౌరులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రీప్రైమరీ కోఆర్డినేటర్ సౌజన్య, డీన్ ఈశ్వర్, ఇంచార్జీ శశిచంద్ర, ప్రైమరీ ఇంచార్జీ శ్రీలత,?ప్రి ప్రైమరీ ఇంచార్జ్ లావణ్య, ఉపాధ్యాయిని, ఉపాధ్యాలందరూ,విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అలాగే వినాయక నగర్ లోని శ్రీ చైతన్య పాఠశాలలో పిల్లల ప్రీతిపాత్రుడైనటువంటి జవహర్ లాల్ నెహ్రూ పుట్టిన రోజు సందర్భంగా జాతీయ బాలల దినోత్సవంను పాఠశాలలో పిల్లల ఆటపాటలతో చాలా ఘనంగా జరుకున్నారు. నేటి బాలలే రేపటి బావిభారత పౌరులు అని విద్యార్థులను ఉద్యేశించి పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్. లత, డీన్ సుంకరి రాజ్ కుమార్, ఇంచార్జిలు, తోటి సిబ్బంది పాల్గొన్నారు.

# కల్లు గీత కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు..

ఈనెల 28న చలో సూర్యాపేట.
ఇంటికో గౌడు ఊరుకో వాహనంతో తరలిరావాలి.
కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శి గుండెబోయిన రవి గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్.



**అక్షర విజేత, ములుగు జిల్లా ప్రతినిధి:-** ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తవుతున్న కల్లుగీత కార్మిక సమస్యలపై ఏమాత్రం స్పందించకపోవడం దుర్మార్గమైన చర్య అని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గుండెబోయిన రవి గౌడ్ జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం జిల్లా కమిటీ ముఖ్యుల సమావేశంజిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఉయ్యాల మధుకర్ గౌడ్ అధ్యక్షతన జిల్లా కేంద్రం లోని సీఐటీయూ కార్యాలయం లో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి హాజరైన రవి గౌడ్ శ్రీనివాస్ గౌడ్ లు మాట్లాడుతూ తాటి చెట్ల పైనుండి పడిన బాధితులపెండింగ్ లో ఉన్నా ఎక్స్ గ్రేషియాలు 12 కోట్ల రూపాయలు తక్షణమే విడుదల చేయాలని అలాగే తాడి కార్పొరేషన్ సంబందించిన పెండింగ్ చెక్కులు విడుదల చేయాలని ప్రతి కల్లుగీత కార్మికునికి సేఫ్టీమోకులు తక్షణమే అందజేయాలని 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మిక ఎటువంటి శరతులు లేకుండా వృత్తి పింఛన్ సాంక్షన్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వం లో అప్పుడు ఎం ఎల్ ఎ గా ఉన్నా ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఏజెన్సీ లో అనాదిగా కల్లు గీత వృత్తి చేస్తున్నా గీత కార్మికుల కు సొసైటీ లు పునరుద్దరణ చేయాలనీ అసెంబ్లీ లో మాట్లాడటం జరిగిందని ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు దాటిన కూడాఇప్పటిదాకా ఏజెన్సీ గీత కార్మికుల విషయం లో స్పందించక పోవడం సరికాదని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీలు అమలు చేయకపోవడం చాలా బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 28న సూర్యాపేట జిల్లా కేంద్రం లో భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని ఈ బహిరంగ సభకు జిల్లా లోని ప్రతి సొసైటీ నుండి ఇంటికో మనిషి ఊరుకో వాహనంతో పెద్ద ఎత్తున తరలి రావాలని గీతకార్మికులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కల్లుగీత సోషల్ మీడియా కన్వీనర్ ఉ య్యాల మధుకర్ గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు రుద్రబోయిన మల్లేష్ గౌడ్ పులి రమేష్ గౌడ్ జిల్లా సహాయ కార్యదర్శి మామిండ్ల సంపత్ గౌడ్ జిల్లా కమిటీ సభ్యులు మునిగాల సుధాకర్ గౌడ్. నక్క యాకయ్య గౌడ్ వత్సవాయి సారయ్య గౌడ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు..

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ గెలుపు వార్ వన్ సైడ్

భారీ మెజారిటీతో గెలుపొందిన నవీన్ యాదవ్..
మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద విజయోత్సవ సంబరాలు..






**అక్షర విజేత, మేడ్చల్ :** మేడ్చల్ జిల్లా మేడ్చల్ మండలం మేడ్చల్ మున్సిపల్ పరిధిలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయంతో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సంబరాలు మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన నేపథ్యంలో మేడ్చల్ మున్సిపాలిటీ,ఉమ్మడి మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు ఈరోజు మేడ్చల్ జిల్లా కేంద్రంలోని మేడ్చల్ పట్టణంలోని మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి విచ్చేసి,ఆనందోత్సాహాల మధ్య బాణాసంచా కాల్పులతో హోరెత్తించి,మిఠాయిలు పంచుకోవడం జరిగింది.ఈ సందర్భంగా మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ,టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ,రాష్ట్ర మంత్రివర్గం,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,పార్లమెంటు సభ్యులు,వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు,జిల్లా అధ్యక్షులు,నాయకులు,కార్యకర్తల సహకారంతో ఎంతగానో శ్రమించి ప్రజల ఆదరాభిమానాలు చూరగొని జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఓటరు మహాశయులు,ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి జూబ్లీహిల్స్లో నవీన్ యాదవ్ అన్న విజయం సాధించామని,ఎమ్మెల్యేగా గెలుపొందిన నవీన్ యాదవ్ అన్న కి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేసి,వారి గెలుపునకు కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసిన మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దుర్గం శివ శంకర్ ముదిరాజ్,మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్లు కౌడే మహేష్ కురుమ,జాకట దేవరాజ్,మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓ బి సి సెల్ అధ్యక్షులు గువ్వ రవి ముదిరాజ్,తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ల ఫోరం మాజీ అధికార ప్రతినిధి గరిశల సురేందర్ ముదిరాజ్,మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోమారం రమణా రెడ్డి,ఎల్లంపేట్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రవల్లి విఘ్నేష్వర్ రెడ్డి, మేడ్చల్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లవంగు రాకేష్ వంజరి,ఎల్లంపేట్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగరాజు గౌడ్,మేడ్చల్ మున్సిపాలిటీ ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షులు గుండ శ్రీధర్ కురుమ,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సంజీవరావు,బర్ల సంతోష్ ముదిరాజ్,రామన్నగారి సంతోష్ గౌడ్,సల్ల వెంకటేష్ యాదవ్,వినోద్ గౌడ్,బట్టు మధు,పత్తి శంకర్,దుబ్బ రామస్వామి ముదిరాజ్,అవినాష్,సయ్యద్ అఖిల్,మహ్మద్ రంజు,మహ్మద్ అక్రం, సాలం శ్రీకాంత్ ,రంజిత్, శేఖర్, వెంకటేష్,మురళి,సావిత్రి మేడ్చల్ మున్సిపాలిటీ,ఉమ్మడి మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,యువకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో బాలల దినోత్సవం వేడుకలు





**అక్షర విజేత, తాండూరు :** తాండూర్ నియోజకవర్గం బషీరాబాద్ మండలం కొర్విచేడ్ గ్రామం ఎం పీ పీ ఎస్ ప్రభుత్వ పాఠశాలలో పండిత్ జవహర్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా, ప్రధాన ఉపాధ్యాయులుగా, పిఈటిగా, అటెండర్లుగా, వ్యవహరిస్తూ తరగతులను అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు.అదేవిధంగా ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రుల సమావేశం పిటిఎం కూడా నిర్వహించడం జరిగింది. ఈ తల్లిదండ్రుల సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. వారు కూడా వారి పిల్లలు తరగతి గది లో బోధన చేస్తుంటే చూసి ఎంతో ఆనందాన్ని వ్యక్తపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింహారెడ్డి, ముందుగా బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ఒక రోజు ఉపాధ్యాయులుగా పాల్గొన్నా విద్యార్థులందరికీ మరియు ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఏపీసి చైర్మన్ నస్రిన్ బేగం, ఉపాధ్యాయులు జగదీష్, అనిల్ కుమార్, సుభాష్ వివో రేణుక విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.మండల కేంద్రంలో బ్రిలియంట్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం నిర్వహించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శేఖర్, రాజుకులకర్ణ, టీచర్స్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు చరిత్రాత్మకం

ఎమ్మెల్యేగా గెలిచిన నవీన్ యాదవ్ కు శుభాకాంక్షలు
కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గొర్లకాడి క్రాంతి కుమార్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు చరిత్రాత్మకమని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గొర్లకాడి క్రాంతి కుమార్ అన్నారు. నవీన్ యాదవ్ ప్రత్యర్థి పై సుమారు 24658 ఓట్ల మెజారిటీతో గెలుపొందడం విశేషమని ఆయన కొనియాడారు. శుక్రవారం గొర్లకాడి క్రాంతి కుమార్ అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధితో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వచ్చిన రెండు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయదుందుభి మోగించిందని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి ప్రజాపాలనకు నిదర్శనమే ఈ గెలుపు అని గుర్తు చేశారు. రాబోవు ఏ ఎన్నికల్లోనైనా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు భారీ మెజారిటీతో గెలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ పాలన పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెడుతున్న ప్రతి సంక్షేమ పథకం పేదల అభ్యున్నతికి కృషి చేస్తుందని తెలిపారు.

# వి సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా విద్యార్థులకు బహుమతుల ప్రధానం




**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** వనపర్తి బాలల దినోత్సవం సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ హరిజనవాడ హై స్కూల్ నందు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు తహస్సునిస్సా బేగం పాల్గొని మాట్లాడుతూ పిల్లలు తమ టీచర్లు చెప్పిన పాఠాలను శ్రద్ధతో వినడం వలన వినిన విషయాన్ని శ్రద్ధతో చదవడం రాయడం మాట్లాడడం అలవర్చుకుంటే జీవితంలో ఉన్నత స్థానానికి ఎదుగుతారని చెప్పడం జరిగినది మరియు ఆట పోటీలలో వ్యాసరచన పోటీలలో క్విజ్ లో ఆరు నెలల పరీక్షలలో ప్రతిభ చాటిన విద్యార్థులకు గెలుపొందిన విద్యార్థులకు అందరికీ వై సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు మరియు స్కూల్ హెచ్ఎం చంద్రశేఖర్ చేతి ద్వారా బహుమతులను ప్రదానం చేయడం జరిగినది ఇందులో ఇట్టి స్కూల్లో చదివిన పూర్వ విద్యార్థులు తన సున్నీస్సా బేగం మిత్రులు ఎంకే విశ్వంబరు ఎం సంజీవరావు ఎంఎస్ సంజయ్ కుమార్ మోహన్ బాబు గట్టయ్య గంధం రాజు భోజరాజు ఎంఏ సలీం డి కృష్ణ భక్తరాజ్ కే నరసింహ మొదలగువారు పాల్గొనడం జరిగినది

# వెంకటాపూర్ మండల సమైక్యలో ఉల్లాస్ శిక్షణ శిబిరం



**అక్షర విజేత వెంకటాపూర్ (రామప్ప) :** - వెంకటాపూర్ మండల కేంద్రంలోని మండల సమాఖ్య కార్యాలయంలో ఉల్లాస్ శిక్షణ శిబిరం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉల్లాస్ డిస్టిక్ కో ఆర్డినేటర్ కృష్ణ బాబు, డి ఈ ఓ సిద్ధార్థ రెడ్డి, అడిషనల్ డి ఆర్ డి ఓ గోట్టే శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలలో అక్షరాస్యత పెంపొందించడానికి ఈ కార్యక్రమం నిర్వహించినట్లు వారు తెలిపారు. గ్రామీణ ప్రాంతంలోని మహిళలు చదువుకుంటూనే ఆ కుటుంబం అభివృద్ధి చెందుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం ధర్మేంద్ర, సీసీలు సిఏలు ఎంఎస్ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి తదితర సంఘ నాయకులు పాల్గొన్నారు.

# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో లో ఏసీబీ సోదాలు..




**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** వనపర్తి జిల్లా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అనిశా అధికారుల ఆకస్మిక సోదాలతో కలకలం రేగింది. అక్రమంగా రిజిస్ట్రేషన్లు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో వనపర్తి జిల్లా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో మహబూబ్ నగర్ రేంజ్ డీఎస్పీ బాలకృష్ణ శుక్రవారం తనిఖీలు చేపట్టారు. ప్రస్తుతం కార్యాలయంలోని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామన్నారు. కార్యాలయంలో పని చేసే సిబ్బంది ఫోన్లను అధికారులు సిజ్ చేసినట్లు తెలిపారు. ఈ సోదాలు పూర్తయ్యాక పూర్తి వివరాలు వెల్లడిస్తామని ఆయన స్పష్టంచేశారు. కాగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్న దృష్ట్యా కార్యాలంలోని సీసీ కెమెరాలను ఏసీబీ డీఎస్పీ బాలకృష్ణ పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు. రిజిస్ట్రేషన్ చలాన్ చెల్లించిన సబ్ రిజిస్టర్ కు అదనగా డబ్బులు చెల్లించాల్సి వస్తుందని, అలాగే రిజిస్టర్ డాక్యుమెంట్లో సంతకాలు పెట్టె దగ్గర ఒక్కో రిజిస్ట్రేషన్ కు రూ. 100నుండి 200వందలు బహిరంగంగా వసూళ్లు చేస్తున్నారని పలు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. వీటిపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారు వేచి చూడాలి

# ప్రతి శుక్రవారం ఎలికట్ట అంబాభవాని ఆలయంలో ఘనంగా పంచామృతాభిషేకం

చల్లని చూపులు ప్రజలందరిపై ఉండాలి.



**అక్షర విజేత షాద్నగర్ :** షాద్నగర్ నియోజకవర్గం ఎలికట్ట అంబాభవాని మాత దేవాలయంలో ప్రతి శుక్రవారం జరిగే అభిషేకంలో భాగంగా దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ ముత్యాలరాజు ఆధ్వర్యంలో అయోధ్యపూర్ తండా గ్రామ వాస్తవ్యులు లింబ్య నాయక్ దంపతులు అభిషేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నారం వెంకట్రాంరెడ్డి, బోయినపల్లి ఆంజనేయులు గౌడ్ మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.ఉదయం నుంచి ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.దేవాలయ అర్చకులు శ్రీనివాసాచార్యులు నేతృత్వంలో పంచామృతాలతో అభిషేకం, కుంకుమార్చన, హారతి సహా ప్రత్యేక పూజలు నిర్వహించారు. లింబ్య నాయక్ దంపతులు స్వయంగా అమ్మవారికి పాలు, పెరుగు, తేనె, గంగాజలం, పంచదారలతో అభిషేకం చేశారు. కమిటీ చైర్మన్ ముత్యాలరాజు మాట్లాడుతూ...అమ్మవారి ఆశీస్సులతో ఎలికట్ట గ్రామం సుభిక్షంగా ఉండాలని, ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయడానికి భక్తుల సహకారం అవసరమని పేర్కొన్నారు. కమిటీ సభ్యుడు నారం వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ...ప్రతి శుక్రవారం ఇలాంటి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు అన్నదానం కార్యక్రమం కూడా చేపడుతున్నామని తెలిపారు.షాద్ నగర్ నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు..

# బాలల దినోత్సవం సందర్భంగావిద్యార్థులకు స్టడీ మెటీరియల్ను అందజేసిన ఎస్సై




**అక్షర విజేత:తుర్కపల్లి :** తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలోని ఆదరణ చిల్డ్రన్స్ హోమ్స్ లో బాలల దినోత్సవం సందర్భంగా ఎస్సై మహమ్మద్ తక్యుద్దీన్ విద్యార్థులతో కేక్ కట్ చేయించి స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం పిల్లలకు అవసరమైన స్టడీ మెటీరియల్ అందజేశారు పిల్లలు బాగా చదువుకొని సమాజంలో మంచి పేరు మంచి స్థాయిలో ఉండేలా భావి భవిష్యత్తుకు అడుగులు వేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గుగులోతు రవి, షేక్ మీరా హుస్సేన్, చేతరాజు శ్రీను, నరసింహులు,, విద్యార్థులు పాల్గొన్నారు.

# కంటోన్మెంట్లో చెత్త కంపు కుక్కల బెడద స్థానికులు ఆవేదన..







**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** కంటోన్మెంట్ నియోజకవర్గంలో పారిశుద్ధ్యం పడికేసిందా అన్న అనుమానం తలెత్తుతోంది. సుమారు 1500 మంది కాంట్రాక్టు కార్మికులతో పరిసరాల పరిశుభ్రతను నిర్వహిస్తున్న బోర్డు అధికారులు కొన్ని వార్డులో పరిశుభ్రత కొనసాగిస్తే మరికొన్ని వార్డుల్లో మాత్రం చెత్త కంపు కొడుతున్న పరిస్థితి నెలకొన్నది. ఏడో వార్డు ఆర్కే పురం ఆర్మీ పబ్లిక్ స్కూల్ నుండి అమ్ముగూడా రైల్వే స్టేషన్ వెళ్లే దారిలో చెత్త రోడ్డుపై పేరుకు పోయింది. గడిచిన కొద్ది రోజులుగా ఈ చెత్తను తొలగించడం లేదని స్థానికు లు మండిపడ్డారు. చెత్త పేరుకు పోవడంతో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి, వైపు వెళ్లే ప్రయాణికుల పై దాడి చేస్తున్నట్లు స్థానికులు తెలిపారు. ఇదిలా ఉంటే చెత్త కంపుతో ముక్కు మూసుకొని ప్రయాణం చేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. చెత్త పేరుకు పోగా, సానిటైజేషన్ అధికారు లు మాత్రం అటువైపు కన్నెత్తి చూడడం లేదని స్థానికులు ధ్వజమె త్తారు. ఇప్పటికైనా ఈ చెత్తను తొలగించి ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాల ని స్థానికులు అధికారులను కోరుతున్నారు.

# బెల్ట్ షాపులపై పోలీసుల రైడ్ 23.50 లీటర్లు మద్యం స్వాధీనం

అక్రమంగా మద్యం అమ్మేవారిపై కఠిన చర్యలు తప్పవు
ఎస్సై దామోదర్



**అక్షర విజేత గజ్వేల్ :** గ్రామాల్లో అక్రమంగా బెల్ట్ షాపులు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ దామోదర్ తెలిపారు శుక్రవారం రోజు సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలంలోని పలు గ్రామాల బెల్ట్ షాపులపై పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. 23.50 లీటర్ల అక్రమ మధ్యాన్ని స్వాధీనం చేసుకుని మద్యం విక్రయిస్తున్న పలువురిపైన కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలో ఎవరూ కూడా బెల్ట్ షాపులు నడపవద్దని గ్రామాల్లో చట్ట వ్యతిరేకంగా మద్యం అమ్మేవారిని వదిలిపెట్టమని అక్రమంగా బెల్టు షాపులు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# పటాకులు కాల్చేటప్పుడు ఈ 7 విషయాలు అస్సల మర్చిపోవద్దు.. లేకపోతే..



దీపావళి అనేది ఆనందాల పండుగ. కొంచెం జాగ్రత్త ఉంటే మీరు దానిని మరింత ప్రత్యేకంగా చేసుకోవచ్చు. ముఖ్యంగా పిల్లలు పటాకులు కాల్చే సమయంలో 7 విషయాలు తప్పక గుర్తుంచుకోవాలి. లేకపోతే సరదా కాస్త పెద్ద ప్రమాదానికి దారితీసే అవకాశం ఉంది. అవేంటో ఈ స్టోరీలో తెలుసుకుందాం.. దీపావళి అంటే దీపాల వెలుగులు, స్వీట్లు, ముఖ్యంగా టపాసుల సందడి. ఈ దీపాల పండుగ అంటే పిల్లలకు చెప్పలేనంత సంతోషం. వారు ఉత్సాహంగా క్రాకర్లు పేల్చడానికి ఇష్టపడతారు. ముఖ్యంగా పిల్లలు బాణసంచా కాల్చే విషయంలో, జాగ్రత్తలు పాటించడం చాలా అవసరం. చిన్నపాటి అజాగ్రత్త కూడా తీవ్రమైన ప్రమాదాలకు దారితీస్తుంది. కాబట్టి ఈ దీపావళికి మీరు మీ పిల్లలతో టపాసులు కాల్చడానికి సిద్ధమవుతున్నప్పుడు, ఖచ్చితంగా గుర్తుంచుకోవాల్సిన 7 ముఖ్యమైన భద్రతా నియమాలను ఇక్కడ తెలుసుకుందాం.

**మీరు పాటించాల్సిన 7 నియమాలు:**

పెద్దల పర్యవేక్షణ ముఖ్యం: పిల్లలను ఎప్పుడూ ఒంటరిగా టపాసులు కాల్చడానికి అనుమతించవద్దు. ఉత్సాహంలో వారు తప్పులు చేసే అవకాశం ఉన్నందున, ఎల్లప్పుడూ వారి పక్కన ఒక పెద్దవారు ఉండేలా చూసుకోండి. సరదా ఒక్కోసారి పెద్ద ప్రమాదానికి దారతీస్తుంది. సరైన ప్రదేశం: మండే వస్తువులు, ఎండిన ఆకులు, గడ్డి లేదా బట్టలు లేని బహిరంగ ప్రదేశంలో మాత్రమే బాణసంచా కాల్చండి. బాల్కనీలో లేదా ఇంటి లోపల పేల్చడం చాలా ప్రమాదకరం. ఖాళీ పొలం లేదా ఖాళీ స్థలం ఉత్తమ ఎంపిక. నీరు ఇసుక: అవాంఛనీయ ప్రమాదాలను నివారించడానికి ఒక బకెట్ నిండా నీరు.. అలాగే ఇసుకను సిద్ధంగా ఉంచుకోవడం తప్పనిసరి. నిప్పురవ్వలు లేదా చిన్న మంటలు సంభవించిన వెంటనే వాటిని ఆర్పివేయడానికి ఇవి ఉపయోగపడతాయి. మంచి దుస్తులు: టపాసులు కాల్చేటప్పుడు పిల్లలకు నైలాన్ లేదా సింథటిక్ బట్టలు కాకుండా త్వరగా మంటలను అంటుకోని కాటన్ దుస్తులు, కొద్దిగా బిగుతుగా ఉండేవి ధరించండి. స్కార్ఫ్‌లు లేదా వదులుగా ఉండే దుస్తులు మంటలను అంటుకునే ప్రమాదం ఉంది. దూరం పాటించండి: బాణసంచా కాల్చేటప్పుడు లేదా బిగ్గరగా పేలే క్రాకర్లు కాల్చేటప్పుడు పిల్లలను ఎల్లప్పుడూ సురక్షితమైన దూరంలో ఉంచండి. చిచ్చుబుడ్లు వంటి చిన్న బాణసంచా విషయంలో కూడా జాగ్రత్తగా ఉండాలి. నాణ్యమైన క్రాకర్లు: చౌకైన, స్థానిక లేదా నాణ్యత లేని క్రాకర్లను కొనకుండా ఉండండి. మంచి, విశ్వసనీయ దుకాణాల నుండి మాత్రమే కొనుగోలు చేయండి. నాణ్యమైన క్రాకర్లు సురక్షితంగా పేలి, ప్రమాదాల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. మిగిలిపోయిన క్రాకర్లు: పూర్తిగా కాల్చని లేదా మిగిలిపోయిన క్రాకర్లను గమనించకుండా వదిలివేయవద్దు. అవి తరువాత మంటలు అంటుకునే ప్రమాదం ఉంటుంది. వాటిని నీటిలో నానబెట్టడం ద్వారా లేదా ఇసుకలో పాతిపెట్టడం ద్వారా మాత్రమే పారవేయండి. ఈ నియమాలను పాటించడం ద్వారా మీరు, మీ పిల్లలు సురక్షితంగా, సంతోషంగా దీపావళి పండుగను ఆస్వాదించవచ్చు.

# ఆపరేషన్ టైంలో డాక్టర్స్.. ఈ రంగు దుస్తులనే ఎందుకు ధరిస్తారో తెలుసా? అసలు కారణం ఇదే..



మీరు హాస్పిటల్‌కు వెళ్లినప్పుడు అక్కడ ఆపరేషన్ థియేటర్‌లో వైద్యులు,నర్సులు ఎక్కువగా గ్రీన్ లేదా బ్లూ కలర్ దుస్తులు ధరించడం ఎక్కువగా చూసి ఉంటారు. కానీ వారు ఎప్పుడూ ఇవే రంగు దుస్తువులు ఎందుకు ధరిస్తారో మీకు తెలుసా? అయితే అలసు దీని వెనక ఉన్న శాస్త్రీయ, ఆరోగ్య,సాంప్రదాయ కారణాలు ఏంటో తెలుసుకుందాం పదండి.ఆపరేషన్ సమయంలో డాక్టర్‌లు ఎక్కువగా కర్తాన్ని చూస్తారు. అది ఎరుపు రంగులో ఉంటుంది. మన శరీరంలోని అవయవాల్లో కూడా మొత్తం రక్ నిండి ఉంటుంది.దీంతో వాళ్లు ఎక్కువ సమయం ఎరుపు రంగునే చూడాల్సి వస్తుంది.ఈ ఎరుపురంగు వారి కళ్లపై ఒత్తిడి తెస్తుంది.అలాంటి సందర్భంలో ఆకుపచ్చ లేదా నీలం రంగులు చూడడం వల్ల కళ్లకు కాస్త విశ్రాంతి లభిస్తుంది.దీంతో వైద్యులు సూక్ష్మవస్తువులను కూడా స్పష్టంగా చూడగలుగుతారు.

**ఏకాగ్రతను పెంచడం**

కొన్ని ఆపరేషన్స్ గంటల తరబడి చేయాల్సి ఉంటుంది.అలాంటి పరిస్థితుల్లో వైద్యులు పరధ్యానంలో పడటం సహజం. ఆకుపచ్చ లేదా నీలం రంగు దుస్తులు వంటి ప్రశాంతమైన రంగులు మనస్సును రిఫ్రెష్ చేస్తాయి. ఇవి ఎక్కువసేపు దృష్టి పెట్టడంలో, పనితీరును పెంచడంలో సహాయపడతాయి.

**లైటింగ్ ప్రభావ నియంత్రణ**

ఆపరేషన్ థియేటర్లలో చాలా తీవ్రమైన లైట్స్‌ను ఉపయోగిస్తారు.అలాంటప్పుడు డాక్టర్లు తెల్లటి దుస్తులు ధరిస్తే, ఆ కాంతి ప్రతిబింబించి కళ్ళపై ఎఫెక్ట్ పడుతుంది.అలా పండకుండా ఆకుపచ్చ, నీలం రంగు దుస్తులు ధరిస్తారు. ఇవి కాంతిని రిఫ్లెక్ట్ చేయవు.

**పరిశుభ్రత,ఇన్ఫెక్షన్ నియంత్రణ**

ఆసుపత్రిలో పరిశుభ్రత పాటించడం చాలా ముఖ్యం. ఆకుపచ్చ లేదా నీలం రంగు దుస్తులపై ఏదైనా రక్తం లేదా మందు మరకలు ఉంటే వెంటనే కనిపిస్తాయి. ఇది వైద్య సిబ్బంది వాటిని త్వరగా శుభ్రం చేయడానికి అనుమతిస్తుంది. ఇది ఇన్ఫెక్షన్ వ్యాప్తి చెందే ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

**మానసిక ప్రభావాలు ఏమిటి?**

రంగులు మన మనస్సుపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతాయి. ఆకుపచ్చ ఆరోగ్యం, శాంతి భద్రతను సూచిస్తుంది. నీలం విశ్వాసం, స్థిరత్వం, ఏకాగ్రతను సూచిస్తుంది.ఆసుపత్రి వాతావరణంలో, ఈ రంగులు వైద్యులు, రోగులకు విశ్వాసాన్ని ఇస్తాయి. అలాగే ఒత్తిడిని తగ్గిస్తాయి.

**మనం చరిత్ర సంప్రదాయాన్ని పరిశీలిస్తే..**

గతంలో వైద్యులు తెల్లటి దుస్తులు ధరించేవారు. కానీ 20వ శతాబ్దంలో శాస్త్రవేత్తలు తెలుపు రంగు కళ్ళపై ఒత్తిడిని కలిగిస్తుందని కనుగొన్నారు. ఆ తర్వాత ఆకుపచ్చ, నీలం రంగు దుస్తులను ఉపయోగించే పద్ధతి ప్రారంభించారు.

# ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

### తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు..




**అక్షర విజేత షాబాద్ :** షాబాద్ హెూలీ స్పిరిట్ హై స్కూల్ పాఠశాలలో ఎన్ పి ఎల్ బాలల దినోత్సవ వేడుకలు. షాబాద్ పట్టణంలోని హెూలీ స్పిరిట్ హైస్కూ ల్ పాఠశాలలో శుక్ర వార లో రోజు ప్రీమియర్ లీగ్ (ఈ కిడ్స్) విభాగాలకు పోటీలను ఎంతో ఘనంగా నిర్వహించారు. అలాగే బాలల దినోత్సవ వేడుకలు కూడా ఘనంగా జరిగాయి. పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ పాఠశాలలో కేవలం చదువు మాత్రమే కాకుండా విద్యార్థులు మానసికంగా, శారీరకంగా కూడా ధృఢంగా ఉండాలి అనే సంకల్పంతో ఈ క్రీడలను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో ముందుండే విధంగా ఇలాంటి కార్యక్రమాలు ఇంకెన్నో నిర్వహిస్తామని పాఠశాల యాజమాన్యం పేర్కొన్నారు. రన్నింగ్ రేస్ , మ్యూజికల్ చైర్, జంబో విత్ కోన్ మొదలైన ఆటలను నిర్వహించారు. విద్యార్థులకు ఎంతో ఉత్సాహంతో ఈ పోటీలో పాల్గొని తమ ఆటపాటలతో అందరిని అలరింప చేశారు. విజేతలను అభినందించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంగీత, ఉపాధ్యాయబృంద, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా బాలల దినోత్సవం

### తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు నిర్మాణం:ప్రధానోపాధ్యాయులు శరత్ కుమార్ యాదవ్



**అక్షర విజేత ఆదిలాబాద్ :** సాత్నల, మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల, జామినిలో విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు పిల్లల తల్లిదండ్రులతో కలిసి ఘనంగా చిల్డ్రన్స్ డే జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఛాఛా నేహ్రు చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శరత్ కుమార్ యాదవ్ మాట్లాడుతు స్వాతంత్ర భారత దేశ మొట్టమొదటి ప్రధాని జవహర్ లాల్ నేహ్రు కు పిల్లలు అంటే చాలా ఇష్టం కావున ఆయన పుట్టినరోజును పిల్లల దినోత్సవంగా జరుపుకుంటున్నామని అన్నారు. పిల్లల ప్రగతిని, వినూత్న ప్రతిభను తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థులు ప్రదర్శించారు అని తెలియజేశారు. పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపాలని టీచర్స్ పేరెంట్స్ సమావేశానికి వచ్చిన పిల్లల తల్లిదండ్రులకు సూచించారు. దేశ భవిష్యత్ తరగతి గదిలో నిర్మాణం అవుతుంది అని అన్నారు. పిల్లల ఆరోగ్యం విషయం లో శ్రద్ధ చూపాలని పేరెంట్స్ కు సూచించారు. ఛాఛా నేహ్రుకు గులాబీ పువ్వన్న, చిన్నారి పిల్లలన్న చాలా ఇష్టం అని అన్నారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ నైతం దేవుబాయి ఉపాధ్యాయురాళ్ళు జ్యోతి, జయశ్రీ, ఉపాధ్యాయులు లక్ష్మణ్, గంగన్న, పెంటపర్తి ఊశన్న, మునాహిద్, మోహిజే పోచ్చిరాం, గ్రామ మహాజన్ కృష్ణ, పేరెంట్స్ వాసంత్, హిందూ, యశోద, సూరజ్, హీరబాయి తదితరులు పాల్గొన్నారు.

# శనివారం జరిగే పద్మశాలీల కార్తీక మాస వన సమారాధన వేడుకలను విజయవంతం చేయాలి

### వరంగల్ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు బేతి అశోక్ బాబు.



**అక్షర విజేత వరంగల్ ప్రతినిధి :** పద్మశాలిలా కార్తీకమాస వనభోజనాల కార్యక్రమన్ని విజయవంతం చేయాలనీ కోరుతూ వరంగల్ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు బేతి అశోక్ బాబు అధ్యక్షతన శుక్రవారం పద్మశాలిలు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అధ్యక్షులు బేతి అశోక్ బాబు మాట్లాడుతూ ఆదివారం ఉదయం 9 గంటల నుండి కార్తీక మాస వనభోజనోత్స కార్యక్రమం చింతల్ ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ ఖిల్లావరంగల్ వాకింగ్ గ్రౌండ్ నందు గత ఏడు సంవత్సరాల నుండి జరుపుకుంటున్నామని, గత సంవత్సరం మాదిరిన ఈ సంవత్సరం కూడా మొదలుగా గణపతి పూజా శివా పూజా కార్యక్రమం మార్కండేయు నీ పఠనం ఉసిరి చెట్టుకు పూజా కార్యక్రమం ముగించుకొని పలు సంస్కృతి కార్యక్రమాలు ముఖ్య అతిథులతో ప్రసంగాలు అతిథుల సన్మాన కార్యక్రమాలు ఉంటాయనీ, కావున మన పద్మశాలి కుల బాంధవులు డాక్టర్స్ ,ప్రొఫెసర్. లాయర్లు .ఇంజనీర్స్,. పోలీసు అధికారులు ప్రభుత్వ అధికారులు , ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు వ్యాపారస్తులు చేనేత కార్మికులు,చేనేత సంఘాలు, కుల బంధువులు పెద్దలు సకుటుంబ సమేతంగా జిల్లా నలుమూలల నుంచి వేలాది మందిగా తరలి రావాలని పద్మశాలీల ఐక్యత చాటాలని సామూహికంగా నిర్వహించే పూజా కార్యక్రమంలో పాలుపంచుకోవాలని కోరారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ కూడా ఏర్పాటు చేయడమైనదనీ, ఈ కార్యక్రమం సాయంత్రం ఐదు గంటలకు దీపోత్సవం ముగుస్తుందని అన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు డాక్టర్ లయన్ ఆడెపు రవీందర్ జిల్లా కో ఆర్డినేటర్ వద్నాల నరేందర్, జిల్లా గౌరవ అధ్యక్షులు కుసుమ సతీష్ బాబు, పట్టణ అధ్యక్షులు %ణూ% మూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి గోరంటల రాజు, సంఘ నాయకులు వంగరి సూర్యనారాయణ నందాల చందర్ బాబు బైరి శ్యామ్ మార్గం యెల్లయ్య,బాసాని శ్రీనివాస్,కూచన క్రాంతి కుమార్, ఆడెపు వెంకటేష్,గోరంటల మనోహర్, కొంత సంగీత్,గుండు కామేశ్వర్,బైరి మురళీకృష్ణ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

# జూబ్లీహిల్స్ అభ్యర్థి గెలుపుతో మండల కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు



**అక్షర విజేత:రఘునాథపల్లిబీ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ అత్యధిక మెజారిటీతో గెలుపొందారు.ఈ నేపథ్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని అండర్ పాస్ వద్ద కాంగ్రెస్ మండ ల పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలకు ముఖ్య అతిధి జిల్లా గ్రంథాలయ చైర్మన్ శ్రీమారుజోడు రాంబాబు పాల్గొని బాణాసంచా కాల్చి, స్వీట్ పంపిణి చేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు గాదె మహేందర్ రెడ్డి,జనగామ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు తోటకూర రమేష్,బంధ కుమారస్వామి, కాంగ్రెస్ మండల నాయకులు పేర్ని రవి,ఎండి ఇబ్రహీం,కొలిపాక మల్లేష్,తాటికొండ వెంకటేష్ యాదవ్,ఎండి యాకుబ్,ఆరూరి శ్రీనివాస్,సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్య క్షుడు కడారి రవి తదితరులు పాల్గొన్నారు.

# అబద్దాల టిఆర్ఎస్కు ప్రజలు చెక్ పెట్టారు : ఎమ్మెల్యే శ్రీ గణేష్





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** సిరిసిల్ల, సనత్ నగర్ లో ఉప ఎన్నికలు వస్తే గెలిచేది కాంగ్రెస్ అని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ జోష్యం చెప్పారు. జూబ్లీహిల్స్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయడంక మోగించడంతో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టపాసులు పేలుస్తూ,స్వీట్లు పంచి సందడి చేశారు.జూబ్లీహిల్స్ లో ప్రజలంతా కాంగ్రెస్ కే పట్టం కట్టడంతో కాంగ్రెస్ ప్రభుత్వ దార్శనికతకు నిదర్శనమని అన్నారు.కేటీఆర్ లు అబద్ధాలు ప్రచారం చేసినప్పటికీ,కాంగ్రెస్ గెలుపును ఆపలేకపోయారని విమర్శించా రు. కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచిందని,దీనితో స్థానికంగా అభివృద్ధి సాగుతోందన్నారు.మరో వైపు కాంగ్రెస్ పై బురద జల్లిన వారికి ఈ విజయం చెంపపెట్టులాంటి దీటుగా సమాధానం చెప్పారు. ఇక బిఆర్ఎస్ పతనం ప్రారంభమైందని, రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ విజయం సారించి హస్తం జండాను ఎగురవేయడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, వార్డ్ 1 ప్రెసిడెంట్ మారుతి గౌడ్, కాంగ్రెస్ నాయకులు ముప్పిడి మధుకర్, సంతోష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలే ఈ దేశ అసలు సంపద

### ఎంపీపీఎస్ మంచినీళ్లపల్లిలో బాలల దినోత్సవ వేడుకలు ఘనం






**అక్షర విజేత,ములుగు జిల్లా ప్రతినిధి:-** భారత మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎంపీపీఎస్ మంచినీళ్లపల్లి పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది.పాఠశాలలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశాన్ని నిర్వహించి సమావేశంలో విద్యార్థులతో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు జరిపించారు.విద్యార్థులు వివిధ జాతీయ నాయకుల వేషధారణలతో అలరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.దిలీప్ మాట్లాడుతూ...నిజానికి ఈ దేశ సంపద అంటే నేటి పిల్లలే అని అన్నారు.ఈ పిల్లలను ఆరోగ్యకరంగా,ఆనందకరంగా పెంచితే భవిష్యత్తు భారత దేశం అఖండంగా వెలుగొందుతుంది అన్నారు.ప్రభుత్వం ఈ నెల పిటిఏం లో పిల్లలకు ఆనందకరమైన బాల్యాన్ని అందించడం అనే అంశం మీద అవగాహన కల్పించడానికి తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశాన్ని ఏర్పాటు చేసిందని తెలిపారు.తల్లిదండ్రులంతా విద్యార్థులకు ఇంటివద్ద మంచి ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా,వారు ఆనందంగా గడిపేలా, చదువుకోవడానికి అవసరమైన అనువైన పరిస్థితిలు ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు.కార్యక్రమంలో విద్యార్థులు జవహర్ లాల్ నెహ్రూ,భగత్ సింగ్,గాంధీ,సావిత్రి భాయ్ పూలే తదితర వేషాలతో పాటు సంప్రదాయ దుస్తులు ధరించి అలరించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయుడు ఉమాశంకర్,అంగన్వాడీ ఉపాధ్యాయురాలు ప్రియాంక మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లాలో బాలల దినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు!







**అక్షర విజేత, ములుగు జిల్లా ప్రతినిధి:-** శుక్రవారం రోజున ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని జాకారం గ్రామంలోని గిరిజన బాలికల పాఠశాల లో గౌరవ జాతీయ మరియు రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ సూచనల మేరకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ పాల్గొని మాట్లాడుతూ, నేటి బాలలే రేపటి పౌరులు అని, మన దేశ భవిష్యత్తు బాల బాలికల చేతిలోనే ఉన్నదని,మన భారతదేశ మొట్టమొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం రోజున బాలల దినోత్సవం జరుపుకుంటామని అన్నారు. అలాగే డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్ మాట్లాడుతూ బాల్యవివాహచట్టాల గురించి, బాలకార్మికుల చట్టాల గురించి వివరించి,చట్టాల పై అవగాహన ఇప్పటినుంచే పెంచుకోవాలని,బాల బాలికలు మంచి మార్గాన్ని ఎంచుకోవాలని, ఇప్పటి నుంచే ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకోవాలని, ఉచిత న్యాయ సహాయం కోసం హెల్ప్ లైన్ నెంబర్ 15100 కు కాల్ చెయ్యాలని అన్నారు.ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయురాలు ఎం. అనిత, ఉపాధ్యాయురాలు ఎస్. లత, పి. రజిత, జి. శిరీష మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# జ్ఞాపకం ఉంచుకోండి



మారుతున్న జీవనశైలి, స్మార్ట్ ఫోన్‌ల అతివాడకం.. పిల్లల మానసిక స్థితిపై ప్రభావం చూపుతున్నది. వాళ్ల జ్ఞాపకశక్తిని హరిస్తున్నది. ఫలితంగా. చదువులోనూ వెనకబడే ప్రమాదం ఉంటుంది. ఈ విషయంలో సరిగా స్పందించకుంటే.. భవిష్యత్‌లో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. అందుకే.. పిల్లల్లో జ్ఞాపకశక్తిని మెరుగుపరచడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. చిన్నారుల ఆసక్తులు, వారి ఇష్టాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. వారి ఆలోచనా శక్తిని పెంచేందుకు ప్రయత్నించాలి. కొత్త కొత్త విషయాలను నేర్పించాలి. అప్పుడు వాళ్ల మెదడు కూడా మరింత క్రియాశీలకంగా పనిచేస్తుంది. ధ్యానం, యోగా చేయడాన్ని చిన్నతనం నుంచే అలవాటు చేయాలి. ఇవి పిల్లల్లో ఏకాగ్రతను పెంచుతాయి. జ్ఞాపకశక్తినీ మెరుగుపరుస్తాయి. రెండేళ్ల నుంచి ఆరేళ్లలోపు పిల్లల్లో ఉండే ఆలోచనా పద్ధతిని 'మ్యాజికల్ థింకింగ్'గా వ్యవహరిస్తారు. వీరు రోజంతా ఏవేవో ప్రశ్నలు అడుగుతూనే ఉంటారు. వారి ప్రశ్నలకు తల్లిదండ్రులు, టీచర్లు.. ఓపికతో సమాధానం చెప్పాలి. ప్రతి విషయాన్నీ ఉదాహరణలతో వివరించాలి. చిన్నారులతో ఎక్కువ సమయం గడపాలి. అది వారి మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని మానసిక నిపుణులు చెబుతున్నారు. పేరెంట్స్‌తో గడిపే నాణ్యమైన సమయం.. చిన్నారుల్లో జ్ఞాపకశక్తి పెరగడానికి తోడ్పడుతుంది. వారితో మాట్లాడటం, వారితో కలిసి ఆటలు ఆడటం వల్ల గ్యాడ్జెట్స్‌కు డిస్‌కనెక్ట్ అవుతారు. తల్లిదండ్రులతో మరింత కనెక్ట్ అవుతారు. పిల్లలు తమ పాఠాలను అర్థం చేసుకోవడానికి అవసరమైన సమయాన్ని ఇవ్వాలి. ఏదైనా కొత్త విషయం నేర్చుకునేటప్పుడు వారిపై ఎలాంటి ఒత్తిడి లేకుండా చూసుకోవాలి. పిల్లల ఉత్సుకతను ప్రోత్సహించాలి. కొత్త విషయాలను నేర్చుకోవడంలో వారిని ఉత్సాహపర్చాలి. కంటినిండా నిద్ర.. పిల్లల్లో జ్ఞాపకశక్తిని బలోపేతం చేస్తుంది. వాళ్లు ప్రతిరోజూ 8 నుంచి 10 గంటల పాటు నిద్రపోయేలా చూడాలి. అందుకోసం ప్రత్యేక షెడ్యూల్ రూపొందించాలి. పిల్లల మెదడుకు పదును పెట్టే ఆటలు ఆడించాలి. చెస్ నేర్పించడంతోపాటు పజిల్స్, సుడోకు, ఆప్టికల్ ఇల్యూషన్స్, క్రాస్‌వర్డ్ పజిల్స్, పిక్చర్ పజిల్స్ వంటివి సాల్వ్ చేయనివ్వాలి. దీనివల్ల పిల్లల మెదడు మరింత చురుకుగా మారుతుంది. జ్ఞాపకశక్తి కూడా పెరుగుతుంది.

### చాప కింద నీరులా విస్తరిస్తున్న
# ఫ్యాటీ లివర్ ఏం చేయాలి




మన శరీరంలోని ముఖ్యమైన అవయవాల్లో లివర్ కూడా ఒకటి. లివర్ మనం తిన్న ఆహారాన్ని జీర్ణం చేయడంలో, శరీరానికి శక్తిని అందించడంలో, వ్యర్థాలను బయటకు పంపడంలో కీలకపాత్ర పోషిస్తుంది. అయితే ప్రస్తుత తరుణంలో చాలా మంది ఫ్యాటీ లివర్ సమస్య బారిన పడుతున్నారని వైద్యులు చెబుతున్నారు. ఈ వ్యాధి తీవ్రత ఏ స్థాయిలో ఉందంటే ఢిల్లీలో ప్రతి ఇద్దరిలో ఒక్కరికి ఫ్యాటీ లివర్ సమస్య ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. అందువల్ల ఫ్యాటీ లివర్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని వారు అంటున్నారు. అయితే అసలు ఫ్యాటీ లివర్ ఎందుకు వస్తుంది, ఇది వచ్చేందుకు అసలు కారణాలు ఏమిటి.. అన్న వివరాలను వైద్యులు చెబుతున్నారు.

## లివర్‌లో పేరుకుపోయే కొవ్వు..

మనం ఆహారం తిన్నప్పుడు దాన్ని శరీరం ప్రోటీన్లు, కార్బొహైడ్రేట్లు, కొవ్వులు, విటమిన్లు, మినరల్స్‌గా లివర్ విడగొడుతుంది. ఈ క్రమంలో లివర్ శరీరానికి శక్తిని అందిస్తుంది. శరీర అవసరాలకు సరిపోగా మిగిలిన పోషకాలతో లివర్ హార్మోన్లు, ఎంజైమ్‌లను ఉత్పత్తి చేస్తుంది. ఇంకా పోషకాలు మిగిలిపోతే లివర్ వాటిని కొవ్వుగా మార్చి నిల్వ చేసుకుంటుంది. అయితే శరీర అవసరాల కన్నా ఎక్కువ శక్తిని ఇచ్చే ఆహారాలను తింటే శరీరానికి క్యాలరీలు అధికంగా లభిస్తాయి. అవన్నీ లివర్‌లో కొవ్వుగా మారుతాయి. దీర్ఘకాలంలో ఇది ఫ్యాటీ లివర్‌కు దారి తీస్తుంది.

## శరీరం ఇచ్చే సంకేతాలు..

లివర్‌లో 5 శాతం కొవ్వు ఉంటే దాన్ని స్టేజ్ 1 ఫ్యాటీ లివర్ డిసీజ్‌గా చెబుతారు. అదే 50 శాతం దాటితే దాన్ని అడ్వాన్స్‌డ్ ఫ్యాటీ లివర్ డిసీజ్ అంటారు. ఈ స్టేజ్‌కు వస్తే సాధారణంగా లివర్ పనిచేయదు. అది క్యాన్సర్ లేదా లివర్ సిర్రోసిస్‌కు దారి తీస్తుంది. దీంతో పరిస్థితి ప్రాణాంతకం అవుతుంది. కనుక లివర్ లో ఫ్యాట్ పేరుకుపోయినప్పుడు అది ఇచ్చే సంకేతాలను బట్టే మనం జాగ్రత్త పడాల్సి ఉంటుంది. దీంతో లివర్ క్యాన్సర్ రాకుండా చూసుకోవచ్చు. లివర్‌లో కొవ్వు ఎక్కువగా పేరుకుపోతే శరీరం మనకు పలు సంకేతాలను ఇస్తుంది.

## నిర్లక్ష్యం వద్దు..

లివర్‌లో కొవ్వు ఎక్కువగా ఉంటే తీవ్రమైన అలసట ఉంటుంది. సడెన్‌గా బరువు తగ్గిపోతారు. పొట్టలో అసౌకర్యంగా, నొప్పిగా ఉంటుంది. నీరసం ఎక్కువగా వస్తుంటుంది. ఎక్కువగా ఆందోళన, కంగారు ఉంటాయి. కొందరికి కామెర్లు కూడా అవుతాయి. అలాంటప్పుడు చర్మం పసుపు రంగులోకి మారుతుంది. కళ్లు కూడా పసుపు రంగులోకి మారి కనిపిస్తాయి. అలాగే చర్మంపై దురదలు, దద్దుర్లు వస్తుంటాయి. మూత్రం ముదురు గోధుమ రంగులో వస్తుంటుంది. పొట్ట ఉబ్బిపోయి కనిపిస్తుంది. కొందరికి వాంతులు, విరేచనాలు కూడా అవుతాయి. కనుక ఈ లక్షణాలు కనిపిస్తే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే డాక్టర్‌ను కలిసి పరీక్షలు చేయించుకోవాలి. సమస్య ఉన్నట్లు తేలితే వెంటనే చికిత్స తీసుకోవాలి. దీంతో ప్రాణాంతకం కాకుండా బయట పడవచ్చు.

## ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి..

లివర్‌లో కొవ్వు పేరుకుపోవడం అనేది సాధారణంగా అస్తవ్యస్తమైన జీవన విధానం వల్లే వస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. లేదా డయాబెటిస్ ఉన్నవారికి, మద్యం ఎక్కువగా సేవించేవారికి, పొగ తాగేవారికి కూడా వస్తుందని అంటున్నారు. అధిక బరువు ఉన్నా కూడా ఫ్యాటీ లివర్ వచ్చేందుకు అవకాశాలు ఉంటాయి. అయితే ఫ్యాటీ లివర్ వచ్చిన వారు డాక్టర్ సలహా మేరకు చికిత్స తీసుకోవడంతోపాటు ఆహారంలోనూ పలు మార్పులు చేసుకోవాలి. దీంతో ఈ వ్యాధి నుంచి త్వరగా కోలుకునేందుకు అవకాశం ఉంటుంది. జంక్ ఫుడ్స్, నూనె పదార్థాలను మానేయాలి. మద్యం సేవించరాదు, పొగ తాగరాదు. తాజా ఆకుకూరలు, పండ్లు, నట్స్ తినాలి. ఈ జీవనశైలిని పాటిస్తే ఫ్యాటీ లివర్ నుంచి త్వరగా బయట పడతారు.

# శంషాబాద్ ఎయిర్‌పోర్టులో విమానానికి బాంబు బెదిరింపు



శంషాబాద్ విమానాశ్రయంలో విమానానికి బాంబు బెదిరింపు వచ్చింది. హైదరాబాద్ నుంచి బ్యాంకాక్ వెళ్లాల్సిన విమానం గేటు వద్దకు రాగానే బాంబు ఉందంటూ ఓ ప్రయాణికుడు అలజడి సృష్టించాడు. వెంటనే అప్రమత్తమైన సీఐఎస్ఎఫ్ సిబ్బంది అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఆ సమయంలో విమానంలో 136 మంది ప్రయాణికులు ఉన్నారు. విమానాన్ని ఐసోలేషన్ ప్రాంత్రానికి తీసుకెళ్లి తనిఖీలు చేశారు. ఎలాంటి బాంబూ లేదని తేల్చారు. గత కొన్నిరోజులుగా విమానాలకు నకిలీ బాంబు బెదిరింపులు వస్తున్న విషయం తెలిసిందే. శుక్రవారం నాగ్‌పూర్ విమానానికి కూడా బెదిరింపు వచ్చింది. అయితే అది ఉత్తదేనని నిర్ధారించారు. ఈ నెల 14న ముంబైలోని ఛత్రపతి శివాజీ మహరాజ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి బాంబు బెదిరింపు రావడం అలజడి సృష్టించింది. గుర్తు తెలియని వ్యక్తి సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేశాడు. ముంబై నుంచి అజర్‌బైజాన్‌కు వెళ్తున్న విమానంలో మహమ్మద్ అనే వ్యక్తి బాంబులను తీసుకెళ్తున్నాడని హెచ్చరించాడు. దీంతో సీఐఎస్ఎఫ్, స్థానిక పోలీసులు ఎయిర్‌పోర్టు ప్రాంగణంలో తనిఖీలు నిర్వహించగా ఎలాంటి పేలుడు పదార్థాలు లభించలేదు. ఈ నేపథ్యంలో బెదింపులకు పాల్పడే వ్యక్తులపై విమాన ప్రయాణ నిషేధం విధించాలని పౌర విమానయాన శాఖ ఆలోచిస్తున్నది.

# ఆనవాళ్లు చెరిపేద్దామా?



మా ఊరి రాంరెడ్డి రోజు లాగానే మొన్న రాత్రి కూడా టీవీ చూస్తున్నడు. తనకు ఇష్టమైన ఆంధ్ర దీపం చానల్ పెట్టిండు. 'తెలంగాణలో కేసీఆర్ ఆనవాళ్లు లేకుంట చేస్తా'నని తన ప్రియతమ నాయకుడు శపథం చేయడాన్ని రాంరెడ్డి చూసిండు. అప్పటికే ఊరిలోని బెల్టుషాపులో చీపులిక్కర్ తాగిన ఆయన తాను కూడా ఈ మహాయజ్ఞంలో సమిధ కావాలని బలంగా నిశ్చయించుకున్నాడు. ఆ తర్వాత నిద్రలోకి జారుకున్నాడు. పొద్దున లేవగానే రాత్రి చేసిన శపథం రాంరెడ్డికి గుర్తుకొచ్చింది. ఈ రోజు ఎట్లయిన సరే కేసీఆర్ ఆనవాళ్లు చెరిపివేసుడేనని మనసులో గట్టిగా అనుకున్నడు. ముందుగాల రెడీ అవుదామని.. పండ్ల పుల్ల కోసం ఇంటి బయట ఉన్న వేప చెట్టు దగ్గరకి పోయిండు. అక్కడ హరితహారం కార్యక్రమంలో నాటిన చెట్లలో ఆయనకు కేసీఆర్ కనిపించిండు. ఇన్ని కోట్ల చెట్లు ఎట్లా పీకాలె, కేసీఆర్ ఆనవాళ్లను ఎట్లా చెరిపేయాలో రెడ్డి సాబ్‌కు అర్థం కాలె! పండ్ల పుల్ల వేసుకొని ఇంటి మూలమలుపులకు వెళ్లేసరికి పాడుబడ్డ బోరింగ్‌ను చూడంగనే కాంగ్రెస్, టీడీపీ హయాంలో దాని పూర్వవైభవం గుర్తుకొచ్చింది. బిందెడు నీళ్ల కోసం తమ వాడలోని ఆడవాళ్లు కొట్టుకొని పోలీస్ స్టేషన్‌కు పోయిన విషయం యాదికొచ్చింది. ఇప్పుడు ఎవరి ఇండ్లల్లో వాళ్లు నీళ్లు పట్టుకుంటున్నరు. ఆ మిషన్ భగీరథ నీళ్లలో మళ్లీ కేసీఆర్ కనిపించిండు రాంరెడ్డి సాబ్‌కు. చెరువు కింది పొలానికి నీళ్లు పెడదామని బయల్దేరిన రెడ్డి సాబ్‌కు మిషన్ కాకతీయ పథకంలో బాగు చేసిన చెరువు నిండుకుండలా స్వాగతం పలికింది. ఆ చెరువులోనూ కేసీఆర్ కనిపించిండు. చెరువులో వలలు వేసి ఒక్కొక్కటి 10 కిలోలు పెరిగిన చేపలు పట్టి మురిసిపోతున్న మత్స్యకారుల ముఖంలోనూ కేసీఆరే.. చెరువు కట్టపై పెరిగిన ఈత వనంలో కేసీఆరే.. పోయేటప్పుడు ఆయనకు ఎదురొచ్చిన గొర్ల మంద మేపుతున్న వ్యక్తిలో కూడా కేసీఆరే కనిపించిండు రెడ్డి సాబ్‌కు. తన పొలంలో మోటరు సాలు జేస్తుంటే.. కాంగ్రెస్, టీడీపీ హయాంలో దొంగ రాత్రి కరెంటు పెట్టబోయి పాము కాటుకు గురై చనిపోయిన పాలేరు మల్లయ్య యాదికొచ్చిండు. పొలానికి వస్తున్న 24 గంటల ఉచిత కరెంటు కేసీఆర్ పుణ్యమేనని గుర్తు జేసుకుండు. అప్పట్లో ఎకరం పారించని తన బాయి ఇయ్యాళ కాళేశ్వరం పుణ్యమాని భూగర్భ జలాలు పెరిగి, 5 ఎకరాలు పారిస్తున్న విషయం తెలిసొచ్చింది. అక్కడా కేసీఆరే. మొన్నటివరకు పెట్టుబడికి రైతుబంధు ఇచ్చిన కేసీఆర్ పచ్చని పంటలో కనిపించిండు. దొడ్డు వడ్లు కొనబోమని కేంద్రం అంటే.. 'మా రైతుల వడ్లు మేమే కొంట'మని అన్నదాతను ఆదుకున్న కేసీఆర్ గుర్తుకొచ్చిండు రెడ్డి సాబ్‌కు. ఇంటికి వచ్చే తోవలో గడ్డం చేయించుకోవడానికి పోతే రెండు ఫ్యాన్లకు ఫ్రీగా అందుతున్న కరెంటులోనూ కేసీఆర్ ఉన్నడు. ఇంటికి వస్తే నాడు కేసీఆర్ ఇచ్చిన బతుకమ్మ చీర కట్టుకున్న పటేలమ్మ కనిపించింది. బావతో గొడవపడి ఇంటిమీద ఉన్న చెల్లెకు వస్తున్న ఒంటరి మహిళా పింఛన్ కూడా కేసీఆర్ ఇచ్చిందేనని యాదికి వచ్చి మనసు చలించిపోయింది రెడ్డి సాబ్‌కు. స్నానం చేసుకొని అంగి ఇస్త్రీ చేయించుకోవడానికి వెళ్తే బొగ్గుల ఇస్త్రీ పెట్టెకు బదులు వాడుతున్న కరెంటు పెట్టెలో కూడా కేసీఆర్ కనిపించిండు. కొడుకును బడిలో దించడానికి పోతే 'మన ఊరు-మన బడి' కార్యక్రమంలో భాగంగా నూతన సొగబులు దిద్దుకున్న బడి కనబడ్డది. కొడుకు మధ్యాహ్నం తింటున్న సన్న బువ్వలో కేసీఆర్ కనిపించిండు. తన పెద్ద బిడ్డ చదువుకుంటున్న గురుకుల పాఠశాలలో కూడా కేసీఆర్ ఆనవాళ్లే ఉన్నయి. భూమి రిజిస్ట్రేషన్ కోసం తహసీల్దార్ ఆఫీసుకు పోయిన రెడ్డి సాబ్‌కు తమ ఊరిని కేసీఆర్ సర్కార్ మండలం కేంద్రంగా చేసిన విషయం యాదికొచ్చింది. గతంలో భూముల రిజిస్ట్రేషన్ కోసం సమర్పించుకున్న ముడుపులు గుర్తుకొచ్చినయి. ఏ ఇబ్బంది లేకుండా నేడు జరుగుతున్న రిజిస్ట్రేషన్, కొత్త పాస్‌బుక్‌లో కేసీఆర్ దర్శనమిచ్చిండు. మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి తారుతో వేసిన డబుల్ రోడ్డులో కేసీఆర్ మెరుస్తున్నడు. నూతనంగా ఏర్పాటైన జిల్లా కేంద్రంలో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ ఆఫీసులో కేసీఆరే కనిపిస్తున్నడు రెడ్డి సాబ్‌కు. సాయంత్రం ఇంటికి వచ్చేసరికి ఇంటి అరుగుపై కూర్చొని బీడీలు చుడుతూ కొంతమంది మహిళలు కనిపించారు. బీడీలు చుడుతూ వాళ్లు పొందుతున్న పింఛన్‌లోనూ కేసీఆర్ ఉన్నడు. తన తల్లికి వస్తున్న వృద్ధాప్య పింఛన్‌లోనూ కేసీఆర్ కనిపిస్తున్నడు రెడ్డి సాబ్‌కు. తండ్రి చనిపోయి పుట్టెడు దుఃఖంలో ఉన్నప్పుడు ఏ పైరవీ లేకుండానే ఇంటికొచ్చిన రూ.5 లక్షల రైతుబీమా రెడ్డి సాబ్‌కు యాదికొచ్చింది. సైరన్ మోగిస్తూ పెట్రోలింగ్ చేస్తున్న పోలీసుల ఇన్నోవా వాహనంలోనూ కేసీఆర్ ఆనవాళ్లు కనిపించినయి. ఇంటి బయట తళతళ మెరుస్తున్న ఎల్ఈడీ వీధి దీపాల్లోనూ కేసీఆర్ ఉన్నడు. 24 గంటలు నాణ్యమైన కరెంటు రావడంతో తన ఇంట్లో మూలకు పడిన ఇన్వర్టర్‌లో కేసీఆర్ కనిపించిండు రెడ్డి సాబ్‌కు. అంతలోనే రెడ్డి సాబ్‌కు తన తమ్ముడు ఫోన్ జేసిండు. కేసీఆర్ హయాంలోనే బాగుండేదని, రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ వల్ల విదేశీ పెట్టుబడులు వచ్చాయని, హైదరాబాద్‌లో అనేక కంపెనీలు కొలువయ్యాయని, తద్వారా లక్షల ఉద్యోగాలు వచ్చాయని.. ఇప్పుడున్న కాంగ్రెస్ సర్కార్ నిర్వాకం వల్ల శాంతిభద్రతలు క్షీణించి, పెట్టుబడులు రాక, ఉన్న ఐటీ ఉద్యోగం కూడా ఊడిందని ఆవేదనచెందిండు. దీంతో కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేయడం సాధ్యం కాదని, రెడ్డి సాబ్‌కు అర్థమైంది. 'ఒరేయ్ తమ్ముడు! తెలంగాణ ఉన్నన్ని రోజులు కేసీఆర్ ఆనవాళ్లు ఉంటాయి. యూట్యూబ్ చానళ్లు, కుహనా మేధావుల మాటలు విని మోసపోయి

# అనువాదం మేడ్ ఈజీ..



వచ్చేదంతా హాలిడేస్ సీజన్. కచ్చితంగా టూర్లు ప్లాన్ చేస్తుంటాం. అయితే, అందరికీ అన్ని భాషలు తెలియాలని రూల్ లేదు. సో.. అలాంటప్పుడు పర్యటించే ప్రాంతంలో ఏ భాష మాట్లాడినా మనం అర్థం చేసుకోవాలంటే? ఏముందీ.. ఓ ట్రాన్స్‌లేటర్‌ని పెట్టుకుంటే సరిపోతుంది. లేదంటే.. లోకల్‌గా ఉండే గైడ్‌ని ఆశ్రయిస్తే సరిపోతుంది అంటారా? అయితే, మీరు టెక్నికల్‌గా చాలా వెనకబడి ఉన్నట్టే. ఎందుకంటే.. చేతిలో స్మార్ట్‌ఫోనే ఉత్తమ అనువాదకుడిగా మారిపోయింది. అందుకు మీ ఫోన్ లో 'గూగుల్ ట్రాన్స్‌లేటర్' యాప్ ఉంటే చాలు. ఒకవేళ లేకపోతే యాప్‌ని ప్లే స్టోర్ నుంచి ఇన్‌స్టాల్ చేయండి. దాంట్లోని ప్రధాన ఆప్షన్స్ వాడుకుని ఇట్టే అనువాదం చేయొచ్చు. ఇంతకీ ఏంటా ఆప్షన్స్? ఎలా వాడుకోవాలో కాస్త వివరంగా తెలుసుకుందాం. ఇద్దరి మధ్య సాగే మాటల బదిలీనే సంభాషణ. మన భాష ఎదుటి వ్యక్తికి రాకపోయినా, ఆ వ్యక్తి భాష మనకు అర్థం కాకపోయినా.. ఆ సంభాషణ ఫలవంతంగా సాగదు. ఇలా భాష రాని వ్యక్తులు భావాలు పంచుకోవడానికి గూగుల్ ట్రాన్స్‌లేట్ యాప్‌లో ప్రత్యేకమైన ఆప్షన్ ఉంది. అదే 'కన్వర్సేషన్'. యాప్‌ని ఓపెన్ చేయగానే ఎడమవైపు కింది భాగంలో ఈ ఆప్షన్ కనిపిస్తుంది. ట్యాప్ చేసి మీకు కావాల్సిన రెండు భాషల్ని ఎంపిక చేసుకోవచ్చు. ఉదాహరణకు మీరు తెలుగు, అవతలి వ్యక్తి తమిళం మాట్లాడతారు అనుకుంటే.. ఆ రెండు భాషల్ని స్క్రీన్ మీద సెట్ చేసుకోవాలి. దీంతో మైక్రోఫోన్ ఆటోమేటిక్‌గా యాక్టివేట్ అవుతుంది. ఇరువురి సంభాషణల్ని రియల్‌టైమ్‌లోనే వింటూ ట్రాన్స్‌లేట్ చేస్తుంది. స్పీకర్ బటన్‌పై నొక్కితే మీరు మాట్లాడేది తమిళంలో ఎదుటి వ్యక్తికి వినిపించొచ్చు. ఎదుటి వారు చెప్పేది తెలుగులోకి ట్రాన్స్‌లేట్ అవుతుంది. దీన్ని కావాలంటే మాన్యువల్‌గా కూడా చేయొచ్చు. ఒక్కో వాక్యాన్ని అనువాదం చేసుకుని.. ఎదుటివారికి వినిపించొచ్చు. ఎదుటి వారు మాట్లాడింది మన భాషలోకి ట్రాన్స్‌లేట్ చేసుకోవచ్చు.



## పదాలన్నీ చిట్టాగా..

ఏ ప్రాంతానికి వెళ్లినా కొన్ని వాక్యాలు పదేపదే వాడాల్సి వస్తుంది. ఉదాహరణకు.. 'హలో అండీ.. నమస్తే!!, ఈ అడ్రస్ కాస్త చెబుతారా?, ఇక్కడ ఫుడ్ ఏ హోటల్‌లో బాగుంటుంది?, కాస్త పక్కకు జరుగుతారా?, వీటి ధరెంత?' ఇలా కొన్ని పదాలు పదే పదే పలకాల్సి వస్తుంది. ఈ క్రమంలో మీరు సందర్శించే ప్రాంతానికి చెందిన భాషలో కొన్ని మాటల్ని ముందే అనువదించి సేవ్ చేసుకోవచ్చు. కొన్నిసార్లు ఆ పదాల్ని పలకడం కూడా కష్టం అవుతుంది. అందుకే.. ఆయా మాటల్ని బుక్‌మార్క్ చేసిపెట్టుకోవడం ద్వారా సులభంగా వాటిని వాడేయొచ్చు. అందుకు ఏం చేయాలంటే.. ఒక్కో వాక్యాన్ని ట్రాన్స్‌లేట్ చేసుకుని వాటి పక్కనే కనిపించే 'స్టార్'ని ట్యాప్ చేసి మార్క్ చేయొచ్చు. ఇలా మార్క్ చేసిన వాటిని ఎప్పుడైనా ఓ జాబితాగా యాక్సెస్ చేయొచ్చు. అందుకు గూగుల్ ట్రాన్స్‌లేట్ హోం స్క్రీన్‌పై కనిపించే 'స్టార్' ట్యాప్ చేస్తే సరిపోతుంది. ఒకవేళ ఏదైనా టెక్స్ట్ కంటెంట్‌ని కావాల్సిన లాంగ్వేజ్‌లోకి ట్రాన్స్‌లేట్ చేయాలంటే? 'ఎంటర్ టెక్స్ట్' బాక్స్‌లో చేయొచ్చు. కంపోజింగ్ లేదా కాపీ, పేస్ట్ ద్వారా మేటర్‌ని తీసుకుని కావాల్సిన భాషలోకి అనువాదం చేసుకునే వీలుంది. ఇంకా కావాలంటే.. చేతి రాతతో రాసిన అక్షరాల్ని అనువాదం చేసే వీలుంది. అందుకు ఎంటర్ టెక్స్ట్ పక్కన కనిపించే పెన్సిల్ ఐకాన్ ట్యాప్ చేయాలి. 'రైట్ హియర్' బాక్స్‌లో వేలుతోగానీ, ట్కస్టైలస్‌తోగానీ మీకు కావాల్సింది రాస్తే.. అది ట్రాన్స్‌లేట్ అవుతుంది.

## స్కాన్ చేస్తే సరి..

కొత్త ప్రాంతాలు తిరిగే క్రమంలో అక్కడ కనిపించే వాల్ పోస్టర్లు, నోటీస్ బోర్డులు, హోటల్ మెనూ.. ఇలా మనకు ఎదురుపడే వాటిని ఇట్టే ట్రాన్స్‌లేట్ చేసి అర్థం చేసుకోవాలంటే? సింపుల్.. గూగుల్ ట్రాన్స్‌లేట్‌లోని 'లెన్స్'ని వాడొచ్చు. మీరేదైనా మెనూని తీసుకుని ట్రాన్స్‌లేట్ యాప్‌లోని కెమెరా ఆప్షన్ ఓపెన్ చేయండి. అప్పుడే మీకో మ్యాజిక్ కనిపిస్తుంది. చేతిలో మీరు పట్టుకున్న మెనూపై కెమెరాని ఉంచితే చాలు. అది ఫోన్ స్క్రీన్‌పై మీరు ఎంపిక చేసుకున్న భాషలోకి మారిపోతుంది. అందుకు అనువుగా అనువాదం చేయాల్సిన రెండు భాషల్ని ఎంచుకోవాలి. అంతేకాదు.. అప్పటికే మీరు ఫొటోలు తీసిన బ్యానర్లు, పాంప్లెట్‌లను కూడా ఫొటో గ్యాలరీ నుంచి సెలెక్ట్ చేసుకుని ట్రాన్స్‌లేట్ చేయొచ్చు. ఫొటోను సెలెక్ట్ చేసిన మరుక్షణం అనువాదం అయిపోతుంది. ఇదే మాదిరిగా షాపింగ్‌లోనూ చేయొచ్చు. అంతేకాదు.. డ్రైవింగ్‌లో రోడ్డుపై ఉన్న సైన్ బోర్డులు, ఊర్ల పేర్లు అర్థం కాకపోతే.. కెమెరా ఆప్షన్‌లో దాగున్న గూగుల్ లెన్స్ వాడి అర్థం చేసుకోవచ్చు.

# రిటైర్ అయ్యి ఇంటి దగ్గర ఉంటున్న వాళ్ల కోసమే ఈ స్పెషల్ సర్వీస్!

మధ్యతరగతి జీవితం.. బాధ్యతల బందిఖానా. చదువు, పెళ్లి, కుటుంబం, పిల్లలు, చదువులు, వాళ్ల వివాహాలు, అంతలోనే రిటైర్మెంట్. ఆ పరుగులో పడిపోయి నాలుగు గోడలే ప్రపంచంగా బతికేస్తారు. అసలుసిసలు ప్రపంచాన్ని దర్శించే అవకాశమే ఉండదు. అరవై తర్వాతబోలెడంత తీరిక ఉన్నా.. ఎక్కడికీ వెళ్లాలనిపించదు. 'ఓపిక లేకపోవడం అనేది ఓ మానసిక జాడ్యం. మీరు ప్లాన్ చేసుకోండి. మేం తీసుకెళ్తాం' అంటున్నారు కొందరు టూర్ ఆపరేటర్లు. సీనియర్ సిటిజన్లకు పెన్షన్లు వస్తుంటాయి. ఎంతోకొంత పొదుపు సొమ్మూ ఉంటుంది. లేనిదల్లా.. ఉత్సాహమే. ఆ ఒక్కటి అందించగలిగితే.. అరవైలలో ఇరవై వచ్చేస్తుంది. బాక్సర్ వేసుకుని, బ్యాక్‌ప్యాక్ తగిలించుకుని టూర్లకు సిద్ధం అవుతారు. ఢిల్లీకి చెందిన 'సీనియర్ వరల్డ్' అనే సంస్థ ఆ వయోధిక యాత్రికులకు టూర్ ఆపరేటర్‌గా వ్యవహరిస్తుంది. రంగురంగుల చేపలు, పగడాల దిబ్బలతో కనువిందు చేసే సముద్ర గర్భంలో ఈదులాడటం అంటే కలల ప్రపంచంలో అడుగుపెట్టడమే. కాకపోతే.. సాహస విన్యాసాలు చేయడం, పర్వతాలను అధిరోహించడం పెద్దలకు తలకుమించిన పనిలా అనిపిస్తుంది. అంతరిస్క్ ఎందుకని.. ఏ కాశీయాత్రకో పరిమితం అవుతారు. ఇప్పుడు అదంతా గతం. వృద్ధులను సుదూర పర్యటనలకు తీసుకెళ్లడానికి, వారికి సాహసకృత్యాలను పరిచయం చేయడానికి కొన్ని సంస్థలు తమవంతు ప్రయత్నాలు ప్రారంభించాయి. వాటిలో ఢిల్లీ సమీపంలోని గురుగ్రామ్‌కు చెందిన'సీనియర్ వరల్డ్' ప్రముఖమైంది. దీన్ని రాహుల్ గుప్తా, ఎంపీ దీపు అనే జంట ఆంత్రప్రెన్యూర్స్ ప్రారంభించారు. మొదట్లో సంస్థ సేవలు ఆన్‌లైన్‌లో వృద్ధులకు జీవనశైలి చిట్కాలు అందించడానికి, అవసరమైన వస్తువులు సరఫరా చేయడానికే పరిమితం. క్రమంగా యాత్రలకూ విస్తరించారు. తొలి ప్రయాణికులు ఢిల్లీ వాస్తవ్యులైన.. కెకె రిఖీ, ఆయన భార్య సుధ. ఇద్దరూ 70లలో ఉన్నవాళ్లే. రిఖీ ఆర్మీ ఉద్యోగి కావడంతో క్షణం కూడా తీరిక ఉండేది కాదు. దీంతో ఆ దంపతులు తరచూ తమ పర్యటనలను వాయిదా వేసుకునేవారు. ఆ వెలితిని తీర్చుకునేందుకు రిఖీ రిటైర్మెంట్ తర్వాత.. సీనియర్ వరల్డ్‌ను ఆశ్రయించారు. గడచిన రెండేండ్లలో మూడుసార్లు ప్రపంచాన్ని చుట్టొచ్చారు ఇద్దరూ. సీనియర్ వరల్డ్ ఇప్పటివరకు 200కు పైగా ట్రిప్పులు వేసింది. వీటిలో భూటాన్, ఇండోనేసియా, సింగపూర్, కెన్యా సహా పాతిక విదేశాలు ఉన్నాయి. సుదూర ప్రయాణాలు పెద్దలకు సవాలే. ఓ వయసుకు వచ్చాక ఏదో ఒక ఆరోగ్య సమస్య వారిని ఇబ్బందిపెడుతూ ఉంటుంది. అందుకే, పర్యాటక బృందం బాగోగులు చూసుకోవడానికి ఓ నిపుణుడైన కేర్ మేనేజర్ ఉంటాడు. 'ఎన్నో ఏండ్ల నుంచీ కలలుగా మిగిలిపోయిన యాత్రా స్వప్నాలను నిజం చేయడమే మా లక్ష్యం. ప్రయాణికుల భద్రత మా తొలి ప్రాధాన్యం' అంటారు సీనియర్ వరల్డ్ సహ-వ్యవస్థాపకురాలు దీపు. ఇటీవలి పర్యటనలో ఒక యాత్రికుడికి కౌలాలంపూర్‌లో గుండెపోటు వచ్చింది. టూర్ మేనేజర్ అతని సంరక్షణ బాధ్యతలు తీసుకున్నాడు. ప్రాణాలనూ కాపాడాడు. ఇప్పటివరకు 5,000 మంది పెద్దలు 'సీనియర్ వరల్డ్' సేవలను వినియోగించుకున్నారు. చార్జీలు.. ఐదు రాత్రులకు ఒక్కరికి 50,000 రూపాయల నుంచి చార్జీలు మొదలవుతాయి.



## వృద్ధాప్యం భారం కావొద్దు..

గురుగ్రామ్‌లో 2006లో ఓ టెలికాం కంపెనీలో పనిచేస్తున్నప్పుడు.. దీపు, గుప్తా తొలిసారి కలుసుకున్నారు. ఇద్దరివీ ఒకే రకం ఆలోచనలు. పెద్దలు తమ జీవితాన్ని తమకు నచ్చినట్టు, ఎవ్వరి మీదా ఆధారపడకుండా గడిపేట్టు ఓ ప్రాజెక్ట్ డిజైన్ చేయాలని భావించారు. తమ కార్పొరేట్ బాధ్యతలను సమన్వయం చేసుకుంటూనే పెద్దల కోసం పనిచేసే దిశగా అడుగులు వేశారు. సాధారణంగా వయసు మీద పడుతున్న కొద్దీ శారీరక, మానసిక సమస్యలు చుట్టుముడతాయి. ఇట్టే కుంగుబాటుకు లోనవుతారు. కాబట్టి, పెద్దలు వృద్ధాప్యాన్ని భారంగా భావించకుండా, దాన్నో సానుకూలమైన మార్పుగా భావించేలా.. తమ సేవలను అందుబాటులోకి తెచ్చారు. వారికి నమ్మకమైన సేవలను అందిస్తూ మన్ననలను చూరగొన్నారు. అలా సీనియర్ వరల్డ్‌ను ఫేస్‌బుక్‌లో అనుసరించే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతూ వచ్చింది. ఇప్పుడు దాదాపు మూడు లక్షలకు చేరుకుంది. దీపు, గుప్తా తమ సంస్థను ఎక్స్‌ప్రెస్, ఎంగేజ్, ఎక్స్‌ప్లోర్, ఎంజాయ్ అనే నాలుగు 'ఈ'ల చుట్టూ నిర్మించుకున్నారు. అన్నట్టు వీరికి 'సిల్వర్ వింగ్స్' అనే యాప్ కూడా ఉంది. దీని ద్వారా వివిధ ఆన్‌లైన్ సేవలు అందిస్తున్నారు. ఇందులో పజిల్స్, క్విజ్‌లు, ఫిట్‌నెస్ చిట్కాలు, ధ్యానం, ఆరోగ్యానికి సంబంధించిన వీడియోలు ఉంటాయి. అలా వృద్ధులుమానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉండేలా తమవంతు ప్రయత్నిస్తున్నారు. సామాజికంగా చురుగ్గా ఉండేందుకు సాయపడుతున్నారు. మలిసంధ్యలో ఉన్నవారికి.. ప్రపంచం ఎంతో అందమైందని చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. 'ఇలాంటి సంస్థలు అందుబాటులో ఉంటే మన సంశయాలన్నీ పక్కన పెట్టేసి ప్రతి క్షణాన్నీ పరిపూర్ణంగా ఆస్వాదించవచ్చు' అంటారు గురుగ్రామ్‌కు చెందిన 70 ఏండ్ల పరమ్‌జీత్ ఖరల్. ప్రయాణాలు మనిషికి కొత్త గాలిని పరిచయం చేస్తాయి. కొత్త జ్ఞాపకాలను మూటగట్టి ఇస్తాయి. ఈ దశలో వయోధికులకు కావలసింది కూడా ఆ కొద్దిపాటి మార్పే.



# 'బ్లూ స్కై'లోకి భారీగా ఎక్స్ యూజర్లు ఎలాన్ మస్క్ చేసిన తప్పేంటి






అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ విజయం తర్వాత ఎలాన్ మస్క్ షేర్లు అమాంతం పెరిగిపోతున్నాయి. కానీ, ఓ విషయం మాత్రం ఆయనను కలవరపాటుకు గురిచేస్తోంది. తన సామాజిక మాధ్యమమైన 'ఎక్స్' ను అమెరికన్‌లు పెద్ద సంఖ్యలో వీడుతున్నారు. ఎక్స్‌ను వీడిన వారంతా బ్లూ స్కైలో చేరుతున్నారు. దాంతో ఆ కొత్త సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ బ్లూ స్కై అనతికాలంలోనే 10 మిలియన్ల సబ్‌స్క్రైబర్లను సొంతం చేసుకుంది. అమెరికాలో యాపిల్ స్టోర్, గూగుల్ ప్లే స్టోర్‌లో టాప్ ఛార్ట్‌లో నిలిచింది. మరి మస్క్ చేసిన తప్పేంటి..? ఉన్నట్టుండి యూజర్లంతా బ్లూ స్కైకి ఎందుకు మారుతున్నారు..? అనే విషయాలను వివరంగా తెలుసుకుందాం. ఎలాన్ మస్క్ అమెరికా అధ్యక్షుడిగా రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించారు. ట్రంప్ ప్రచారానికి ఆయన పెద్ద మొత్తంలో నిధులు సమకూర్చడంతోపాటు స్వయంగా ప్రచారం కూడా చేశారు. అయితే ఇది కొంతమంది అమెరికన్లకు రుచించలేదు. ట్రంప్ విజయం అనంతరం ఎలాన్ మస్క్‌కు కీలక బాధ్యతలు అప్పగించడంతో ఆ వ్యతిరేకత తీవ్రరూపం దాల్చింది. ఇకపై 'ఎక్స్' పూర్తిగా రైట్‌వింగ్‌కు మాత్రమే పెద్దపీట వేస్తుందన్న అంచనాలు 'అసంతృప్తులను' ప్రత్యామ్నాయ మార్గాల వైపు చూసేలా చేశాయి. అంతేగాక ఎక్స్ ఇటీవల సవరించిన టర్మ్స్ అండ్ కండీషన్స్ కూడా యూజర్‌లు వీడిపోవడానికి మరో కారణమైంది. తన ఏఐ చాట్‌బాట్ మోడల్ 'గ్రోక్'కు శిక్షణ ఇచ్చేందుకు యూజర్లు చేసే పోస్టులు, ఫొటోలను వాడుకుంటామని అందులో పేర్కొనడం మరో కారణమని చెప్పవచ్చు.

**ఏమిటీ బ్లూ స్కై..?**

ట్విటర్ మాజీ సీఈఓ జాక్ డోర్సే స్థాపించిన సోషల్ మీడియా ప్లాట్‌ఫామే ఈ బ్లూ స్కై. 2019లో దీన్ని ఒక ఇంటర్నల్ ప్రాజెక్ట్‌గా రూపొందించారు. తొలుత ఇన్విటేషన్ ఆధారంగా తీసుకొచ్చారు. ఈ ఏడాది దాన్ని పూర్తిస్థాయిలో యూజర్స్‌కు అందుబాటులోకి తెచ్చారు. సెప్టెంబర్ వరకు 10 మిలియన్ యూజర్లు మాత్రమే ఉండగా.. ఎన్నికల తర్వాత దానికి ఒక్కసారిగా క్రేజ్ పెరిగింది. ప్రస్తుతం 19 మిలియన్ యూజర్లతో ట్రెండింగ్‌లో కొనసాగుతోంది. ఇది అచ్చం ఎక్స్‌లానే పనిచేస్తుంది. ఫొటోలు, వీడియోలు, డైరెక్ట్ మెసేజ్‌లు పంపించొచ్చు. అయితే దీనిలో యూజర్లు ఫాలో అయ్యే అకౌంట్ల నుంచి ఫీడ్ మాత్రమే చూపిస్తుంది. వ్యక్తులే తమ ఫీడ్‌ను కస్టమైజ్ చేసుకునే సదుపాయం ఇందులో ఉంది. మిగిలిన కంపెనీల్లా యూజర్ల డేటా కంపెనీ సొంత సర్వర్లలో ఉండదు. యూజర్లు కావాలనుకుంటే సొంత సర్వర్లను వాడుకోవచ్చు. లేదా సంస్థ సర్వర్‌పై ఆధారపడొచ్చు. అయితే మెటాకు చెందిన థ్రెడ్స్ కూడా ఎక్స్‌కు పోటీగా వచ్చినప్పటికీ.. దాని అల్గారిథమ్ పొలిటికల్ పోస్టులకు అంతగా ప్రాముఖ్యం ఇవ్వకపోవడం 'బ్లూ స్కై'కి కలిసొచ్చింది. ఇప్పటికే జర్నలిస్టులు, అథ్లెట్లు, ప్రముఖులు బ్లూస్కై ఖాతాలు తెరవడంతో.. బ్లూ స్కై తన టీమ్‌ను పెంచుకునే పనిలో పడింది.

# నాలిక్కర్చుకున్న ఫాక్స్‌కాన్ ఇక ఆ పని చేయొద్దని స్పష్టమైన ఆర్డర్



ఐ-ఫోన్ల అసెంబ్లింగ్ సంస్థ ఫాక్స్‌కాన్ తన పొరపాటును సరిదిద్దుకుంటున్నది. భారత్‌లో ఐ-ఫోన్ అసెంబ్లింగ్ వర్కర్ల నియామక ప్రక్రియ చేపడుతున్న ఏజెన్సీ సంస్థలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఆపిల్ ఐ-ఫోన్ల అసెంబ్లింగ్ కోసం ఉద్యోగ నియామకాలకు జారీ చేసే వాణిజ్య ప్రకటనల్లో వయస్సు, లింగం, వైవాహిక స్థితి గురించి పేర్కొనరాదని స్పష్టం చేసింది. వివాహిత మహిళలకు అదనపు బాధ్యతలు ఉన్నాయన్న పేరుతో వారికి ఉద్యోగాలు ఇవ్వడానికి ఫాక్స్‌కాన్ నిరాకరిస్తున్నదని గతంలో వార్తలు వచ్చాయి. దీనిపై స్పందించిన కేంద్రం.. విచారించి తమకు నివేదిక అందజేయాలని రీజనల్ చీఫ్ లేబర్ కమిషనర్‌ను ఆదేశించింది. ఈ నేపథ్యంలో గతేడాది జనవరి నుంచి ఈ ఏడాది మే వరకూ తమకు ఉద్యోగుల నియామక బాధ్యతలు నిర్వర్తించించిన భారత్ ఏజెన్సీలను.. వాణిజ్య ప్రకటనల్లో తమ పేర్లు వాడొద్దని, ప్రామాణికంగా విధి విధానాల్లో మార్పు చేయాలని ఫాక్స్ కాన్ ఆదేశించినట్లు సమాచారం. అలాగే నియామక సంస్థలు మీడియాతో మాట్లాడవద్దని, అలా మాట్లాడితే వారి కాంట్రాక్టులు రద్దు చేస్తామని ఫాక్స్ కాన్ హెచ్చరించినట్లు తెలుస్తున్నది. అంతే కాదు నియామక వాణిజ్య ప్రకటనల్లో ఫాక్స్ కాన్ పేరు వాడొద్దని పేర్కొన్నట్లు సమాచారం.

# ఐటీ స్టాక్స్ లాస్ మెటల్ ఇండెక్స్ లబ్ధి నష్టాలతో ముగిసిన ఈక్విటీ మార్కెట్లు



దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం నష్టాలతో ముగిశాయి. బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ 241.30 పాయింట్ల నష్టంతో 77,339.01 పాయింట్ల వద్ద ముగిసింది. మరోవైపు ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 78.90 పాయింట్ల పతనంతో 23,453 పాయింట్ల వద్ద స్థిర పడింది. ఇంట్రాడే ట్రేడింగ్ లో సెన్సెక్స్ 77,886.97 పాయింట్ల గరిష్టానికి దూసుకెళ్లి.. 76,965.06 పాయిట్ల కనిష్టానికి పడిపోయింది. అలాగే ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ సైతం అంతర్గత ట్రేడింగ్ లో 23,606.80 పాయింట్ల నుంచి 23,350.40 పాయింట్ల మధ్య తచ్చాడింది. నిఫ్టీ -50లోని 29 స్టాక్స్ టీసీఎస్, ఇన్ఫోసిస్, బీపీసీఎల్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, సిప్లా 3.11 శాతం వరకూ నష్టపోయాయి. మరోవైపు హిందాల్కో, హీరో మోటో కార్ప్, టాటా స్టీల్, నెస్లే ఇండియా, హిందూస్థాన్ యూనీ లివర్ సహా 21 స్టాక్స్ 3.79 శాతం వరకూ లాభ పడ్డాయి. ఎస్బీఐ తన 15 ఏండ్ల ఇన్ ఫ్రాస్ట్రక్చర్ బాండ్లు 7.23 శాతం వృద్ధితో రూ.10 వేల కోట్ల నిధులు సేకరించింది. నిఫ్టీ స్మాల్ క్యాప్ -100 ఇండెక్స్ 0.53 శాతం నష్టపోతే నిఫ్టీ మిడ్ క్యాప్ -100 ఇండెక్స్ ఫ్లాట్ గా ముగిసింది. నిఫ్టీ ఐటీ ఇండెక్స్ 2.32 శాతం నష్టపోగా, కొఫోర్గ్ పెర్సిస్టెంట్ సిస్టమ్స్, హెచ్ సీఎల్ టెక్, టెక్ మహీంద్రా, ఎల్టీటీఎస్, నిఫ్టీ మీడియా, నిఫ్టీ ఫార్మా, సీపీఎస్ఈ, నిఫ్టీ హెల్త్ కేర్ ఇండెక్సులు నష్టాలతో ముగిశాయి. మరోవైపు, నిఫ్టీ ఎఫ్ఎంసీజీ, నిఫ్టీ మెటల్, నిఫ్టీ బ్యాంకింగ్, నిఫ్టీ రియాల్టీ, నిఫ్టీ ఫైనాన్సియల్, నిఫ్టీ కన్స్యూమర్ డ్యూరబుల్ ఇండెక్సులు 1.90 శాతం లాభాలతో ముగిశాయి.

# 5 ఏళ్లలోనే చేతికి రూ.9 లక్షలు ఆ స్కీమ్ ఇదే రూ.10 వేల సిప్‌తో హైరిటర్న్స్



మ్యూచువల్ ఫండ్స్‌లో కొన్ని పథకాలు బెంచ్‌మార్క్ ఇండెక్స్ రిటర్న్స్ కన్నా ఎక్కువ రాబడి అందిస్తుంటాయి. అలాంటి వాటిలో నిప్పాన్ ఇండియా లార్జ్ క్యాప్ ఫండ్ ఒకటి. ఈ స్కీమ్ హైరిటర్న్స్ అందించింది. రూ.10 వేల సిప్ పెట్టుబడిని గడిచిన 5 ఏళ్ల సమయంలో దాదాపు రూ.9 లక్షలు చేసింది. ఆ వివరాలు తెలుసుకుందాం. 1 కోటి రూ.ల టర్మ్ ఇన్సూరెన్స్ నెలకు కేవలం రూ.592లి కే మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టేందుకు రెండు మార్గాలు ఉన్నాయి. అందులో ఒకటి ఒకేసారి పెద్ద మొత్తంలో లంప్‌సమ్ ఇన్వెస్ట్‌మెంట్ చేయడం. రెండోది నెల నెల కొద్ది కొద్దిగా సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (సిప్) ద్వారా ఇన్వెస్ట్ చేస్తూ దీర్ఘకాలంలో మంచి రాబడులు అందుకోవడం. తమ ఆర్థిక లక్ష్యాలకు అనుగుణంగా ఈ రెండింటిలో ఏదో ఒకటి ఎంచుకోవాల్సి ఉంటుంది. ఇటీవలి కాలంలో సిప్ పెట్టుబడులు పెడుతున్న వారి సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. అలాగే ఈక్విటీల్లో కొన్ని ఫండ్స్ బెంచ్‌మార్క్ సూచీల కంటే హైరిటర్న్స్ ఇస్తుంటాయి. అలాంటిదే నిప్పాన్ ఇండియా లార్జ్ క్యాప్ ఫండ్ నిప్పాన్ ఇండియా లార్జ్ క్యాప్ ఫండ్ 2007, ఆగస్టు 8వ తేదీన లాంచ్ అయింది. ప్రస్తుతం ఈ ఫండ్ విలువ రూ.34,105 కోట్లుగా ఉంది. ఈ స్కీమ్ బెంచ్‌మార్క్ సూచీ బీఎస్ఈ 100 టోటల్ రిటర్న్ ఇండెక్స్. ఇందులో లంప్‌సమ్ కనీసం పెట్టుబడి రూ.100గా ఉంది. గడిచిన ఏడాది సీఏజీఆర్ రేటు 31.56 శాతంగా ఉంది. అదే మూడేళ్ల సీఏజీఆర్ రేటు 17.93 శాతంగా ఉంది. అలాగే గత ఐదేళ్ల సమయంలో చూసుకుంటే ఈ స్కీమ్ సీఏజీఆర్ రేటు 19.75 శాతంగా ఉంది. లంప్‌సమ్ పెట్టుబడి పెట్టిన వారికి హైరిటర్న్స్ అందించినట్లు స్పష్టమవుతోంది.

**రూ.10 వేలతో రూ.9 లక్షలు..**

నిప్పాన్ ఇండియా లార్జ్ క్యాప్ ఫండ్ సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ సిప్ కనీస పెట్టుబడి రూ.100గా ఉంది. ఈ స్కీమ్ ఎక్స్ఐఆర్ఆర్ గత ఏడాది కాలంలో 18.41 శాతంగా ఉండగా.. గత మూడేళ్లలో సగటు వార్షిక రాబిడ 16.08 శాతంగా ఉంది. ఇక గడిచిన 5 ఏళ్లలో రిటర్న్స్ 14.06 శాతంగా ఉన్నాయి. బెచ్‌మార్క్ రాబడి 12.85 శాతాన్ని దాటి పర్ఫార్మెన్స్ కనబరిచింది. ఈ పథకంలో ఐదేళ్ల క్రితం నుంచి నెలకు రూ.5 వేల చొప్పున సిప్ పెట్టుబడి కొనసాగించినట్లయితే ఇప్పుడు ఆ విలువ రూ. 8.86 లక్షలకుపైగా అవుతుంది. అంటే దాదాపు రూ.9 లక్షల రిటర్న్స్ ఇచ్చినట్లవుతుంది. ఈ స్కీమ్‌లో పెట్టుబడి పెట్టి 7 రోజుల వ్యవధిలోనే రిడంప్షన్ చేసుకుంటే 1 శాతం మేర ఎగ్జిట్ లోడ్ ఛార్జీలు చెల్లించాల్సి వస్తుంది. ఈ స్కీమ్ 98.76 శాతం మేర ఈక్విటీల్లో ఇన్వెస్ట్ చేస్తుంది. అందులో లార్జ్ క్యాప్ 84.69 శాతం, మిడ్ క్యాప్ 8.61 శాతం, స్మాల్ క్యాప్ ఫండ్లలో 6.70 శాతంగా పెట్టుబడులు ఉన్నాయి. ఈ స్టాక్ పోర్ట్‌పోలియోలో టాప్ 5 స్టాక్స్ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 9.64 శాతం, ఐసీఐసీఐ బ్యాంక్ 6.44 శాతం, రిలయన్స్ ఇండస్ట్రీస్ 5.70 శాతం, ఐటీసీ 5.41 శాతం, ఇన్ఫోసిస్ 4.38 శాతం మేర పెట్టుబడులు పెడుతోంది.


# షార్ట్ టర్మ్ ఇన్వెస్టర్ల కోసం 9 స్టాక్స్ 7 నుంచి 18 శాతం వరకు పెరిగే అవకాశం లిస్టులో రెండు టాటా గ్రూప్ స్టాక్స్




విభిన్న రంగాలకు చెందిన 9 స్టాక్స్ రాబోయే 3-4 వారాల్లో 18 శాతం వరకు రిటర్నులు అందించే అవకాశం ఉందని అనలిస్టులు అంచనా వేస్తున్నారు. వీటిని కొనుగోలు చేయవచ్చని సూచిస్తూ బై రేటింగ్ ఇచ్చారు. ఈ జాబితాలో రెండు టాటా స్టాక్స్ కూడా ఉన్నాయి. దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా 7వ సెషన్లోనూ నష్టాల్లో ట్రేడ్ అవుతున్నాయి. విదేశీ ఇన్వెస్టర్ల పెట్టుబడుల ఉపసంహారణ కొనసాగుతూనే ఉంది. దీంతో సూచీలు సోమవారం కూడా తీవ్ర అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. నిఫ్టీ 50 సూచీ గరిష్ట స్థాయి నుంచి 10 శాతం క్షీణత నమోదు చేసినప్పటికీ ఇంకా రికవరీ సంకేతాలు కన్పించడం లేదు. ఫారెన్ ఇన్వెస్టర్ల అమ్మకాలు, క్యూ2 ఫలితాలు బలహీనంగా ఉండటం, డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా గెలిచిన తర్వాత డాలర్ విలువ బలపడటం, బాండ్ ఈల్డ్స్ పెరగడం వంటి కారణాలు సూచీలపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. అయితే వచ్చే 3-4 వారాల్లో 9 ప్రముఖ కంపెనీల షేర్లు 7 నుంచి 18 శాతం పెరిగే అవకాశం ఉందని మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. వీటికి సంబంధించిన వివరాలు ఇప్పుడు చూద్దాం. కమోడిటీ ట్రేడింగ్‌లో ఎక్కువ లాభాలు మూటకట్టుకోవడం ఎలా? కేవలం రూ. 999 కే ఆ రహస్యం తెలుసుకోండి టాటా గ్రూప్ కి చెందిన టైటాన్ కంపెనీ షేరు ధర రాబోయే 3-4 వారాల్లో 10 శాతం పెరిగి రూ. 3,500 టార్గెట్ ధరను చేరుకునే అవకాశం ఉందని ఆనంద్ రాఠీ ఈక్విటీ రీసెర్చ్ సీనియర్ మేనేజర్ జిగర్ ఎస్ పటేల్ అంచనా వేస్తున్నారు. రూ. 3,100-3,200 రేంజ్ లో కొనుగోలు చేయవచ్చని సూచించారు. స్టాప్ లాస్ ను రూ 2,975 వద్ద సెట్ చేసుకోవాలని సూచించారు. హావెల్స్ ఇండియా షేరు ధర రాబోయే 3-4 వారాల్లో 9 శాతం పెరిగి రూ. 1,760 టార్గెట్ ధరను చేరుకునే అవకాశం ఉందని జిగర్ ఎస్ పటేల్ అంచనా వేస్తున్నారు. రూ. 1,590- 1,610 రేంజ్ లో కొనుగోలు చేయాలని సూచించారు. స్టాప్ లాస్ ను రూ. 1,520 వద్ద సెట్ చేసుకోవాలని సూచించారు. సీఐఈ ఆటోమోటివ్స్ ఇండియా స్టాక్ షార్ట్ టర్మ్ లో 10 శాతం పెరిగి రూ. 518 టార్గెట్ ధరను చేరుకోవచ్చని జిగర్ ఎస్ పటేల్ పేర్కొన్నారు. రూ. 460-470 రేంజ్ లో కొనుగోలు చేయాలని సూచించారు. స్టాప్ లాస్ ను రూ . 438 వద్ద సెట్ చేసుకోవాలని సూచించారు. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ షేరు ధర మూడ్నాలుగు వారాల్లో 7 శాతం పెరిగి రూ. 4,445 టార్గెట్ ధరను చేరుకునే అవకాశం ఉందని మాస్టర్ క్యాపిటల్ సర్వీసెస్ ఏవీపీ విష్ణుకాంత్ ఉపాధ్యాయ్ అంచనా వేస్తున్నారు. రూ. 4,140-4,145 రేంజ్ లో కొనుగోలు చేయాలని సూచించారు. స్టాప్ లాస్ ను రూ. 3,913 వద్ద సెట్ చేసుకోవాలని సూచించారు. ఎల్ అండ్ టెక్నాలజీ సర్వీసెస్ షేరు ధర షార్ట్ టర్మ్ లో 13 శాతం పెరిగి రూ. 5,450 టార్గెట్ ధరను చేరుకోవచ్చని ఉపాధ్యాయ్ అంచనా వేస్తున్నారు. రూ. 5,150- రూ. 5,100 రేంజ్ లో కొనుగోలు చేయాలని సూచించారు. స్టాప్ లాస్ ను రూ. 4,850 వద్ద సెట్ చేసుకోవాలని సూచించారు. ప్రజ్ ఇండస్ట్రీస్ షేరు ధర 3-4 వారాల్లో 9 శాతం పెరిగి రూ. 752 టార్గెట్ ధరను చేరుకునే అవకాశం ఉందని ఉపాధ్యాయ్ పేర్కొన్నారు. రూ. 689 వద్ద స్టాక్ ను కొనుగోలు చేయాలని సూచించారు. స్టాప్ లాస్ ను రూ. 641 వద్ద సెట్ చేసుకోవాలని సూచించారు. శిల్ప మెడికేర్ షేరు ధర షార్ట్ టర్మ్ లో 15 శాతం వరకు పెరిగి రూ. 1,000 టార్గెట్ ధరను చేరుకునే అవకాశం ఉందని ఛాయిస్ బ్రోకింగ్ ఈక్విటీ రిసెర్చ్ అనలిస్ట్ మందార్ భోజానే అంచనా వేస్తున్నారు. రూ. 873 వద్ద ఈ స్టాక్ ను కొనుగోలు చేయాలని సూచించారు. స్టాప్ లాస్ ను రూ. 810 వద్ద సెట్ చేసుకోవాలని స్పష్టం చేశారు. అపోలో టైర్స్ షేరు ధర 3-4 వారాల్లో 14 శాతం పెరిగి రూ. 540 టార్గెట్ ధరను చేరుకునే అవకాశం ఉందని మందార్ భోజానే అంచనా వేస్తున్నారు. రూ. 475 రేంజ్ లో ఈ స్టాక్ ను కొనుగోలు చేయాలని సూచించారు. స్టాప్ లాస్ ను రూ. 445 వద్ద సెట్ చేసుకోవాలని సూచించారు. జాగిల్ ప్రీపెయిడ్ ఓషియన్ సర్వీసెస్ స్టాక్ షార్ట్ టర్మ్ లో 18 శాతం వరకు పెరిగి రూ. 490 టార్గెట్ ధరను రీచ్ అయ్యే అవకాశం ఉందని మందార్ భోజానే అంచనా వేస్తున్నారు. రూ. 423 వద్ద ఈ స్టాక్ ను కొనుగోలు చేయాలని సూచించారు. స్టాప్ లాస్ ను రూ. 392 వద్ద సెట్ చేసుకోవాలని సూచించారు.

# 336 రోజుల వ్యాలిడిటీతో బీఎస్ఎన్ఎల్ ప్లాన్ ధర ఎంతో తెలిస్తే షాక్ అవుతారు!







ఇటీవల నుంచి బీఎస్ఎన్ఎల్ దూకుపోతోంది. ప్రైవేట్ టెలికాం కంపెనీలు జియో, ఎయిర్‌టెల్, వోడాఫోన్ ఐడియాల టారీఫ్ ధరలు పెంచిన తర్వాత బీఎస్ఎన్ఎల్‌కు మంచి రోజులు వచ్చాయి. అంతేకాకుండా బీఎస్ఎన్ఎల్ కూడా చౌకైన ప్లాన్స్‌ను అందిస్తోంది. ఖరీదైన రీఛార్జ్ ప్లాన్‌లను వదిలించుకోవడానికి వినియోగదారులు చౌకైన, ఎక్కువ కాలం చెల్లుబాటు అయ్యే ప్లాన్‌ల కోసం చూస్తున్నారు. మరోవైపు ప్రభుత్వ టెలికాం సంస్థ తన వినియోగదారులకు ఊరటనిచ్చింది. బీఎస్ఎన్ఎల్ ఇటీవల వినియోగదారుల కోసం దీర్ఘకాల వ్యాలిడిటీతో కూడిన మంచి ప్లాన్‌లను జాబితాలో చేర్చింది. %జీఅశీ,ాఅతీవశ్రీ, ఎఱ% జూలై నెలలో తమ రీఛార్జ్ ప్లాన్ ధరలను పెంచిన విషయం తెలిసిందే. కానీ ప్రస్తుతం బీఎస్ఎన్ఎల్ పాత ధరకే ప్లాన్‌ను అందిస్తోంది. దీనితో పాటు బీఎస్ఎన్ఎల్ ఇప్పుడు వినియోగదారుల ఇబ్బందులను తగ్గించడానికి తక్కువ ధరలకు షార్ట్ టర్మ్ ప్లాన్‌లు, లాంగ్ వాలిడిటీ ప్లాన్‌లతో ముందుకు వచ్చింది. ఖరీదైన రీఛార్జ్ ప్లాన్‌లను వదిలించుకోవడానికి వినియోగదారులు చౌకైన, ఎక్కువ కాలం చెల్లుబాటు అయ్యే ప్లాన్‌ల కోసం చూస్తున్నారు. మరోవైపు ప్రభుత్వ టెలికాం సంస్థ తన వినియోగదారులకు ఊరటనిచ్చింది. బీఎస్ఎన్ఎల్ ఇటీవల వినియోగదారుల కోసం దీర్ఘకాల వ్యాలిడిటీతో కూడిన మంచి ప్లాన్‌లను జాబితాలో చేర్చింది. %జీఅశీ,ాఅతీవశ్రీ, ఎఱ% జూలై నెలలో తమ రీఛార్జ్ ప్లాన్ ధరలను పెంచిన విషయం తెలిసిందే. కానీ ప్రస్తుతం బీఎస్ఎన్ఎల్ పాత ధరకే ప్లాన్‌ను అందిస్తోంది. దీనితో పాటు బీఎస్ఎన్ఎల్ ఇప్పుడు వినియోగదారుల ఇబ్బందులను తగ్గించడానికి తక్కువ ధరలకు షార్ట్ టర్మ్ ప్లాన్‌లు, లాంగ్ వాలిడిటీ ప్లాన్‌లతో ముందుకు వచ్చింది.

1 / 5

మీరు కూడా చౌకైన ప్లాన్‌ల కోసం చూస్తున్నట్లయితే బీఎస్ఎన్ఎల్ అత్యంత ప్రజాదరణ పొందిన ప్లాన్‌ల గురించి తెలుసుకుందాం. ప్రభుత్వ టెలికాం సంస్థ బీఎస్ఎన్ఎల్ 100 రూపాయల నుండి 3000 రూపాయల వరకు, అంతకంటే ఎక్కువ ప్లాన్‌లను కలిగి ఉంది. వినియోగదారుల కోసం 336 రోజుల గొప్ప ప్లాన్‌ను కూడా అందిస్తుంది. ఈ ప్లాన్‌తో మీరు ఒకేసారి 11 నెలల పాటు రీఛార్జ్‌ల ఇబ్బందుల నుంచి బయటపడవచ్చు. మీరు కూడా చౌకైన ప్లాన్‌ల కోసం చూస్తున్నట్లయితే బీఎస్ఎన్ఎల్ అత్యంత ప్రజాదరణ పొందిన ప్లాన్‌ల గురించి తెలుసుకుందాం. ప్రభుత్వ టెలికాం సంస్థ బీఎస్ఎన్ఎల్ 100 రూపాయల నుండి 3000 రూపాయల వరకు, అంతకంటే ఎక్కువ ప్లాన్‌లను కలిగి ఉంది. వినియోగదారుల కోసం 336 రోజుల గొప్ప ప్లాన్‌ను కూడా అందిస్తుంది. ఈ ప్లాన్‌తో మీరు ఒకేసారి 11 నెలల పాటు రీఛార్జ్‌ల ఇబ్బందుల నుంచి బయటపడవచ్చు.

2 / 5

బీఎస్ఎన్ఎల్ తన 9 కోట్లకు పైగా వినియోగదారులకు కేవలం రూ.1499కే 336 రోజుల చెల్లుబాటును అందిస్తోంది. ఈ ప్లాన్‌లో మరే ఇతర కంపెనీకి ఇంత లాంగ్ వాలిడిటీ రీఛార్జ్ ప్లాన్ లేదు. రూ.1500 కంటే తక్కువ ధరతో 336 రోజుల పాటు ఎంత మాట్లాడుకోవాలో అంత మాట్లాడుకోవచ్చు. బీఎస్ఎన్ఎల్ తన 9 కోట్లకు పైగా వినియోగదారులకు కేవలం రూ.1499కే 336 రోజుల చెల్లుబాటును అందిస్తోంది. ఈ ప్లాన్‌లో మరే ఇతర కంపెనీకి ఇంత లాంగ్ వాలిడిటీ రీఛార్జ్ ప్లాన్ లేదు. రూ.1500 కంటే తక్కువ ధరతో 336 రోజుల పాటు ఎంత మాట్లాడుకోవాలో అంత మాట్లాడుకోవచ్చు.

3 / 5

ఉచిత కాలింగ్‌తో డేటా లభిస్తుంది: ఈ ప్లాన్ ఇతర ప్రయోజనాల గురించి మాట్లాడితే.. బీఎస్ఎన్ఎల్ తన వినియోగదారులకు మొత్తం 24%+దీ% డేటాను అందిస్తుంది. అంటే మీరు ఎక్కువ డేటాను ఉపయోగిస్తుంటే, ఈ ప్లాన్ మిమ్మల్ని కొంచెం నిరాశపరచవచ్చు. ఇది కాకుండా మీకు ఉచిత కాలింగ్‌తో పాటు రోజుకు 100 ఉచిత %ూమీ% కూడా అందిస్తుంది. ఉచిత కాలింగ్‌తో డేటా లభిస్తుంది: ఈ ప్లాన్ ఇతర ప్రయోజనాల గురించి మాట్లాడితే.. బీఎస్ఎన్ఎల్ తన వినియోగదారులకు మొత్తం 24%+దీ% డేటాను అందిస్తుంది. అంటే మీరు ఎక్కువ డేటాను ఉపయోగిస్తుంటే, ఈ ప్లాన్ మిమ్మల్ని కొంచెం నిరాశపరచవచ్చు. ఇది కాకుండా మీకు ఉచిత కాలింగ్‌తో పాటు రోజుకు 100 ఉచిత %ూమీ% కూడా అందిస్తుంది.

4 / 5

మీకు మరింత ఇంటర్నెట్ డేటా కావాలంటే, మీరు కంపెనీ రూ.1999 ప్లాన్‌కి వెళ్లవచ్చు. ఈ ప్లాన్‌లో బీఎస్ఎన్ఎల్ తన వినియోగదారులకు 365 రోజుల చెల్లుబాటుతో మొత్తం 600%+దీ% డేటాను అందిస్తుంది. ఇందులో మీరు రోజుకు 100 ఉచిత %ూమీ%లను కూడా పొందుతారు. మీకు మరింత ఇంటర్నెట్ డేటా కావాలంటే, మీరు కంపెనీ రూ.1999 ప్లాన్‌కి వెళ్లవచ్చు. ఈ ప్లాన్‌లో బీఎస్ఎన్ఎల్ తన వినియోగదారులకు 365 రోజుల చెల్లుబాటుతో మొత్తం 600%+దీ% డేటాను అందిస్తుంది.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com